



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

బుధవారం 27-8-2025 పేజీలు: 21





# ఏయూలో రాజుకున్న రాజకీయ వేడి.!

- వీసీ - రిజిస్టర్ మధ్య విబేధాలు..!
- రెండు కాన్వికేషన్ విషయంలో మొదలైన రగడ
- ఇద్దరు మధ్య ఫైర్.. వార్..!
- వీసీ ఏకపక్ష నిర్ణయాలతో కిందిస్థాయి అధికారుల అసహనం
- వీసీ నియంతలా వ్యవహారిస్తున్నారని ఆరోపణలు
- రిజిస్ట్రార్ రాజీనామాతో భగ్గుమన్న రాజకీయాలు
- ఇంకా రిజిస్ట్రార్ రాజీనామాను ఆమోదించని వీసీ..!
- రాజీనామా ఆమోదంపై కొనసాగుతున్న ఉత్కంఠ..?

మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో

ఏయూలో రాజకీయాల రంగ ప్రవేశంతో అక్కడ పనిచేస్తున్న వారిలో కుంపట్లు రగిలిస్తున్నాయి. మనస్పర్ధలు చాలా రేగుతున్నాయి. అభిప్రాయ బేధాలు కొనసాగుతున్నాయి. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సరే ఆంధ్ర యూనివర్సిటీలో ప్రముఖ అనుకూలమైన వ్యక్తులను కీలక విసి పదవిని అప్పజెప్పడం ఆనవాయితీగా వస్తుంది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే జరిగిందనే ఆరోపణలు ఉన్నాయి. విశాఖ ఎంపీ భరత్ ఈ విషయంలో జోక్యం చేసుకొని తమకు అనుకూలమైన వ్యక్తిని ఆంధ్ర యూనివర్సిటీ కి వీసీ గా తీసుకొచ్చారనే విషయంపై ఇప్పటికే చర్చ కొనసాగుతుంది. అయితే ప్రస్తుత రిజిస్ట్రార్ అలాగే వీసీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గు మన పరిస్థితులు ఉన్నాయని ప్రచారం అయితే (తరువాయి 2వ పేజీలో)

## నేడు గణనాథుడు ఉత్సాహం...



- ప్రతి ఇంట్లో తొలి పండగ
- బారులు తీరిన మార్కెట్లు
- జనంతో కిక్కిరిసిన దుకాణాలు
- అడుగడుగునా నగరంలో పండగ వాతావరణం

2వ పేజీలో






## జీవీఎంసీ అభివృద్ధి పనులపై మున్సిపల్ మంత్రి సమీక్ష

370 కోట్లు ప్రాజెక్టు టెండర్ల త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశం!



2వ పేజీలో







# జీవీఎంసీ అభివృద్ధి పనులపై మున్సిపల్ మంత్రి సమీక్ష

**370 కోట్లు ప్రాజెక్టు టెండర్ల త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశం!**

**విశాఖపట్నం, ఆగస్టు 26 (మేజర్ న్యూస్)** విశాఖ మహా నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాలపై ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పి. నారాయణ విజయవాడ సి.ఆర్.డి.ఎ కార్యాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు.నేడు విశాఖ చేరుకున్న జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా సమీక్ష వివరాలు వెల్లడించారు. ఈ సమీక్ష కార్యక్రమానికి సిడిఎమ్ఎ డాక్టర్ పి .సంపత్ కుమార్, జీవీఎంసీ కమిషనర్ తో పాటు పి హెచ్ - ఇ ఎన్ సి ప్రభాకర్ , జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పల్లంరాజు, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర రావు, పర్యవేక్షక ఇంజనీర్లు కె.వి.ఎన్.రవి, పి వి వి సత్యనారాయణ రాజు హాజరైరు.ఈ సందర్భంగా జీవీఎంసీ చేపడుతున్న, పలు ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలపై మున్సిపల్ మంత్రి ఆరా తీశారని కమిషనర్ తెలిపారు.జీవీఎంసీ నందు చేపట్టిన కొత్త ప్రాజెక్టులైన మధురవాడ ప్రాంతంలో ఐ.ఎఫ్.సి. లోన్ ద్వారా భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్టు, నీటి సరఫరా అభివృద్ధి కోసం రూ.595 కోట్లతో చేపట్టబడిన ప్రాజెక్టులు, బల్క్ వాటర్ సప్లై ప్రాజెక్టులు, అర్బన్ చాలెంజ్ ఫండ్ ద్వారా చేపట్టబోవు ప్రాజెక్టులు, జి.వి.ఎస్.సి.సి.ఎల్ ద్వారా గాజువాక ప్రాంతాల్లో చేపట్టబడిన పాకేజీ-%××% పనులుపై చర్చ జరిగిందని,మిగిలిన పనుల మంజూరుకై కావలసిన నిధుల కొరకు మంత్రికి వివరించడం జరిగిందన్నారు.అలాగే జీవీఎంసీ లో వివిధ వార్డులలో చేపట్టినటువంటి జనరల్ ఫండ్స్ ప్రాజెక్టులు,రోడ్లు, డ్రైన్లు, పార్క్ లపై సమీక్షించడం జరిగినదని ,అన్ని వార్డులలో ఎన్ని కోట్ల పనులు జరుగుతున్నాయని మంత్రి అడిగి తెలుసుకున్నారన్నారు. జీవిఎంసిలో రెవిన్యూ , ఆస్తి పన్ను, నీటి చార్జీలు, బల్క్ వాటర్ చార్జీలు, ఆదాయ ,వ్యయాలపై మంత్రి చర్చించారని, (సిహెచ్) ద్వారా యూజీడి రూ.370 కోట్లు ప్రాజెక్టు టెండర్ త్వరగా పూర్తి చేయాలన్నారన్నారు.జీవీఎంసీలో ప్రతిపాదించిన సుమారు రూ.1015 కోట్ల ప్రాజెక్ట్ లన్నీ అక్టోబర్ లోపు టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఆ యా ప్రాజెక్టులకు సంబంధించి కావలసిన ఫైనాన్స్ ను జీవీఎంసీ వివిధ పన్నుల నుంచి వచ్చిన రాబడులు మరియు జనరల్ ఫండ్స్ అన్ని కలుపుకొని మొత్తం సమగ్రంగా ఫైనాన్షియల్ ప్లానింగ్ చేసుకొని రానున్న మూడు, నాలుగు సంవత్సరాలలో ప్రాజెక్ట్ లు పూర్తిచేసుకునుటకు వీలుగా పది రోజులలో పూర్తి వివరాలు తెలుపవలసిందిగా మంత్రి సూచించడం జరిగినదని కమిషనర్ తెలిపారు.జోనల్ పునర్వ్యవస్థీకరణ ప్రకారం జోనుల ఏర్పాటుకు ప్రతిపాదనలు పై మంత్రికి వివరించడం జరిగినదని కమిషనర్ తెలిపారు. క్రొత్తగా ఏర్పాటు కాబోతున్న జోనుల పునర్వ్యవస్థీకరణ లో కార్పొరేటర్లు తెలిపిన అభిప్రాయాలను, సలహాలు, సందేహాలను మున్సిపల్ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా జోనల్ పునర్వ్యవస్థీకరణలో ప్రజలకు సౌకర్యవంతంగా అందుబాటులో జోన్లు ఉండేలా ప్రతిపాదనలు చేపట్టాలని మంత్రి సూచించారన్నారు .

# నేడు గణనాథుడు ఉత్సాహం...

- **ప్రతి ఇంట్లో తోలి పండగ**
- **బారులు తీరిన మార్కెట్లు**
- **జనంతో కిక్కిరిసిన దుకాణాలు**
- **అడుగడుగునా నగరంలో పండగ వాతావరణం**

**విశాఖపట్నం :ఆగస్టు 26 (మేజర్ న్యూస్) :** వినాయక చవితి, భారతీయుల అతిముఖ్య పండుగలలో ఇది ఒక పండగ. పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని జన్మదిన రోజునే వినాయక చవితిగా జరుపుకుంటారు. భాద్రపదమాసం శుక్ల చతుర్థి మధ్యాహ్న శుభ సమయంలో హస్త నక్షత్రం రోజున చవితి ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. హిందూధర్మశాస్త్రాలు ప్రతిరోజూ వేద శ్లోకాలు , ప్రార్థనలు, పూజలు జరుగుతాయి.దీనితో విశాఖ నగరంలో వినాయక చవితి పండగ సందడి మొదలైంది.మంగళవారం సాయంత్రం కాస్త వర్షం తెరిపి ఇవ్వడంతో ప్రజలు పండుగ సామాన్లు కొనుగోలు కోసం ఒక్కసారిగా బయటకు వచ్చారు.అటు పూర్ణ మార్కెట్, అల్లిపురం మార్కెట్, ఇటు కంచరపాలెం మార్కెట్ అలాగే గాజువాక, మధురవాడ తదితర ప్రాంతాలలో పండుగ సామాన్లు కొనుగోలు ముమ్మరంగా కొనసాగాయి.

స్వీట్ షాపులు, మార్కెట్ ప్రాంతాలు కొనుగోళ్లతో కళకళలాడుతున్నాయి.మట్టి వినాయకులని పూజించాలనే భావన ప్రజల్లో ప్రతి ఏటా పెరుగుతోంది.పర్యావరణ హితమైన గణనాథుల వైపు జనం మొగ్గు చూపుతున్నారు. నీటి కాలుష్యం గాలి కాలుష్యం తగ్గించాలని ఎకో ఫ్రెండ్లీ వినాయకులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులతో ప్రత్యేకంగా మట్టి గణనాథులను తయారు చేసి వితరణ చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో వినాయక చవితికి మంచి క్రేజ్ ఉంది. పిల్లలు, పెద్దలు కలిసి ఈ పండుగ జరుపుకుంటారు. అటు తెలంగాణలో హైదరాబాద్ తర్వాత ఆంధ్రప్రదేశ్?లో విజయవాడలో అద్భుతంగా ఈ గణనాథుడి ఉత్సవాలు జరుగుతాయి. గణేషుడికి ఇష్టమైన స్వీట్స్, వంటలు చేసి నైవేద్యంగా పెడతారు. ఇందుకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేసేందుకు మార్కెట్లకు నగవాసులు క్యూ కట్టారు. ప్రధాన మార్కెట్లు, ముఖ్యమైన రహదారుల కూడళ్లలో గరిక, వెలక్కాయలు, సీతాఫలాలు, అరటి పిలకలు సహా పూజకు అవసరమైన వస్తువులన్నీ విక్రయిస్తున్నారు. ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుంచి వీటిని ఆటోలు, ద్విచక్రవాహనాల్లో తెచ్చి అమ్ముతున్నారు. పండుగల్లో ఇది మొదటిది కాబట్టి ఘనంగా చేసుకుంటామని ప్రజలు చెబుతున్నారు. మండపాల్లోని ఇప్పటికే ఆసక్తికరమైన వినాయకులు కొలువుదీరారని, స్నేహితులు కుటుంబ సభ్యులతో కలిసి దర్శనం చేసుకుంటామని అంటున్నారు. అటు పండుగ వేళ ధరలు మండుతున్నాయని పలువురు అంటున్నారు. మల్లెపూలు మూర 60 రూపాయలు చెబుతున్నారని, ఒక్కో కొబ్బరి కాయ రూ.50 అని తెలిపారు. పండుగలు వస్తే ధరలు పెంచేస్తారని పలువురు చెప్తున్నారు. సామాన్యులకు ధరలు అందుబాటులో లేవని, ఇలా అయితే పండుగ ఎలా చేసుకోవాలని నగర వాసులు అడుగుతున్నారు. వినాయక చవితికి బాగా వ్యాపారాలు ఉన్నాయని విక్రయదారులు చెబుతున్నారు. మంగళవారం మధ్యాహ్నం నుంచే స్వీట్లు, పూజ సామాగ్రి కొనుగోలుకు జనం వస్తున్నారని తెలిపారు. 10 రకాలు పూజా వస్తువులు సెట్?లుగా విభజించి ఒక్కొక్కటి రూ.100కి విక్రయిస్తున్నట్లు వెల్లడించారు. వర్షాలు ఎక్కువ కురవటం వల్ల కొన్ని వస్తువులు దొరకటం లేదని, అందుకే ధర కాసింత పెరిగిందని దుకాణదారులు అన్నారు. అటు స్వీట్స్ దుకాణాల్లో కాంబో ప్యాక్?లో అందుబాటులోకి వచ్చాయి. కేజీ నుంచి 20 కేజీల లడ్డూలు తయారు చేస్తున్నారు. ఈ సారి గిరాకీ పెరిగిందని స్వీట్స్ షాప్? నిర్వాహకులు చెబుతున్నారు.

# ఏయూలో రాజుకున్న రాజకీయ వేడి..!!




(తరువాయి 2వ పేజీలో)

జరుగుతుంది.వృత్తి పరంగా ఇద్దరి మధ్య ఎప్పటినుంచో మనస్పర్థలు చోటు చేసుకున్నాయనేది సమాచారం.

**ఎవరిని ఖాతరు చేయకుండా ?**

తనకు రాజకీయ అండదండలు ఉన్నాయని ధైర్యంతో ఎవరిని ఖాతరు చేయకుండా వీసీ రాజశేఖర్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ అన్ని తానై చేసుకుంటూ వెళ్లడంపై పలు విమర్శలు వస్తున్నాయి.రిజిస్ట్రార్ ధనుంజయ రావు బీసీ వ్యవహార శైలి పై నేరుగానే అసహనం వ్యక్తం చేయడం జరిగింది.గతంలో ఏయూ పరిధిలో ఏదైనా కార్యక్రమం జరిగిన ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిన అటు వీసీ, రిజిస్ట్రార్, డైరెక్టర్లు,డీన్ లు సమిష్టిగా ఒక్క నిర్ణయం తీసుకొని దానిని అమలు చేసేవారు.కానీ ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించట్లేదు.వీసీ అహంభావంతో ప్రవర్తిస్తూ కింద స్థాయి సిబ్బంది పట్ల గౌరవభావం లేకుండా చులకనతో చూస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. దీనంతటికీ కారణం అతనికి పుష్కలంగా రాజకీయ నాయకుల అండదండలు ఉండటం వల్లే ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.

**రాజకీయ కారణాలతోనే పదవి నుంచి తప్పుకున్న రిజిస్ట్రార్..?**

ఆంధ్ర యూనివర్సిటీలో రాజకీయాలు చొచ్చుకు రావడంతో అక్కడ పనిచేసే అధికారుల మధ్య తీవ్రస్థాయిలో మనస్పర్థలు వచ్చినట్లు తెలుస్తుంది. ముఖ్యంగా వీసీ వ్యవహార శైలి ఎవరికి నచ్చడం లేదు. ఆయన తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలపై అనేక ఆరోపణలు వస్తున్నాయి.ఆంధ్ర యూనివర్సిటీలో ఆయన ఒక నియంత వలె పని చేస్తూ కింద సిబ్బంది పట్ల బెదిరింపు ధోరణిలకు పాల్పడుతున్నారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.తనను రిలీవ్ చేయాలంటూ రిజిస్ట్రార్ లేఖ పంపించిన వెంటనే ఎందుకు ఏమిటి అనేది అడగకుండానే క్షణం ఆలస్యం చేయకుండా ఉన్నత విద్యా మండల కి అలాగే ప్రభుత్వానికి రిజిస్ట్రార్ రాజీనామా లేఖను పంపించడం జరిగింది. దీనిని బట్టి చూస్తే వీసీ కి మొదటనుంచి రిజిస్ట్రార్ పట్ల వ్యతిరేకత ఉన్నట్లు తెలుస్తుంది.అయితే స్థానిక ప్రజాప్రతినిధులు మాత్రం రిజిస్ట్రార్ రాజీనామాను వెనక్కి తీసుకోవాలని కోరినప్పటికీ కూడా ఆయన అసలు వెనక్కి తగ్గలేదు. ప్రస్తుతం రిజిస్ట్రార్ రాజీనామా వీసీ ఇంకా ఆమోదం తెలపలేనట్టు తెలుస్తోంది!

**ప్రతి విషయంలోనూ ఆయనదే పైచేయి ?..**

ఆంధ్ర యూనివర్సిటీ కి సంబంధించి తీసుకునే నిర్ణయాలలో వీసీ రాజశేఖర్ దే తుది నిర్ణయం అని తెలుస్తుంది.కింద స్థాయి సిబ్బంది ఆయన దగ్గరికి వెళ్లి ఏదైనా విషయం మాట్లాడాలి అంటే ఒకటికి రెండుసార్లు ఆలోచించుకునే పరిస్థితి ఏర్పడుతుంది.ఆయన మాట తీరు, వ్యవహార శైలిపై భిన్నభిప్రాయాలు ఉండటంతో వీసీ దగ్గరికి వెళ్లేందుకు చాలామంది సిబ్బంది భయపడుతున్నారు.కారణం ఆయన సిబ్బంది పట్ల కఠినంగా వ్యవహరించడం వల్ల ఈ పరిస్థితులు కొనసాగుతున్నాయని పలువురు అంటున్నారు.ఏదేమైనా అప్పటికి కూడా ఏయూలో ఇప్పుడు రాజకీయాలు ప్రవేశించడంతో అక్కడ పరిస్థితులు విభిన్నంగా ఉన్నాయి.

# విశాఖను ముంచెత్తిన వాన..



**మేజర్ న్యూస్ :ఆగస్టు 26 విశాఖపట్నం**

విశాఖలో భారీగా కురిసిన వర్షాల కారణంగా జనజీవనం స్తంభించి పోయింది.భారీ వర్షాల వల్ల రోడ్లు జలమయమయ్యాయి, లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి, వాహనాలు కొట్టుకుపోయాయి,కొన్ని చోట్ల ఇళ్లు నేలకూలాయి. మరోపక్క అధికారులు ప్రజల రక్షణ కోసం సహాయక చర్యలు చేపట్టారు. వర్షాల కారణంగా రహదారులు పూర్తిగా జలమయం కావడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు చోట్ల లోతట్టు ప్రాంతాల్లో మోకాళ్ల లోతు నీరు చేరింది. నగరంలోని కొన్నిచోట్లకొండవాలు ప్రాంతాల్లో ఇళ్లు నేలకూలడం వల్ల ఆస్తి నష్టం వాటిల్లింది.ప్రజలను అప్రమత్తం చేసిన జీవీఎంసీ, సహాయక చర్యలు చేపట్టడానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది.

**అధిక వర్షపాతం**

కారణంగా విశాఖ నగరం, చుట్టుపక్కల ప్రాంతాలైన పెద్ద గంట్యాడ, భీమిలి, ఆనందపురం,మహారాణిపేట, పెందుర్తి వంటి ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది.మూడు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలు నగరాన్ని అతలాకుతలం చేశాయి. ఈశాన్య గాలుల బలంతో సముద్రం మీదుగా వచ్చిన మేఘాలు ఒక్కసారిగా విశాఖ మీద పడిపోవడంతో, ఎక్కడ చూసినా వరద ముంపే కనిపిస్తోంది.

**వర్షం ముంచెత్తిన ప్రాంతాలు**

మధురవాడ నుంచి ఎండాడ, సీతమ్మధార నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్, జగదాంబ నుంచి పూర్ణమార్కెట్ వరకు దాదాపు అన్ని ప్రధాన ప్రాంతాలు వర్షపు జలాల్లో మునిగిపోయాయి. రోడ్లు చెరువుల్లా మారడంతో వాహనదారులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ వర్షాలకువిఐపీ సెక్టర్ 3 ప్రధాన రహదారిపై అలాగే జిల్లా కోర్టు సముదాయం లో నెలకొరిగిన చెట్లు కారణంగా పలు వాహనాలు ధ్వంసమయ్యాయి.భారీ వర్షాలు కారణంగా జగదంబ జంక్షన్ అలాగే ఎన్ఏడి కూడలి వంటి కీలక ప్రాంతాలలో భారీగా నీరు నిలవడంతో ట్రాఫిక్ గంటలకొద్దీ నిలిచిపోయింది. ఆఫీసుల నుంచి ఇంటికి వెళ్లే ఉద్యోగులు, స్కూళ్లకు వెళ్లే పిల్లలు రోడ్ల మీదే నిలిచిపోయారు. ఆటోలు, క్యాబ్స్ దొరకక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

మధురవాడ, గాజువాక, సీతమ్మధార వంటి లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకే వర్షపు నీరు చేరింది. ఫర్నిచర్, ఎలక్ట్రానిక్ వస్తువులు పాడవుతాయేమోనని ప్రజలు అల్లాడిపోతున్నారు. వృద్ధులు, చిన్నారులను అధికారులు సురక్షిత ప్రదేశాలకు తరలించారు. భారీ వర్షాల కారణంగావిశాఖ బీచ్ రోడ్ ప్రాంతంలో అలలు కూడా ఉధృతంగా ఎగిసిపడుతున్నాయి. వర్షం, అలల ఉధృతి కలిసిపోవడంతో రోడ్లపైకి నీరు వచ్చి పడుతోంది. పర్యాటకులు అక్కడకు వెళ్లొద్దని ఇప్పటికే పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ట్రాఫిక్ పోలీసులు వాహనదారులను జాగ్రత్తగా నడిపేలా మార్గదర్శకాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రదేశాలకు తరలిస్తున్నారు.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాబోయే మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో అధికారులు, ప్రజలు హై అలర్ట్‌లో ఉన్నారు.




## సియాంక ఫార్మా పరిశ్రమలో వినాయక విగ్రహాల పంపిణీ



**పరవాడ, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** పర్యావరణ రక్షణకు తమ వంతు కృషిలో భాగంగా తమ పరిశ్రమంలో పనిచేసే ఉద్యోగులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసినట్లు సియాంక ఫార్మా డైరెక్టర్ జె.సుబ్బారావు తెలిపారు. మంగళవారం ప్లాంట్ లో జరిగిన ఒక కార్యక్రమంలో వినాయకుని మట్టి విగ్రహాలను ఉద్యోగులకు అందజేశారు .ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ దిశగా నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ లో ఉద్యోగులు ,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో

# భారీ మట్టి గణపతి విగ్రహం ఏర్పాటు!



**అనకాపల్లి, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** అనకాపల్లి కేంద్రంలో ఈ ఏడాది వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్టీఆర్ క్రీడా మైదానం వద్ద 126 అడుగుల మట్టి గణపతిని సంపత్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేస్తున్నారు. అనకాపల్లి పట్టణం ఇప్పుడు దేశం చూపును ఆకర్షిస్తోంది. ఇక్కడ 126 అడుగుల భారీ శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహం రూపుదిద్దుకుంటోంది. దేశంలోనే అతిపెద్దదైన ఈ విగ్రహం గిన్నిస్ బుక్‌లోకి ఎక్కవచ్చని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ విగ్రహాన్ని ప్రముఖ శిల్పి కామదేను ప్రసాద్ పర్యవేక్షణలో 30 మంది కార్మికులు దాదాపు నెలరోజులుగా తయారు చేశారు. ఈ వినాయకుడి విగ్రహం తయారీకి పది టన్నుల బంక మట్టిని వినియోగించారు. మండపం కోసం 90 టన్నుల సర్వే కర్రను ఉప యోగించారు. వినాయకుని వస్త్రధారణకు వివిధ రకాల రంగులు కలిగిన 150 తానులు వస్త్రం అవసరం అయింది అన్నారు. విగ్రహం మండపం పనులు నేటికి పూర్తి కావచ్చింది వినాయక చవితి రోజున, అంటే ఈ నెల 27వ తేదీన ఉత్సవాలు ఘనంగా ప్రారంభమవుతాయి. వచ్చే నెల 23వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయి. ఈ కాలంలో రోజుకో సాంస్కృతిక కార్యక్రమం, ఆధ్యాత్మిక పోటీలు నిర్వహిస్తారు. 5,000 మందికి పైగా శ్రీహరి సేన సభ్యులు భక్తుల సేవలో పాల్గొంటారు.

ప్రతిరోజూ ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు ఉంటుంది.అన్నదానం: సెప్టెంబర్ 22న 30 వేల మందికి అన్నదా నం ఏర్పాటు చేశారు.నిమజ్జనం: సెప్టెంబర్ 23న విగ్రహం ఏర్పాటు చేసిన వద్దే నిమజ్జనం జరుగుతుంది.ఈ ఉత్సవాలకు సుమారు 70 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని అన్నారు... దేశవ్యాప్తంగా 20 నుంచి 25 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారని నిర్వాహకులు తెలిపారు. కుల, మతాలకు అతీతంగా అందరి సహకారంతో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నా మని కమిటీ కన్వీనర్ బుద్ధ భూలోక నాయుడు పేర్కొన్నారు.

## విశాఖలో సేనతో-సేనాని
# విస్తృత స్థాయి సమావేశాలు

విజయవంతం చేయాలని జనసేన పార్టీ

నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ఛార్జ్ సూర్యచంద్ర పిలుపు



**నర్సీపట్నం, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు మూడు రోజుల పాటు విశాఖపట్నం వేదికగా సేనతో సేనాని పేరుతో విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించనుందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ఛార్జ్ రాజాన వీరసూర్యచంద్ర తెలిపారు. నర్సీపట్నంలో మంగళవారం పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమాల ద్వారా పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తారన్నారు. అలాగే 30వ తేదీన ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో బహిరంగ సభ నిర్వహించనున్నారని చెప్పారు.. 29న రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాల్లో ప్రత్యేకంగా ఎంపిక చేసిన వారితో పవన్ కళ్యాణ్ సమావేశమతారన్నారు. ఈ మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమాలను నర్సీపట్నం నియోజకవర్గం తరపున ఎంపిక చేసిన వారు ఖచ్చితంగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, పార్టీ జిల్లా కార్యదర్శులు పంచాడ హరినాధ్, అల్లాడ సురేష్, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, చోద్యం పిఎసిఎస్ డైరెక్టర్ రేగుబల్ల శివ, నర్సీపట్నం వైస్ ఎంపిపి ఇన్నం రమణ, నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల ప్రసాద్ బాబు, దేవి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకోటలో మండల పరిషత్ స్థల ఆక్రమణలు గుర్తింపు



**రావికమతం, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** మండలంలో కొత్తకోటలో మండల పరిషత్ కు చెందిన స్థల ఆక్రమణలు గుర్తించేందుకు మంగళవారం ఎండిఓ ఎన్. సీతారామస్వామి ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు సర్వేనెంబర్ 140 లో మండల పరిషత్ కు 2 ఎకరాల 17 సెంట్లు భూమి ఉందని ఇందులో ఎక్కువ శాతం ఆక్రమణకు గురైన గ్రామానికి చెందిన ఎంపీటీసీ పూడి దేవా జిల్లా కలెక్టర్కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎండిఓ సీతారామస్వామి సచివాలయ సర్వేయర్, పంచాయతీ కార్యదర్శి, విఆర్వో లు ఆక్రమణలు గుర్తించేందుకు సర్వే చేపట్టారు. ఈ స్థలంలో ఆక్రమణలు సంబంధించి పూర్తి నివేదిక రెండు రోజుల్లో అందజేస్తామని సచివాలయ సర్వేయర్ తెలిపారు.

# వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచాలి

**ఆహార పదార్థాలు కలుషితం కాకుండా చూడాలి**

**ఈ నెల చివరి నాటికి శతశాతం ప్రవేశాలు పూర్తి చేయాలి**

**- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**

**క్షేత్ర స్థాయి అధికారులతో సమీక్ష**



**అనకాపల్లి ప్రతినిధి ,ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** వర్షాకాలం నేపథ్యంలో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో అన్ని రకాల పరిశుభ్రత, భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులకు ఆదేశించారు. ఆహారం కలుషితం కాకుండా హాస్టల్ వార్డెన్లు అప్రమత్తతగా ఉండాలని, అశ్రద్ద వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చించారు. శిధిలావస్థలో ఉన్న భవనాలు గుర్తించి , విద్యార్థులను పూర్తి సురక్షిత భవనాలలో ఉంచాలన్నారు. పూర్తి భద్రతా ప్రమాణాలు, రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జిల్లాలో సాంఘిక సంక్షేమ,. వెనకబడిన తరగతుల, ట్రైబల్ వెల్ఫేర్, గురుకులాలు, ఇంటర్మీడియట్ , విద్యా శాఖ , కాలేజీ ఎడ్యుకేషన్ తదితర అధికారులతో వసతి గృహాల పరిశుభ్రత, ప్రవేశాలు , పిల్లల భద్రతా ప్రమాణాలు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ప్రభుత్వ నిబంధనలు విధిగా చాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు విధిగా పాటించాలన్నారు. వసతి గృహాలలో విద్యార్థులచే పనులు చేయించరాదన్నారు. బాలికల వసతి గృహాలలో ప్రహరీ, ఫెన్సింగ్ తప్పనిసరిగా ఉండాలన్నారు. వసతి గృహాలలో నైట్ వాచ్మెన్లు ఉండాలన్నారు. ప్లస్ టూ వసతి గృహాలలో నైట్ వాచ్మెన్లు విధిగా పరిస్థితులు గమనించాలన్నారు. ఈ నెలాఖరు నాటికి అన్ని వసతి గృహాలలో , కళాశాలల లో ప్రవేశాలు శత శాతం జరగాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల, సాంఘిక, గిరిజన సంక్షేమ అధికారులు కె. శ్రీదేవి, రామనందం, మంగవేణి, సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతుల రెసిడెన్షియల్ పాఠశాలల కో-ఆర్డినేటర్లు, వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా మోడల్ స్కూల్, కె.జి.బి.వి. ల ప్రిన్సిపాల్స్, వసతిగృహ సంక్షేమ వసతి గృహ అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన వికలాంగుల పరికరాల క్యాంపు



**పరవాడ, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** సింహాద్రి ఎన్టీపీసీ తన సామాజిక బాధ్యతల నిర్వహణ నిధుల నుండి వికలాంగులకు అవసరమైన అవయువాల తయారీ గుర్తింపు కోసం రెండు రోజులుగా పరవాడ ఎంపీడీవో ఆఫీస్ లో నిర్వహిస్తున్న క్యాంపు మంగళవారం ముగిసింది. ఆంధ్రప్రదేశ్ మెడిటెక్ జోన్ ఏఎంఈజెడ్ సహకారంతో ఆగస్టు 25 మరియు 26 తేదీల్లో పరవాడ ఎంపీడీవో కార్యాలయంలో వికలాంగులకు అవసరమైన వస్తువుల తయారీ కోసం నిర్వహించిన శిబిరంకు 63 మంది హాజరయ్యారు. వికలాంగుల గుర్తింపులో ఆడియాలజిస్టులు మరియు వైద్య నిపుణులతో అవసరాలను గుర్తించి సహాయం అందించడానికి ఈ క్యాంపు నిర్వహించామని ఎన్టిపిసి అధికారులు తెలిపారు. అలాగే కమ్యూనిటీ ఔట్రీస్ ద్వారా వికలాంగుల సమగ్ర అభివృద్ధి మరియు సాధికారత పట్ల ఎన్టిపిసి సింహాద్రి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ అధికారి ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.




## ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన



**బాడంగి, ఆగస్టు 26,(మేజర్ న్యూస్) :** మండలంలోని కోడూరు, బాడంగి గ్రామాల్లో ఏపిసిఎన్ఎఫ్డీ పిఎం ఆదేశాల మేరకు మంగళవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎం.టి. తులసి ఆధ్వర్యంలో రైతులకు పలుపత్ర ద్రావణం నేమాస్త్రం తయారీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్-2 సిబ్బంది వై.సత్యనారాయణ రైతులు వంగపండు దాల్నాయుడు, కొల్లుగోపాలు, సున్నపు రాజులకు వంటింటి కూరగాయలు, వరి పంటలకు అవసరమైన "పలుపత్ర ద్రావణం" 100 లీటర్లు, "నీమాస్త్రం" 100 లీటర్లు తయారు చేయడం చూపించారు. ద్రావణాలు వినియోగం గురించి, వాటి ప్రయోజనాలు, పంటలలో వీటి వినియోగం వల్ల కలిగే లాభాలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీఆర్పీలు ఎం.సుభద్ర, టీ. రామలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## జలమయంగా మారిన ప్రభుత్వ కార్యాలయాలు



**పూసపాటిరేగ, ఆగస్టు 26, మేజర్ న్యూస్ :** ఎడతెరిపి లేని వరదలకు ప్రభుత్వ కార్యాలయాలు జలమయంగా మారాయి. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన ప్రభుత్వ కార్యాలయాలకు వరద నీరు పోటెత్తాడంతో ఆటో అధికారులకు ఇటు వివిధ పనుల మీద ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే వారికి వరద నీటిని దాటుకొని కార్యాలయాల్లోకి ప్రవేశించడం కష్టతరంగా మారుతుంది. స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముఖద్వారం ముందు వరద నీరు నిలిచిపోవడంతో వరద నీటిని దాటుకొని వెళ్లడం ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. అదే విధంగా గొల్లపేట సమీపంలో ఉన్న సచివాలయం 2, ఆ పక్కనే ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయాలకు వెళ్లేందుకు ప్రజలు వరద నీటిని దాటుకొని వెళ్లేందుకు నానా అవస్థలు పడుతున్నారు.. ఎక్కడ కార్యాలయాల ముందు భారీగా కురుషన వర్షానికి వరద నీరు చిరువున తలపించే విధంగా ఉండడంతో పట్టా అధికార సిబ్బందితో పాటు ఇటు కార్యాలయాలకు వెళ్లే ప్రజలకు కూడా వరద నీరు దాటుకొని వెళ్లేందుకు సాహసించాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. ఇప్పటికైనా ప్రజావసరాలను గుర్తించి ప్రభుత్వ కార్యాలయాల ముందు వరద నీరు పేరుకుపోకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## పాములవలసలో స్మార్ట్ కార్డుల పంపిణీ



**తెర్లాం ఆగస్టు 26 మేజర్ న్యూస్ :** మండలంలో అన్ని గ్రామాలను స్మార్ట్ కార్డు పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరుగుతున్న నేపథ్యంలో మంగళవారం పాములవలస గ్రామంలో తెలుగుదేశం రాష్ట్ర యువత కార్యనిర్వహక కార్యదర్శి అమరపు సురేష్ ఆధ్వర్యంలో స్మార్ట్ కార్డుల పంపిణీ విజయవంతంగా నిర్వహించారు. గ్రామ సచివాలయ ఉద్యోగిని మణికుమారి ఇంటింటికి వెళ్లి స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. మొత్తం 2 70 కార్డులు గాను స్మార్ట్ కార్డులను ఆయా లబ్ధిదారులకు అందించి వారికి వాటి ప్రయోజనాలు పైన సవివరంగా అందించారు . అదేవిధంగా మాదం పట్ల వలస గ్రామంలో పంచాయతీ కార్యదర్శి తేజస్విని పంపిణీ చేసి లబ్ధిదారులకు పలు రకాల సూచనలు అందించారు. ఒక ప్రక్క వర్షం పడుతున్నప్పటికీ సంబంధిత ఉద్యోగిని ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం విశేషం. అదే విధంగా మండలంలో అన్ని గ్రామాల్లో స్మార్ట్ కార్డులు పంపిణీ జయప్రదం చేసేందు కు సచివాలయం ఉద్యోగులు ముమ్మరంగా కసరత్తు ప్రారంభించారు.

## విఘ్నాలు తొలగిపోవాలి

### - జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



**విజయనగరం, ఆగస్టు 26, మేజర్ న్యూస్ :** తెలుగువారి తొలిపండుగ వినాయక చవితిని ప్రజలంతా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, జిల్లా పరిషత్ ఛైర్మన్, వైకాపా జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు కోరారు. గణేష్ చతుర్థి సందర్భంగా ఉమ్మడి జిల్లాల ప్రజలకు ఆయన ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఆ గణనాధుని చల్లని చూపుతో, ప్రజలంతా సుఖఃసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోవాలని ఆకాంక్షించారు. ఆ పార్వతీపుత్రుని అనుగ్రహంతో విఘ్నాలు తొలగి, అంతటా విజయాలు సిద్ధించాలని కోరారు. పర్యావరణ హితంగా పండుగను జరుపుకోవాలని, మట్టి విగ్రహాలను వినియోగించాలని ఛైర్మన్ విజ్ఞప్తి చేశారు.

## మట్టి వినాయకుని పూజిద్దాం. పర్యావరణ కాపాడుదాం



**కొత్తవలస ఆగస్టు 26 మేజర్ న్యూస్ :** వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి, తయారు చేసిన విగ్రహాలను పూజించి కాలుష్యాన్ని పరి రక్షించాలని పరదా పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు విశ్వనాధ్ హరికుమార్ కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జాయింట్ సెక్రెటరీ రవికుమార్ తో కలిసి మట్టి వినాయకుడి ప్రతిమను ఉచితంగా పంపిణీ చేశారు మట్టితో చేసుకుని పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. విద్యార్థి దశ నుండే పర్యావరణం పరిరక్షించడం బాధ్యతగా గుర్తించాలని, అందుకే కేవలం మట్టి, వినాయకులని తయారుచేసి పూజిద్దామంటూ పిలుపినిచ్చారు. పర్యావరణ పరిరక్షించి సకల జీవరాశులకు, భవిష్యత్ తరాల వారికి పరిశుభ్రమైన పర్యావరణాన్ని అందిద్దామన్నారుఈ కార్యక్రమం ట్రస్ట్ సభ్యులు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాల నిమజ్జనం భావితరాలకు ఆదర్శం కావాలి



**భోగాపురం, ఆగస్టు 26: మేజర్ న్యూస్ :** విద్యాబుద్ధుడు నేర్పే వినాయక నిమజ్జనం భావితరాలకు ఆదర్శం కావాలని ప్రముఖ సామాజికవేత్త నాలం వెంకట శ్రీధర్ కుమార్ అన్నారు. మంగళవారం భోగాపురం, డెంకాడ మండలాల్లో ఉన్న సుమారు పది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి విగ్రహంలో అశోక మొక్క విత్తనాలను వేసి వీటిని నీటి గుంతలో నిమజ్జనం చేయడం ద్వారా, దానిలో పెట్టిన విత్తనాలు చెట్లుగా మారుతాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. గత ఆరేళ్లుగా పర్యావరణానికి సంబంధించి ఇటువంటి కార్యక్రమాలు చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకుడు కోలా రామసూరి, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులైన నాలం అనూష, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్వాలిటీ ద్రవ జీవామృతంతో అధిక పంట దిగుబడి



**బొబ్బిలి, ఆగస్టు 26 (మేజర్ న్యూస్) :** గొల్లపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ప్రాధాన్యతను రైతులకు చేరువ చేస్తూ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎం.టి. శ్రీను, ఎల్.వన్ పి. సూర్యలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం బొబ్బిలి మండలం గొల్లపల్లి గ్రామంలో 400 లీటర్ల క్వాలిటీ ద్రవ జీవామృతంను సామూహికంగా తయారు చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ, జీవామృతం వాడకం వల్ల మట్టిలోని సుజలాంధరత పెరుగుతుందని, విత్తనాల మొలక శాతం ఎక్కువగా ఉండటంతో పాటు పంటలు ఆరోగ్యంగా పెరుగుతాయని వివరించారు.

రసాయనాల అవసరం లేకుండానే పంటలకు కావలసిన పోషకాలు అందుతాయని, దాంతో ఉత్పత్తి ఖర్చులు తగ్గి అధిక దిగుబడులు సాధ్యమవుతాయని రైతులకు అవగాహన కల్పించారు. అలాగే, జీవామృతం పంటలకు సహజ రక్షణ కవచంలా పనిచేస్తుందని, వ్యాధులు, కీటకాలు దూరంగా ఉండటంతో పంట నాణ్యత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఐసిఆర్పిలు వి.రాధ, ఎస్.సత్య, పి.కన్నమనాయుడు, ఎస్.శ్రీరాములు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలను పూజిద్దాం-పర్యావరణాన్ని కాపాడుకుందాం

### - జనసేన నేత గురాన అయ్యలు



**విజయనగరం టౌన్ , ఆగస్టు 26, మేజర్ న్యూస్ :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దామని జనసేన నేత గురాన అయ్యలు పిలుపునిచ్చారు. మంగళవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత వాతావరణం కల్పించడం, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. పర్యావరణం పట్ల ప్రజలను చైతన్య పర్చడంలో భాగంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు సమష్టిగా కృషి చేయాలని, పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటి రాజేష్, ఎమ్.పవన్ కుమార్, అడబాల వేంకటేష్ నాయుడు, కంకిపాటి రాజు, అభిలాష్, పృధ్వీ భార్గవ్, గురజాపు వేంకటేష్ , హిమంత్, మహేష్, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు.. ఎరువు ..!! కరువు..!!

**- అన్నదాతల ఆక్రోషం పట్టని కూటమి సర్కార్**

**- ఎరువులకై రైతులు ఎదుకులాట**

**- యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య**



**నరసన్నపేట, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** ఆరుగాలం శ్రమటోడ్చి... కష్టపడి పొలంలో పనిచేయాల్సిన రైతన్నలు... రోడ్లెక్కి ఎరువులు కోసం ఎదురు చూపులు చూస్తూన్నారు. ఒక్క బస్తా అయినా దొరుకుతుందా అని ఎరువుల దుకాణాల ముందు పడిగాపులు కాస్తున్నారు. తొలి ఎరువు వేయలేక,కాళ్లు అరిగేలా తిరుగుతున్న ఎరువు దొరక్క నేల చూపులు చూస్తున్నారు.ఇది కూటమి ప్రభుత్వంలో అందరికీ అన్నం పెట్టే అన్నదాతల దౌర్భాగ్యమైన పరిస్థితి అని నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు పోలాకి జడ్పిటిసి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య కూటమి ప్రభుత్వం పాలనలో ఎరువుల కొరత పై విరుచుకుపడ్డారు.మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. నరసన్నపేట నియోజకవర్గంలో ఎరువులు దొరకక.. ఎరువుల దుకాణం ముందు పడిగాపులు కాస్తున్న రైతులను చూస్తే మనసు కలచివేస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితి గత ఐదేళ్లలో ఎప్పుడు రాలేదన్నారు. జగనన్న పాలనాకాలంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు కావలసిన ఎరువులు సుభిక్షంగా అందజేయడం జరిగిందన్నారు. జగనన్న పాలన రైతులకు ఒక స్వర్ణ యుగమని ఆయన అభివర్ణించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక రైతాంగం పరిస్థితి తారుమారు అయిందన్నారు. కరువు...చంద్రబాబు వీరిద్దరూ కవల పిల్లలని.. చంద్రబాబు అధికారంలోకి వస్తే కరువు కామన్ గా వచ్చేస్తుందన్నారు. రైతులకు ఎరువులు సరఫరా చేయడంలో కూటమి ప్రభుత్వం దారుణంగా వైఫల్యం చెందిందని.. దీనికి ప్రధాన కారణం కూటమి నాయకులు ఎరువులను బ్లాక్ మార్కెట్కు తరలించడమే కారణంగా తెలుస్తుందన్నారు. అన్నం పెట్టే అన్నదాతలకు ఇబ్బందులు పెడితే ఈ కూటమి ప్రభుత్వానికి రైతన్నల ఉసురు తప్పక తగులుతుందన్నారు. రైతన్నలు ఎరువులు దొరకక ఇబ్బందులు పడుతుంటే కూటమి ప్రభుత్వ నాయకులకు అసలు పట్టడం లేదని.. రైతాంగం అంటే వీరికి గిట్టదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా రైతాంగానికి అవసరమైన ఎరువులు సరఫరా అయ్యే విధంగా కూటమి ప్రభుత్వ నాయకులు చర్యలు తీసుకోవాలని.. సొసైటీలకు.. దుకాణాలకు వస్తున్న ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలించకుండా రైతన్నలకు విరివిగా అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు

## ఉపాధి హామీ పథకం నిధుల ఖర్చులుపై

# సమన్వయ కమిటీ సమావేశం



**సారవకోట, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** సారవకోట మండలంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ (మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం) నిధులకు సంబంధించి గత ఏడాది 2024వ సంవత్సరం నాలుగవ నెల ఒకటవ తేదీ నుండి నుండి 31 3 2025 సంవత్సరం వరకు ఏ పదకొండు నుండి 28 కోట్ల 44,38,290 రూపాయలు ఖర్చులు అయిందని ఇందులో వేతనదారులకు 35 పంచాయతీ లలో 19 కోట్ల 98 లక్షల మూడువేల ఎనిమిది వందల ఆరు రూపాయలు వేదనదారులకు గాను మెటీరియల్ కాంపోనెంట్ పోస్ట్ సామాగ్రి కి గాను 84 కోట్ల 63 లక్షల4,484 రూపాయలు ఖర్చులు అయిందని వేతనదారులకు మరియు మెటీరియల్ ఖర్చులకు గాను ఈ మొత్తం ఖర్చులు అయినట్లుగా ప్రోగ్రాం అధికారి ఎంపీడీవో మోహన్ కుమార్ మంగళవారం తెలిపారు ఈ సమావేశానికి డిడబ్ల్యూఎంఏ శ్రీకాకుళం నుండి డిస్టిక్ విజిలెన్స్ అధికారి బి లవ రాజు హాజరైనారు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ శాఖతోపాటుపంచాయతీరాజ్ శాఖ గ్రామీణ నీటి సరఫరా మరియు శానిటేషన్ శాఖ అటవీశాఖ ఐటీడీఏ శాఖ సర్వ శిక్ష (విద్యాశాఖ) ల వారు ఈ నిధిలో నువ్వు వినియోగించి త ద్వారా పనులు చేయించినట్లు తెలిపారు ఈ నిధులు వినియోగంపై సోషల్ ఆడిట్ బృందం చే గ్రామాల్లో గురువారం నుండి చేసిన పనులపై క్షేత్రస్థాయిలో తనిఖీలు మరియు వేదనదారుల పై తనిఖీలు చేయిస్తున్నట్లు ఎస్ఆర్పి సూర్యనారాయణ తెలిపారు.

### జిల్లా ప్రజలందరికీ

# వినాయక చవితి శుభాకాంక్షలు

### మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** బుధవారం వినాయక చవితి సందర్భంగా జిల్లా ప్రజలందరికీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు, శ్రేయస్సు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వినాయకుడి ఆశీస్సులతో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెంది, ముందుకు దూసుకుపోతోందని అన్నారు. ఈ పండుగ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, ప్రజల మధ్య శాంతి, ఐక్యతను పెంపొందించే వేదిక కావాలని ఆయన ఆకాంక్షించారు. గణపతి నవరాత్రోత్సవాలను ప్రజలంతా సుహృద్భావ వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వినాయక చవితి అందరి జీవితాల్లో ఆరోగ్యంతో పాటు సంపదను నింపాలని ఆయన ఆకాంక్షించారు.




# వంశధార నీరు, ఎరువులు కరువు

### రైతులు సాగుచేసేదెలా...

### మండల సమావేశంలో సభ్యులు ఆగ్రహం




**పలాస, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** ఖరీఫ్ లో రైతులు తమ భూములను సాగు చేసేందుకు వంశధార నీరు, ఎరువులు కరువయ్యాయని,ఈ తరుణంలో పలాస మండలం లో గల రైతులు ఎలా సాగుచేసి జీవనం సాగిస్తారని మండల సమావేశంలో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.పలాస మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం సాధారణ సర్వ సభ్య సమావేశం ఎంపిపి ఉంగ ప్రవీణ అధ్యక్షతన నిర్వహించారు.సమావేశంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉంగ సాయిక్రిష్ణ, చినంచల, లక్ష్మీపురం ఎంపిటిసిలు బమ్మిడి దుర్యోధనరావు, గొండు మెహనరావు, అమలకుడియా సర్పంచ్ కొర్ల శిరీష, మాట్లాడుతూ వంశధార నీరు విడుదల చేసి నెలరోజులు అవుతున్న ఇంత వరకు శివారు ప్రాంతాలకు రాలేదని,ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వంశధార కాలువ ద్వారా శివారు ప్రాంతాలకు నీరు చేరిందని, ఇది వంశధార కాదని, వర్షాధారం అని అన్నారు.ఒక ఏడాది మాత్రమే నీరు అందించి తమ పాలన బేష్ అని కూటమి ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.ఎగువ ప్రాంత లిఫ్టులు ఆపగలిగితేనే శివారు ప్రాంతాలకు నీరు అందించగలరని పాలకులు గుర్తించాలన్నారు.వంశధార కాలువ ఆధునీకరణ పనులు,షట్టర్లు మరమత్తులు, లిఫ్ట్ లు ఆపడం వంటివి చేపడితే కాని శివారు ప్రాంతాలకు నీరు అందే అవకాశం లేదన్నారు.అదే విధంగా రైతాంగానికి కావాల్సిన ఎరువులు అందడం లేదని, ఎరువులు పంపిణీలో కోతతో పాటు, పసుపు రంగు బిల్లులు పెట్టుకున్న వారికే ఎరువులు అందుతున్నాయని, వైసిపికి చెందిన రైతులకు కాని సాధారణ రైతులుకు కాని ఎరువులు అందడం లేదని మండి పడ్డారు. ఈ ఏడాది అంత ఎరువుల కొరత ఇదివరకు ఎన్నడూ చూడలేదన్నారు.సర్పంచ్ కోర్ల శిరీష మాట్లాడుతూ పంచాయితీలకు ఏడు నెలలుగా నిధులు విడుదల చేయకుంటే పరిపాలన ఎలా చేయాలని,సుపరిపాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు.ఎంపిటిసి బిమ్మిడి దుర్యోధన రావు మాట్లాడుతూ ప్రతీ సమావేశానికి సర్పంచ్ లు,ఎంపిటిసిలు, అధికారులు రావడం సమస్యలు ఏకరువు పెట్టడం జరుగుతుంది తప్పితే సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. గత సమావేశంలో చెప్పిన సమస్యను ఈ సమావేశానికి కూడా పరిష్కరించకపోతే సమావేశాలకు రావడం ఎందుకని ప్రశ్నించారు. గత వైసిపి పాలనలో ఎరువులు కొరత అనేది ఎక్కడా కనిపించలేదని, కూటమి అధికారం చేపట్టిన తరువాత ఎరువులు కోసం రైతులు రొడ్డెక్కడం చూస్తున్నామని, ఇదేనా రైతు ప్రభుత్వం అని ప్రశ్నించారు.

# ప్రకృతి సంరక్షణే .."దేశ సేవ, భగవంతుని సేవ"

**- కేంద్ర మంత్రి కింజరాపు. రామ్ మోహన్ నాయుడు**

**- సహజమట్టితోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం**

**- ఎమ్మెల్యే గొండు. శంకర్**





**శ్రీకాకుళం , ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** ప్రకృతి సంరక్షణే ..దేశ సేవ, భగవంతుని సేవ అని, కేంద్ర పౌర విమానాయశాఖా మాత్యులు కేంద్ర మంత్రి కింజరాపు. రామ్ మోహన్ నాయుడు అన్నారు. నగరంలో అన్ని ముఖ్య కూడలిలలో మట్టి వినాయక ప్రతిమలను, ఎమ్మెల్యే గొండు. శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలసి, భక్తులకు అందించి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరిబాధ్యతని, మట్టి గణేశా ప్రతిమలను వాడటంతో కాలుష్యరహిత జిల్లాగా మారటంతో భాగమౌతామన్నారు. ఎమ్మెల్యే గొండు. శంకర్ మాట్లాడుతూ సహజమట్టితోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని, మట్టి ప్రతిమలను పూజించటం శ్రేయస్కరమని, గత పది సంవత్సరాలనుండి మట్టి వినాయక ప్రతిమలను ది ఆర్ట్ అఫ్ లివింగ్ ద్వారా ఉచితంగా అందిస్తున్నామని, ఈ సంవత్సరం పర్యావరణ శాఖ, క్రిడై ల సహకారంతో సుమారు ముప్పై వేల ప్రతిమలను, వ్రత పుస్తకాలను అందించామన్నారు. మట్టి వినాయకున్ని పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదామనే నినాదంతోనే ముందుకు సాగుతున్నామని, మన జీవనదులు నాగావళి, వంశదారని కాపాడుకుందామని అన్నారు.

# కాసుల వసూళ్లలో జోన్-8

**●జెడ్సి,ఏసిపి,టిపివో,కుర్చీలకే పరిమితమయ్యారా..?**
**●ప్లాన్ లేని నిర్మాణాలకు అధికారులు ప్రోత్సాహం**
**●జీవీఎంసీ ఆదాయానికి భారీ గండి**
**●జోన్ 8పై కమిషనర్,మేయర్,పర్యవేక్షణ శూన్యం**



**గోపాలపట్నం ఆగస్టు 26 (మేజర్ న్యూస్) :**గ్రేటర్‌విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న జీవీఎంసీ,జోన్8 టౌన్‌ప్లానింగ్ అవినీతి అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది.ఈ పరిధిలో విచ్చలవిడిగా అనుమతిలేని భవనాలు,పుట్టగొడుగుల్ల వేలుస్తున్నాయి. జోన్8 అధికారుల పర్యవేక్షణ లోపం లేకపోవడంతో అవినీతి ఎంతో నడుతుస్తోందో తెలుస్తుంది. పలు అక్రమ నిర్మాణాలపై టిపివో,ఏసీపి అక్రమార్కులకు పూర్తిసహాకారాలతో అందించడంతో భారీ అక్రమనిర్మాణాలు జోరు పెరిగింది. ప్లాన్‌తో సంబంధం లేదంట స్ర్కూట్నీ చేసేలోగా నిర్మాణం అయిపోతే మేమేం చేయమంటారని తెలివైన సమాధానం ప్రజలకు చెప్తున్నారు.ప్రణాళిక అధికారులు చట్టాలను జీవోలను గౌరవించలేని అధికారులు తీరు చూసి ప్రజలు ఆశ్చర్యానికి గురి అవుతున్నారు. మహాసముద్రం లాంటి ప్రణాళిక విభాగంలో ప్రభుత్వానికి ఆదాయం తెచ్చే రెండో అతిపెద్ద ప్రభుత్వ వ్యవస్థ అని చెప్పుకోవచ్చు ఇటువంటి వ్యవస్థలో అవినీతి పరులైన కొంతమంది అధికారులు అక్రమ నిర్మాణదారులకు ప్రోత్సహించే విధంగా ప్రభుత్వ ఆదాయాలకు గండి కొట్టి వీరి సొంత ఖజానా నిలుపుకుంటున్నారు వీరిపై ఇన్ని ఫిర్యాదు వస్తున్నప్పటికీ విజిలెన్స్,ఏసీబీ,ఇంటిలిజెన్సీ వ్యవస్థలో ఎందుకు దర్యాప్తు చేయడం లేదు వీరికి వాటాలు అందిస్తున్నారా అన్న అనుమానం ప్రజల్లో ఉంది ఒక్క జోన్ ఎనిమిది లోనే ఇన్ని అక్రమ నిర్మాణాలు ఎందుకు జరుగుతున్నాయి కుర్చీలు



కదలకుండా మస్తార్లకు పరిమితం అవుతున్న అధికారులు సాయంత్రం అవ్వగానే ధీమాగా కొంతమంది ఎల్టిపిల కార్లలో కూర్చొని మంతనాలు జరిగించుకుంటున్నారు తప్ప విరు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే దిశగా ఉద్యోగాలు చేయడం లేదు పైపెచ్చు అవినీతి నిర్మాణాలకి పూర్తిస్థాయి సహకారాలు అందిస్తున్నట్టు తీవ్రమైన విమర్శలు ఉన్నాయి జీవీఎంసీ కమిషనర్ జోన్ ఎనిమిది జరుగుతున్న అక్రమాలపై ఎందుకు దృష్టి పెట్టడం లేదు కమిషనర్ స్థాయి వ్యక్తులకు వాటాలు ఉన్నాయా..? మేయర్ అక్రమ నిర్మాణాలపై దృష్టి సాగించి ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడే దిశగా అడుగులు వేస్తున్నారా.? సహకరిస్తున్న అధికారులపై శాఖ పరమైన చర్యలకు




సిద్ధమవుతున్నారా.?అన్న ప్రశ్నలు స్థానికుల మదిలో మెదలాడుతూ ఉన్నాయి జీవీఎంసీ జోన్ ఎనిమిది ఎదురుగా జరుగుతున్న అక్రమ నిర్మాణం పూర్తిగా ప్లాన్ లేకుండా కళ్యాణ్ మండపంగా నిర్మిస్తున్నారు ఎటువంటి ప్లాన్ లేదు పైపెచ్చు టిపివో గోపన్న ఈ నిర్మాణాలపై స్ర్కూట్నీ జరగాలి అని చెబుతూనే నిర్మాణానికి సహకరిస్తున్నారు తప్ప చర్యలు తీసుకునే దిశగా అడుగులు వెయ్యలేదు ఇదే తరహాలో పెందుర్తిలో పలు నిర్మాణాలకు ప్లానింగ్ అధికారులు సహకారం అందిస్తున్నారు జోన్ ఎనిమిది ఏసీపి,రామలింగేశ్వరరావు ఉన్నారా లేరా అన్నట్టుగానే ఉన్నారు తప్ప అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకున్న దాఖలు లేవు ఇటువంటి అవినీతి నిర్మాణాలకు జోన్ ఎనిమిది ప్లానింగ్ లోని కొంతమంది అధికారులు సహకరిస్తున్నారని బాహాటంగానే ప్రజల నుండి విమర్శలున్నప్పటికీ కమిషనర్ చర్యలు తీసుకుపోవడం వెనుక ఆంతరి మేముటో అని కమిషనర్ని స్థానికుల ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా, నగరం మేయర్,కమిషనర్, స్పందించి జోన్ ఎనిమిది జరుగుతున్న పలు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కమిషనర్ని,మేయర్,ని డిమాండ్ చేస్తున్నారు

## మద్ది గ్రామం లో శ్రీ కృష్ణ భగవాన్ ప్రతిమ ఊరేగింపు కృష్ణాష్టమి వేడుకల ముగింపు

**పద్మనాభం,ఆగష్టు 26,మేజర్ న్యూస్ :** మద్ది గ్రామంలో కృష్ణాష్టమి నుండి కొలువు తీరిన శ్రీకృష్ణ మహెూత్సవాలు, స్వామి వారికి ప్రతి రోజు ఉదయం సాయంత్రం జ్ఞాన రీత్యా నిత్య పూజలు , భగవద్గీత శ్లోక పారాయణం చేసి 11 వ రోజు ఆగస్టు 26న ఈ రోజు అనగా మంగళ వారం శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పుర వీధులలో అంగరంగ వైభవంగా జరిగింది.ఊరేగింపు తో కృష్ణాష్టమి వేడుకలు ముగిశాయి. ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అధ్యక్షులు పద్మనాభం మండల ఎంపీపీ కంటుబోతు రాంబాబు, విశాఖపట్నం జిల్లాపశుఘన అభివృద్ధి సంఘం చైర్మన్, భీమునిపట్నం మండల జడ్పిటిసి గాడు వెంకటప్పడు విచ్చేసి స్వామికి కాయ, కర్పూరం సమర్పించి పల్లకీ సేవ లో పాల్గొన్నారు. కార్యక్రమంలో త్రైత సిద్దాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక విజయరాంపురం కమిటీ అధ్యక్షుడు, సభ్యులు కే.త్రినాధ రావు గారులి, జి. కృష్ణ సూరప్పడు, పోలీసు నాయుడు, వి.సురేష్, ఎస్ .శ్రీనివాసరావు,బి.పైడన్న, కే.సంతోష్, లక్ష్మి, వి.భవాని, గాయత్రి, పి.అప్పల నాయుడు, సూర్య నారాయణ పాల్గొన్నారు. ఒడిశా ఉత్తరాంధ్ర నుండి రాయ గడ, బొద్దాం, కంచరం, బూర్జ, విజయనగరం, విశాఖపట్నం, ఆనంద ఆశ్రమం చెందిన ప్రబోధ సేవా సమితి అధ్యక్షులు , సభ్యులు, గ్రామస్తులు, భక్తులు మొత్తం 1000 మందికి పైగా పాల్గొన్నారు. దేవుడే మనిషి గా అవతరించి మనిషిగా జన్మిస్తే



ఆయనను భగవంతుడు అని అంటాము... అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు ఆయనను మాత్రమే అందరూ దైవం గా గుర్తించాలి అని., కృష్ణుడు పౌర్ణమి అమావాస్య లకి మధ్య అష్టమి తిథి లో పుట్టి జ్ఞాన అజ్ఞానములకు వారధి గా ఉన్నాడనీ, ఊరి లోని వారందరికీ ఎరుక పరచుటకు ఈ ఊరు ఎరిగింపు (ఊరేగింపు) కార్యక్రమం చేస్తున్నాము అని ప్రబోధ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## నగర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు





**విశాఖపట్నం, ఆగస్టు 26 (మేజర్ న్యూస్):** నగర ప్రజలకు మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ వినాయక చవితి శుభాకాంక్షలు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ నేడు నిర్వహించే వినాయక చవితి సందర్భంగా ఘనములకు అధిపతి అయిన వినాయకుని పూజిస్తే సకల కార్యాలు సిద్ధిస్తాయని అం దుకు నగర ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ వినాయక చవితి పండుగను ఒక క్రమశిక్షణతో పర్యావరణ హితపరంగా జరుపుకోవాలని సూచిస్తూ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు వారిరువురూ తెలియజేశారు.

# పర్యావరణ గణపతిని పూజిద్దాం



**విశాఖపట్నం, మేజర్ న్యూస్:**జర్నలిస్టులు సమాజ ప్రగతి సాధకులని ప్రభుత్వ పరంగా వారి సంక్షేమానికి తమ వంతు కృషి చేయడం జరుగుతుందని వీఎమ్ఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ అన్నారు. జర్నలిస్టులు వారి కుటుంబాలకు ఆదిదేవుడు శ్రీ వినాయకుని ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. మంగళవారం నగరంలోని అశీలమెట్ట జంక్షన్ వద్ద గల వేమన మందిరం ఫంక్షన్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్, ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుమారు 600 మంది జర్నలిస్టులకు మట్టి వినాయక విగ్రహాలు, వినాయక వ్రత కల్పం పుస్తకాలు, వివిధ రకాల పూల పండ్ల మొక్కలు, మిఠాయిలు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ మట్టి గణపతి మహా గణపతిగా భావించి ప్రతి ఒక్కరు పూజలు చేయాలి అన్నారు.. పర్యావరణానికి హాని కలగకుండా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ కార్యదర్శి జి.శ్రీనివాసరావు, బ్రాడ్‌కాస్ట్ అధ్యక్షుడు ఈతోతి ఈశ్వర రావు, కార్యదర్శి కె.మదన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్, ఫెడ రేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ధవలేశ్వర్ రవికుమార్, ఉపాధ్యక్షులు బండారు శివప్రసాద్ కృష్ణమూర్తి నాయుడు, ఎమ్మెస్సార్ ప్రసాదు, నాయుడు, సత్యనా రాయణ, రాజశేఖర్,, సీనియర్ జర్నలిస్ట్ రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

**తగరపువలస ఆగష్టు 26 మేజర్ న్యూస్ :**తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో అవంతి విద్యాసంస్థలు చైర్మన్ , మాజీ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతులు మీదుగా కళాశాలలో మట్టి గణపతి విగ్రహాలను అధ్యాపకులకు, సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ వినాయక చవితి సందర్భంగా అందరికీ శుభం కలగాలని, ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు కలగాలని విగ్నేశ్వరుని వేడుకున్నారు. పర్యావరణానికి హాని కలగకుండా అందరూ మట్టితో చేసిన విగ్రహాలను పూజించాలని చెప్పారు. మన సమాజాన్ని మనమే కాపాడుకొని మంచి ఆలోచనలు, స్వీయ క్రమశిక్షణ ద్వారా ప్రతి మనిషి తన జీవితాన్ని రోజూ ఆనందముగా, సంతోషంగా గడపాలని భగవంతున్ని వేడుకొన్నారు .




## పండగ చేసుకోండి.. కానీ నిబంధనలు పాటించండి

**● వన్ టౌన్ సీఐ జీడీ బాబు**
**●హద్దు మీరితే అరదండలే**



**విశాఖపట్నం , ఆగస్టు 26 (మేజర్ న్యూస్)** నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ మండపాల నిర్వాహకులతో సీఐ జీడీ బాబు స్టేషన్ ఆవరణలో సమీక్ష నిర్వహించారు. ఉత్సవం కు సంబంధించి స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా డీజే సౌండ్స్ కు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వబడదని తెలియజేశారు. అసాంఘిక కార్యక్రమాలు, నృత్యాలు, ర్యాలీలు వంటి వాటికి తావు ఇవ్వవద్దని హెచ్చరించారు.భక్తి, శ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించాలని కోరారు.ప్రతి నిర్వాహకులు చట్టపరమైన నిబంధనలు తప్పని సరిగా పాటించాలని చెప్పారు.నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా హద్దు మీరితే ఉపేక్షించేది లేదని,అలాంటి వారికి పై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులకు, ప్రజలకు ముందస్తు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎండాడలో అగ్నిమాపక కేంద్రం శంకుస్థాపన



పిఎం పాలెం ఆగస్టు 26 మేజర్ న్యూస్ : విశాఖపట్నం జిల్లా ఎండాడలో కొత్త అగ్నిమాపక కేంద్రానికి మంగళవారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హెూం మంత్రి వంగలపూడి అనిత,

## పాల్గొన్న హెూం మంత్రి అనిత, భీమిలి ఎమ్మెల్యే గంటా

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ, 15వ ఆర్థిక కమిషన్ నిధుల ద్వారా సుమారు రూ. 2.25 కోట్లు ఖర్చుతో ఈ అగ్నిమాపక కేంద్రానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ప్రజలకు వీలైనంత త్వరగా ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు. ఇదే సందర్భంలో మంత్రి అనిత, వికలాంగుల పెన్షన్లపై వస్తున్న ఆరోపణలను ఖండించారు. ఏ ఆధారాలు లేకుండానే కొందరు వికలాంగుల పెన్షన్లపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. మీడియా ద్వారా అవి ప్రచారం చేస్తున్నారు. తప్పనిసరిగా అలాంటి ఆరోపణలను తిప్పికొట్టే బాధ్యత మాకుందన్నారు. అర్హులైన వికలాంగులకు ఎట్టి పరిస్థితుల్లోనూ పెన్షన్లు తొలగించబడవు అని స్పష్టం చేశారు.

# రూ.2.71 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గంటా

సాగర్‌నగర్, ఆగస్టు 26 మేజర్ న్యూస్ : జీవీఎంసీ 8 వ వార్డు పరిధిలోని రూ. 2.71 కోట్లతో ప్రతిపాదించిన రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం సాగర్ నగర్‌లో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు తీస్తోందన్నారు. రూ. 16 కోట్లతో సాగర్‌నగర్ బీచ్ సుందరీకరణకు ప్రణాళికను సిద్ధం చేశామని, అలాగే రూ.3 కోట్లతో ఈట్ స్ట్రీట్ ప్రారంభిస్తున్నామని వివరించారు. వైసీపీ హయాంలో అయిదేళ్ల పాటు అభివృద్ధి అన్న పదాన్ని రాష్ట్ర ప్రజలు పూర్తిగా మర్చిపోయారని విమర్శించారు. సాగర్ నగర్, రాజీవ్ నగర్, వాడపాలెం, చిన్న రుషికొండ, పెద్ద రుషికొండ, తిమ్మాపురం, వికలాంగుల కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రతిపాదించిన 14 అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి,



కార్పొరేటర్ లొడగల అప్పారావు, కూటమి నాయకులు చెట్టిపల్లి గోపీ, శాఖారి శ్రీనివాస్, మంగాదేవి, సారిపల్లి శ్రీనివాస్, దొరబాబు, రాంబాబు, గంటా నూకరాజు, గాడు అప్పలనాయుడు, గొలగాని నరేంద్ర కుమార్, గరే గుర్నాథ్, లొడగల జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# జనన, మరణ రిజిస్ట్రేషన్ లకు సి. ఆర్.ఎస్. పోర్టర్ లో నమోదు చేసుకోవాలి

## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం,ఆగష్టు 26 మేజర్‌న్యూస్ : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని జనన మరణ నమోదులకు అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హెూమ్స్, క్లినిక్ లు సి.ర్.ఎస్ పోర్టల్ (సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్) లో నమోదు ప్రక్రియ తప్పనిసరిగా చేసుకోవాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారంతెలియజేశారు. నగరంలోని ప్రైవేట్ ఆస్పత్రులు, నర్సింగ్ హెూమ్ లు, క్లినిక్ లు ఇప్పటికే సి. ఆర్. ఎస్. లాగిన్ లో నమోదు అయినవి మినహా మిగిలిన వారు తప్పనిసరిగా ప్రభుత్వం కల్పించిన సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ ప్రక్రియ వలన జనన మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో ప్రజలకు సేవలు అందించేందుకు గాను సౌకర్యంగా ఉంటుందన్నారు . జననం, మరణం జరుగుచున్న ఆసుపత్రి, నర్సింగ్ హెూమ్, క్లినిక్ లు వారు సి ఆర్ఎస్ పోర్టల్ యూజర్ ఐడీల కోసం తప్పనిసరిగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ప్రజా ఆరోగ్య విభాగంలో సంప్రదించి యూజర్ ఐడీ లను పొందవలసినదిగా సూచించారు. పుట్టిన తేదీ నుండి 15 సంవత్సరాల దాటిన బిడ్డకు జనన ధ్రువీకరణ పత్రంలో బిడ్డ పేరు నమోదు తప్పనిసరి. బిడ్డ జన్మించిన తేదీ నుండి 15 సంవత్సరాలు దాటిన వారు జనన ధ్రువీకరణ పత్రంలో తల్లిదండ్రులు తమ బిడ్డ పేరును నమోదు చేయించుకోకుండా ఉంటే 2026 జనవరి 21 వ తేదీ లోపు తమ బిడ్డ పేరు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని, లేని యెడల 15 సంవత్సరాలు దాటిన వారికి బిడ్డల పేర్లు నమోదు చేయబడవని కమిషనర్ స్పష్టం చేశారు. కాబట్టి ఈ అవకాశాన్ని బిడ్డల తల్లిదండ్రులు వినియోగించుకోవాలని కమిషనర్ తెలిపారు.

# సింగిల్ విండో క్లియరెన్స్ లో 1097 అనుమతులు

## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం,ఆగష్టు 26 మేజర్‌న్యూస్ : వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు జీవీ ఎంసీ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన జీవీ ఎంసీ సింగిల్ విండో క్లియరెన్స్ సెల్ ద్వారా నేటికీ 1097 వినాయక చవితి ఉత్సవ నిర్వాహ కులకు అనుమతులను మంజూరు చేయడం జరిగిందని జీవీ ఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియ జేశారు. జీవీఎంసీ పరిధిలో ఆగస్టు 27న నిర్వహించబోయే వినా యక చవితి ఉత్సవాల సందర్భంగా ప్రజలు, నివాసిత సంక్షేమ సంఘాలు, ఎన్జీవోస్, స్వచ్ఛంద సంస్థలు, ఉత్సవ నిర్వాహణ కమిటీలు గణేష్ ఉత్సవాలు నిర్వహించేందుకు అనుమతుల మంజూరుకు జీవీఎంసీ ప్రధాన కార్యాల యంలోనూ, అన్ని జోనల్ కార్యాలయంలోనూ సింగిల్ విండో క్లియరెన్స్ సెల్ ద్వారా జీవీఎంసీ అనుమతుల కొరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించగా అందులో 1097 ఉత్సవ నిర్వహణలకు సంబంధించి అనుమ తులను మంజూరు చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు. వినాయక ఉత్సవాలు నగరంలో గల పలు కాలనీలలో, రోడ్లపై విచ్చలవిడిగా జీవీఎంసీ అనుమతులు లేకుండా నిర్వహణ చేపట్టడం వలన రోడ్లు, వీధులు, కాలనీలు పాడై ప్రజలకు ఇబ్బంది కలగడమే కాకుం డా జీవీఎంసీకి ఆర్థికంగా నష్టం వాటిల్లుతున్నదని అలాగే పర్యావరణ రహితంగా ఉత్సవ నిర్వాహకులు ఈ ఉత్సవాలను జరుపు తున్న దృష్ట్యా, వాటిని అరికట్టేందుకు ఒక ప్రణాళిక యుతంగా ఈ ఉత్స వాలు జరుపు కునేలా జీవీఎంసీలో, అన్ని జోనల్ కార్యాలయాల్లో ప్ర ప్రథ మంగా ఈ సింగిల్ విండో క్లియరెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగింద˜న్నారు. సింగిల్ విండో క్లియరెన్స్ సెల్ నందు జీవీఎంసీ కి సంబంధించిన పట్టణ ప్రణాళిక, అగ్నిమాపక, ఎలక్ట్రికల్, పారిశుద్ధ్య విభాగాల అధికారులు, జోనల్ స్థాయి అధికారులు ఉత్సవ నిర్వహణకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను పరిశీ లించి అనుమతులు ఇచ్చేందుకుగాను ఏర్పాటు చేయడం ద్వారా ప్రణాళిక యుతంగా అనుమతులు మంజూరులు జరిగినవని తెలిపారు. వినాయక చవితి పర్వదినాన్ని అందరూ సంతోషంగా పర్యావరణ హితంగా జరుపుకో వాలని కమిషనర్ శుభాకాంక్షలు తెలుపుతూ, పూజానంతరం విగ్రహాలను ఇంటిలో గల ఒక తొట్టెలో నీరు పోసి నిమజ్జనం చేయాలని అలాగే కాలనీల లో చవితి పందిరిలలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలను అదే కాలనీలో నీటి ట్యాంకర్ల ద్వారా నిమజ్జనం చేసుకోవాలని ప్రజలకు సూచిస్తూ విజ్ఞప్తి చేశారు.

# బోరుకు శంకుస్థాప చేసిన కార్పొరేటర్ కెల్లా



ఆరిలోవ,ఆగస్టు26, మేజర్ న్యూస్ : జీవీఎంసీ 13వ వార్డు కామాక్షి నగర్‌లో తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాలతో చేతి బోరుకు వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ మాట్లాడుతూ కామాక్షినగర్‌లో మంచినీరు కోసం చాలా ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఫిర్యాదు మేరకు సమస్యను శాసనసభ్యులు వెలగపూడి దృష్టికి తీసుకువెళ్లిన నేపధ్యంలో ఆయన వెంటనే స్పందించి జీవీఎంసీ నిధులతో ఈ నూతన బోర్‌వెల్ వేయడం జరుగుతుందన్నారు. మంచినీటి కొరతవున్నదని తెలియజేసిన వెంటనే స్పందించిన స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుకి,కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ స్థానిక ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రమణమూర్తి ప్రసాద్,వడిసెల శ్రీను స్థానిక సంఘ నాయకులు బ్రహ్మాజీ,రాజారావు రమేష్ బాబులు గోపి శ్రీహరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయ

# రిటైనింగ్ గోడ ధ్వంసం



గాజువాక ఆగస్టు 26 మేజర్ న్యూస్ : గ్రేటర్ విశాఖ గాజువాక జోన్ లోని 65వ వార్డ్ వాంబే కాలనీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రహరీ గోడ గత రెండు రోజులుగా ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కూలిపోయింది వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్మించిన వంటశాల నిర్వీర్యం అయిపోయి ప్రహరి గోడ కూలిపోయింది. గత నెల వర్షం నీరు కోసం నిర్మించిన గోడను కొన్ని దుష్ట శక్తులు అడ్డుపడి ఎమ్మార్వో కార్యాలయానికి తెలియజేయడంతో ఎమ్మార్వో కార్యాలయం వచ్చి కూల్చి వేశారని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు . నిత్య అన్న సమారాధన జరుగుతున్న గుడి ఆవరణలో ఈ ఘటన జరగడం భక్తులను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి గుడి అభివృద్ధిలో పాలు పంచుకోవాలని కోరుచున్నాము. ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ ప్రతినిధులు, గ్రామ వాసులు పాల్గొన్నారు.

# వర్షం నీటితో ఇబ్బందులు పడుతున్న ప్రజలు



తగరపువలస ఆగష్టు 26 మేజర్ న్యూస్ : మంగళవారం ఉదయం నుంచి యాడతేరుపు లేకుండా పడుతున్న వర్షానికి తగరపువలస పవర్ ఆఫీస్ దగ్గర లో ఉన్న హైవే బ్రిడ్జి దగ్గర వర్షం నీతో రోడ్డునకు రెండు ప్రక్కల వర్షపు నీరుతో రోడ్డులు మునిగిపోయాయి. ఇలా వర్షం వచ్చిన ప్రతిసారి ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. దీనికి పూర్తి పరిష్కారం ప్రజలు వాపోతున్నారు.

## నవరాత్రులు ప్రశాంతంగా జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి



**పాలకొండ, ఆగస్టు 26, మేజర్ న్యూస్ :** వినాయక చవితి సందర్భముగా సబ్ కలెక్టరు కార్యాలయంలో సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం సబ్ కలెక్టరు స్వప్నిల్ పవార్ నిర్వహించారు. నవరాత్రులు ప్రశాంతంగా జరిగే విధంగా అందరూ అధికారులు చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించడమైనది. సదరు సమావేశమునకు యస్.డి.పి.ఓ ఎం.రాంబాబు, సి.ఐ చంద్ర మౌళి తహశీల్దార్ రాదాకృష్ణ, పాలకొండ ఎస్సై ప్రయెగమూర్తి, అగ్నిమాపక అధికారి, డి.యల్.పి.ఓ., యం.పి.డి.ఓ, ఎలక్ట్రికల్, మున్సిపల్ మరియు ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.




## పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుని ప్రతిమలను పూజించాలి

### ఘనంగా వినాయక మట్టి ప్రతిమలను పంపిణీ కార్యక్రమం



**సీతానగరం ఆగస్టు 26 మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుని ప్రతిమలను పూజించాలని గుడివాడ పీఠాధిపతి స్వామి స్తైర్యానంద సరస్వతి పిలుపునిచ్చారు. సీతానగరం మండల కేంద్రంలో ఎల్.వి.ఆర్ సేవా సంస్థ ద్వారా పెదబోగీల మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ కంకణపల్లి అరవింద్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ భారీ ఎత్తున కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పీఠాధిపతి స్వామి స్తైర్యానంద సరస్వతి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చేతుల మీద పెదభోగిల పంచాయతీలోని భక్తులందరికీ మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం జరిగినది. అనంతరం ఉప సర్పంచ్ అరవింద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి ప్రవర్తలతో వినాయక పూజ చేయాలని ప్రధానంగా యువత భక్తితో కార్యక్రమాలు నిర్వహించాలి తప్ప మద్యం వంటి వాటి జోలికి వెళ్లకుండా పూజకు అపవిత్రత అంటించకూడదని చూసుకోవాలని యువత ఆదర్శంగా ఉండాలి తప్ప తప్పుడు మార్గంలో వెళ్లరాదని అప్పుడే భగవంతునికి ప్రీతికరమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సాల హరిబాబు. రౌతు వేణుగోపాల్ నాయుడు. పెంట సత్యం నాయుడు. చెలికాని గోపాలకృష్ణ. బుడితి శీను. ఇచ్చాడ రాంబాబు. కొల్లి సురేష్. మాజీ ఎంపిటిసి సబ్బన శీను. అన్నం నాయుడు. విశ్వేశ్వరరావు. జొన్నాడ తెలియజెమ్మ.తొమ్మిదో వార్డ్ నెంబర్ నడితోక సతీష్ తో పాటు కార్యకర్తలు, పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మంనాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

### సుంకిలో శేషగిరి కుటుంబ సభ్యులు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి



**గరుగుబిల్లి, ఆగస్టు 27, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లఖనాపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన ముడిలి లక్ష్మంనాయుడు, తలచింతల పోతయ్య,అదే విధంగా సుంకి సుంకి గ్రామంలో ఇటీవల మృతి చెందిన వేమల శేషగిరి కుటుంబ సభ్యులను కురుపాం నియోజక వర్గం మాజీ శాసనసభ్యులు మరియు మాజీ ఉప ముఖ్య మంత్రి వర్యులు పాముల పుష్పశ్రీవాణి కుటుంబ సభ్యలను పరామర్శించారు.ఈమేరకు లఖనాపురంలో గ్రామంలో కుటుంబ సభ్య లను పరామర్శించి తమ ప్రగాఢ సంతా పమును తెలియజేశారు. సుంకి గ్రామంలో వేమల శేషగిరి కుటుంబ సభ్యులను పరామ ర్శించి ధైర్యం చెప్పారు.మృతుల కుటుంబ సభ్యలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల ఆదుకుం టుందని పేర్కొ న్నారు.మాజీ శాసన సభ్యులు పుష్పశ్రీవాణి వెంట మండల వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కేతిరెడ్డి అచ్యుతరావు, పెద్దూరు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లం నాయుడు, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరడుబిల్లి జనార్ధన నాయుడుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సకాలంలో వ్యాధులను గుర్తించాలి

### – వ్యాధి నిర్ధారణ పక్కాగా ఉండాలి : ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్మోహన్



**కొమరాడ, ఆగస్టు26 మేజర్ న్యూస్ :** వ్యాధులను సకాలంలో నిర్ధారణ చేయాలని జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. కొమరాడ మండలంలో కోటిపాం, గంగరేగువలస గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఆయన సందర్శించారు. కోటిపాం లో నిర్వహించిన సంచార చికిత్సా వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. రోగులకు చేపట్టిన ఆరోగ్య తనిఖీలు,వైద్య పరీక్షల వివరాలు రికార్డులో పరిశీలించారు.రోగులు తెలిపిన ప్రతీ సమస్యనూ స్పష్టంగా నమోదు చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. జ్వర వివరాలపై ఆరా తీసి నిర్ధారణ పరీక్షల కిట్లు,స్లైడ్స్ పరిశీలించారు.క్షేత్ర స్థాయిలో జ్వర నిర్ధారణ తక్షణమే జరగాలని ఆదేశించారు. అసంక్రమిత వ్యాదుల(ఎన్.సి.డి)సర్వేలో గుర్తించిన మరియు ఇదివరకు నుండే ఉన్న బిపి,షుగరు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల వివరాలపై అడిగి తెలుసుకుని ఆన్లైన్ నమోదు తనిఖీ చేశారు. ప్రతీ నెలా వీరి పర్యవేక్షణ ఖచ్చితంగా ఉండాలన్నారు.సికిల్ సెల్ వ్యాధితో ఉన్న బాలుని ఆరోగ్య స్తితి అక్కడ శిబిరంలో పరిశీలించారు.వచ్చే నెలలో ప్రారంభం కానున్న ఎన్సీడి4.0 సర్వే లో బాగంగా కేన్సర్ స్క్రీనింగ్ పై వైద్యారోగ్యశాఖ ప్రత్యేక దృష్టి సారిస్తుందని ప్రజల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు.104 వాహనంలో ఇసిజి పరికరం పని తీరు పరిశీలించారు.అనంతరం డాక్టర్ జగన్మోహన్ గంగరేగువలస లో చేపట్టిన ఎన్సీడి3.0 సర్వేపై వైద్య సిబ్బందిని ఆరా తీసి సర్వేలో గుర్తించిన బిపి,షుగరు,క్యాన్సర్ వివరాలపై పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకన్నారు. అసంక్రమిత వ్యాదులపై అవగాహన కల్పించే కరపత్రాలను గ్రామాల్లో అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎం.శిరీష, సూపర్వైజర్ విజయ నిర్మల,వైద్య సిబ్బంది జయంతి,కృష్ణ వేణి,భవాని, 104సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సిహెచ్డబ్ల్యులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో ఫీవర్ సర్వేలు పక్కాగా నిర్వహించాలి

### – డిపిఎమ్ఓ రఘు కుమార్



గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 26. (మేజర్ న్యూస్) : గిరిజన గ్రామాల్లో ఫీవర్ సర్వేలను పక్కాగా నిర్వహించాలని పార్వతీపురం డిపిఎమ్ఓ పిఎల్ రఘుకుమార్ వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. సోమవారం ఆయన గుమ్మలక్ష్మీపురం మండలం రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను, రోగు లకు అందుతున్న సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకు న్నారు. గిరిజన ప్రాంతాల్లో సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. గిరిజన గ్రామాల్లో ఫీవర్ సర్వేలను పక్కాగా చేసి గిరిజన రోగులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆరోగ్య కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఆరోగ్య సేవలను రోగులకు అందేలా చూడాలని అన్నారు. ఈయన వెంట రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శంకర్రావు, ఎంపీహెచ్ ఈ ఓ కృష్ణంరాజు, ల్యాబ్ టెక్నీషియన్ రాము, ఫార్మసిస్ట్ నజీర్, ఆరోగ్య సహాయకులు పి.రాధాకృష్ణ, హెల్త్ విజిటర్ కళ్యాణి, పిహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల రక్షణకు శక్తి యాప్

### శక్తి టీం ఏఎస్ఐ లెంక శ్రీనివాసరావు వెల్లడి

### నాగూర్ హైస్కూల్లో మాదకద్రవ్యాల నివారణ తదితర అంశాలపై అవగాహన



**గరుగుబిల్లి, ఆగస్టు 27, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం మహిళల రక్షణ కోసం శక్తి యాప్ను అందుబాటు లోకి తేవడం జరిగిందని శక్తి టీం ఏఎస్ఐ లెంక శ్రీనువాసరావు అన్నారు.పార్వతీపురం మన్యం జిల్లా ఎస్ పి ఎస్వి మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని నాగూరు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం శక్తి యాప్, మాదకద్రవ్యాలపై అవ గాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా మాదకద్రవ్యాల నివారణ సైపర్ నేరాలు బారిన పడ కుండా చేపట్టవలసిన చర్యలు ఫోక్సో చట్టము తదితర అంశాలపై విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఏఎస్ఐ శ్రీనువాసరావు మాట్లాడుతూ ఎవరైనా సైబర్ నేరా లకు గురైతే 1930కి కాల్ చేయాలని, మత్తు పదార్థాలకు సంబంధించి ఏదైనా సమాచారం తెలిస్తే 1972 సమాచారం, మహిళల రక్షణ కొరకు శక్తి యాప్ లేదా 112కు సమాచారం అందించాలని కోరారు. విద్యార్థులు, యువత, డ్రగ్స్ బారిన పడకుండా మాదకద్రవ్యాల నిర్మూలనకు అవ గాహన ముఖ్యమని భావనతో అవగాహన కల్పించేందుకు గాను అవగాహన సదస్సులు నిర్వహిం చడం జరుగుతుందన్నారు.ఈ కార్య క్రమంలో శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ ఉద్దవోలు గురుమూర్తి, మహిళా కాని స్టేబుల్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతినే పూజిద్దాం

## జిల్లా కలెక్టర్ దాక్టర్ బిఆర్ అంబేద్కర్



**విజయనగరం, ఆగస్టు 26, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలని జిల్లా కలెక్టర్ దాక్టర్ బిఆర్ అంబేద్కర్ పిలుపునిచ్చారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ ఇంజనీర్ సరిత మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సుమారు 6వేల మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దీనికోసం విజయనగరం పట్టణంలో 3 పంపిణీ కేంద్రాలు, గజపతినగరం, గంట్యాడలో ఒక్కో కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇవే కాకుండా వివిధ పరిశ్రమల సహకారంతో పలుచోట్ల మట్టి గణపతి విగ్రహాల పంపిణీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాలుష్య పరిరక్షణ కోసం ప్రతీఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించాలని, తద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, లోక్‌సత్తా అధ్యక్షులు భీశెట్టి బాబ్జి, ఆ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, ఆగస్టు 26: మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో కొందరు పౌరుల ఆరోగ్యసమస్యలు మరియు వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, గౌరవ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసి, సీఎం సహాయనిధి చెక్కులను గౌరవ ఎమ్మెల్యే ఆర్. వీ. ఎస్. కే. కే. రంగారావు(బేబీ నాయన) బొబ్బిలి కోటలో లబ్ధిదారులకు అందజేశారు:

బొబ్బిలి మండలం, జగన్నాథపురం గ్రామానికి చెందిన రౌతు ఈశ్వరరావు గారుకి రూ73,428 బొబ్బిలి మున్సిపాలిటీకి చెందిన శ్రీమతి కోరుకొండ ఇందిర కి రూ40,000, రామభద్రపురం మండలం, శిస్టు సీతారాంపురం గ్రామానికి చెందిన యలగాడ గణపతిరావు కి రూ25,260 బొబ్బిలి మున్సిపాలిటీకి చెందిన శ్రీమతి ఆరిశెట్టి వరలక్ష్మి కి రూ25,000, బొబ్బిలి మున్సిపాలిటీకి చెందిన వద్దాది అప్పారావు కి 20 వేల రూపాయలు చెక్కులను ఎమ్మెల్యే బేబీనాయన అందజేశారు.

## అంటిపేట లోపొలం పిలుస్తుంది



**సీతానగరం ఆగస్టు 26 మేజర్ న్యూస్ :** మండలంలో అంటిపేట గ్రామంలో మంగళ వారం పొలం పిలు స్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎస్. అవినాష్ మాట్లా డుతూ ప్రతి రైతు కూడా వరి గట్ల మీద కందులు వేసుకోవటం వలన ఎర పంట గా ఉపయోగపడి చీడ పీడలను అదుపులోవించి అదనపు దిగుబడి పొందొచ్చు అని రైతులకు తెలియజేయటం జరిగింది అలాగే నానో యూరియ ఎకరానికి 500 మి.లీ( ఒక బాటిల్ ధర రూ.249 రూపాయలు) పురుగు మందుల తో కలిపి పిచికారి చేసుకుంటే ఒక యూరియా బస్తా వాడటం వలన కలిగే ప్రయోజనాలతో సమానం కావున రైతులు అందరూ కూడా ఈ విధానాన్ని పాటించి నేల ఆరోగ్యాన్ని అలాగే రైతులకి పంట పై అయ్యే ఖర్చు ను ఆదా చేసుకోవచ్చని తెలియజేయటం జరిగింది ఈ కార్యక్రమం లో ఏ.ఈ.ఓ లక్ష్మణ్, ఏ.ఈ.ఓ జగదీష్,గ్రామ రైతులు , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు నాణ్యమైన వస్తువులను సకాలంలో పంపిణీ చేయాలి

## – జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్



**విజయనగరం, ఆగష్టు 2, మేజర్ న్యూస్ :** అనుబంధ పోషకాహార పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు నాణ్యమైన వస్తువులను సకాలంలో పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ మరియు అనుబంధ పోషకాహార కార్యక్రమ జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీ చైర్మన్ సేతు మాధవన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కమిటీ సమీక్షా సమావేశంలో బాల సంజీవిని పథకం, అంగన్వాడీ కేంద్రాలకు పౌరసరఫరాల శాఖ ద్వారా పంపిణీ చేస్తున్న సరుకులు సరఫరాలపై సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మరియు కమిటీ చైర్మన్ సేతు మాధవన్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న ఆహార పదార్థాలు, పోషకాహార కిట్లు నాణ్యత, కొలతలు నిర్దేశించిన ప్రమాణాలలో ఉండాలని తెలిపారు. సకాలంలో లబ్ధిదారులకు పంపిణీ కావాలని తెలిపారు. ప్రాజెక్టు అధికారులు ప్రతి నెల వారి పరిధిలో 30 శాతం అంగన్వాడి పాఠశాలలను వ్యక్తిగతంగా తనిఖీ చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలకు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న ఆహార పదార్థాలు, పోషకాహార కిట్లు నాణ్యత, కొలతలపై లబ్ధిదారుల అభిప్రాయం సేకరించాలని, కలెక్టర్ కార్యాలయం నుండి ప్రతి మండలం, ప్రాజెక్టు పరిధి నుండి కొంతమంది లబ్ధిదారులకు ఫోన్ చేసి వారి అభిప్రాయాలు తెలుసుకొని వచ్చే సమావేశానికి నివేదిక అందజేయాలన్నారు. పాలు, కోడిగుడ్లు సకాలంలో సరఫరా చేయాలని, ఎటువంటి అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకోవాలని పంపిణీ దారులకు తెలియజేశారు. పోషకాహార వస్తువులు నాణ్యత విషయంలో ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అంగన్వాడి ఉపాధ్యాయులు విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు, సివిల్ సప్లై అధికారులు, పంపిణీ దారులు సమన్వయం తో పనిచేయాలని సూచించారు. పోషకాహార వస్తువులు సరఫరా వివరాలను, జరుగుతున్న ప్రక్రియ గురించి పంపిణీదారులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి టి.విమలా రాణి జిల్లాలో అమలు జరుగుతున్న కార్యక్రమం వివరాలు తెలియజేస్తు జిల్లాలో మూడు సంవత్సరాల లోపు పిల్లలు 40118 మందికి, మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలు 16604 మందికి మరియు గర్భిణీలు 8199, బాలింతలు 7297 మందికి అనుబంధ పోషకాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి దాక్టర్ ఎస్. జీవనరాణి, జిల్లా సప్లై అధికారి జి మురళి నాథ్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ బి.శాంతి, ప్రాజెక్ట్ అధికారులు, పంపిణీదారులు పాల్గొన్నారు.

# జలదిగ్బంధంలో మండల కార్యాలయ సమూహాలు

## – పొంగిపొర్లుతున్న వాగులు వంకలు – నీట మునిగిన వారి ఆకుమడులు








**పూసపాటిరేగ, ఆగస్ట 26, మేజర్ న్యూస్ :** మండలంలోని రెండు రోజులుగా కురుస్తున్న అతి భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లడంతో జనజీవన స్తంభించబోయింది. సోమవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా భారీగా కురిసిన వర్షాలకు మండలంలో ఉన్న చెరువులు నిండుకుండలను తలపిస్తున్నాయి. మండల పరిషత్ కార్యాలయాల సమూహం సమీపంలో ఉన్న చెరువు నుంచి ఉధృతంగా నీటి ప్రవాహం రావడంతో కార్యాలయాల ప్రాంగణంలోకి వరద నీరు ప్రవహించడంతో కార్యాలయాల్లోకి వెళ్లేందుకు ప్రజలు పలు అవస్థలు పడ్డారు. వరదల నీరు ఉధృతంగా మారడంతో చెరువులు నుంచి వాగులు వంకలు ద్వారా ప్రవహించడంతో రహదారులు జలమయంగా మారాయి. దీనితో జనజీవనం కూడా స్తంభించిపోయింది. ఇరుకొండ సమీపంలో రహదారి చెప్తా మీదగా వరద ఉధృతి పెరగడంతో 15 గ్రామాలకు వెళ్లే మార్గం కు రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లాలో పూసపాటి మండలంలోని అత్యధిక వర్షపాతం నమోదు కావడంతో తాసిల్దార్ ఎన్వి రమణ కార్యాలయంలోనే మకాం వేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొని గ్రామాల్లో ఉన్న వీఆర్వోలను అప్రమత్తం చేశారు.

# ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు

**రామభద్రపురం, ఆగస్టు 26, మేజర్ న్యూస్ :** మండలంలో ఎరువులు బ్లాక్ మార్కెట్కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి అమరా శివ హెచ్చరించారు. వ ఎండల వ్యవసాయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. మండలంలో ఎరువుల కొరత నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా రెండ మూడు రోజుల్లో 280 టన్నుల యూరియా తెప్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతు సేవా కేంద్రాలో ఈ ఎరువులను అందుబాటులో ఉంచుతున్నామని, యూరియా తప్ప డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు రైతులు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. అలాగే ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో ఇప్పటివరకు 1350 హెక్టార్లలో వరినాట్లు పడ్డాయని తెలిపారు. నాట్లు వేసిన 5 నుంచి 7 రోజులలోపు ఎకరాకు 120 ఎంఎల్ చొప్పున బీస్పైరోఫ్ బ్ మందును ఇసుకతో కలిపి పిచికారి చేయాలని సూచించారు. అలాగే వరిలో మొదటి దఫాగా 50 కేజీల డీఏపీ, 15 నుంచి 20 కిలోల యూరియా ఎకరా విస్తీర్ణంలో వేయాలన్నారు. 30 రోజులు దాటిన తరువాత 500 ఎంఎల్ నానో యూరియాను ఎకరా విస్తీర్ణంలో వేయాలన్నారు. పత్తిలో వె ఎగ్నీషియం దాతు నివారణకు మెగ్నీషియం సల్ఫేట్లు 250 గ్రాములను ఎకరా విస్తీర్ణంలో పిచికారి చేయాలని సూచించారు. రైతులు తగిన యాజమాన్య పద్ధతులతోపాటు రసాయనిక ఎర ఎవుల వాడకం తగ్గించి నానో ఎరువులపై దృష్టిసారించాలని తెలిపారు. దీనివలన దిగుబడులతోపాటు నాణ్యమైన ఉత్పత్తులు రైతులకు ఖర్చులు కూడా తగ్గుతాయని సూచించారు. ఈ సమావేశంలో కొండకెంగువ విహెచ్ఎ హైమావతి, ఆరికతోట విహెచ్ఎ రేవతి పాల్గొన్నారు.



# సిండికేట్ 'మార్క్'

## – చోద్యం చూస్తున్న ఎక్సైజ్, పోలీస్
## – 'కళా' ఇలాకాలో సిండికేట్ జోరు ఇలా






చీపురుపల్లి ఆగస్టు 26 మేజర్ న్యూస్: అధికారంలోకి వస్తే మద్యం ధరలు తగ్గించి నాణ్యమైన మద్యం సరాసమైన ధరలకు ఇస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం దాని అమలకు మాత్రం నాయకులు, అధికారులు తూట్లు పొడుస్తున్నారు. బెల్టు షాపులను నియంత్రిస్తాం, నాణ్యమైన బ్రాండ్లను అందిస్తాం అంటూ ఎన్నికలకు ముందు ఊక దంపుడు ఉపన్యాసాలు చేసిన నాయకులు చీపురుపల్లిలో జరుగుతున్న సిండికేట్ దందా పై మాట్లాడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష వైసీపీ మిన్నకుండిపోయింది. ఎరువులుకొరత, అక్రమాలపై ప్రశ్నించిన వైసీపీ సిండికేట్ విషయంలో నోరు మెదపకపోవడం అనుమానాలకు తావిస్తోంది. కూటమిలో భాగమైన జనసేన పార్టీ నాయకులు మాత్రమే చీపురుపల్లిలో జరుగుతున్న సిండికేట్ మద్యం వ్యాపార దందా పై ఇక్కడి అధికారులతో పాటు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడం హాస్యాస్పదంగా ఉందంటూ సాక్షాత్తు కూటమి నాయకుల్లో ఒకవర్గం నాయకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో పుట్టగొడుగుల్లా బెల్టు షాపులు వెలుస్తున్నా ఎక్సైజ్, పోలీస్ శాఖలు చోద్యం చూస్తున్నాయి. చీప్ లిక్కర్ సీసా పై సిండికేట్ మార్క్ చుస్తే ఆ రెండు శాఖలు చూసి చూడనట్టు ఉండాల్సిందే. ప్రభుత్వ లైసెన్స్ పొందిన మద్యం దుకాణంలో రూ.120లకు అమ్మాల్సిన మందును బెల్టు షాప్ లకు సరఫరా చేస్తూ మద్యం ప్రియులకు ఆర్థిక భారం మోపి లక్షలాది రూపాయలు కొల్లగొడుతున్న మద్యం సిండికేట్ వ్యాపారుల పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదంటూ ఎక్సైజ్ శాఖ అధికారుల పనితీరును పలువురు ఎండగడుతున్నారు. మద్యం సిండికేట్ వ్యాపారుల ప్రత్యేక ముద్రతో చీప్ లిక్కర్ యధావిధిగా క్వార్టర్ బాటిల్ వద్ద రూ.10, 20 అదనపు సొమ్ము వసూల్ చేస్తూ లక్షల రూపాయలు దోచుకుంటున్న సిండికేట్ వ్యాపారుల తీరుపై మందుబాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ముద్ర కంటే సిండికేట్ ముద్రకు సంబంధిత అధికారుల మద్దతు ఉండడంతో యదేచ్ఛగా బెల్టు షాపులకు మద్యాన్ని బహిరంగంగా సరఫరా చేస్తున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. మద్యం షాపులకు సరఫరా అవుతున్న సిండికేట్ ముద్ర లేని మద్యం సీసాలను పట్టుకుని కంటితుడుపుగా కేసులు నమోదు చేస్తూ సంబంధిత శాఖ అధికారులు చేతులు దులుపుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. చీపురుపల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ మద్యం వ్యాపారం పట్ల అధికారులు కనీస చర్యలు చేపట్టడం లేదన్న ఆరోపణలు లేకపోలేదు.

గ్రామాల వారీగా మద్యం సిండికేట్ ముద్రతో సరఫరా అవుతున్న చీప్ లిక్కర్ పై ఇష్టారాజ్యంగా ధరలను పెంచి రోజువారీ, రైతు కూలీల కష్టాన్ని దోచుకుంటున్నా అధికారులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరించడం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి. కాగా మద్యం విక్రయాల్లో తమలక్ష్యాలు పూర్తిచెయ్యాల్సి ఉంటుందంటూ సాక్షాత్తు అధికారులే సిండికేట్ కి వత్తాసు పలకడం విస్మయాన్ని కలిగిస్తుంది. సాక్షాత్తు మాజీ మంత్రి, శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు ప్రాతినిధ్యం వహిస్తున్న చీపురుపల్లి నియోజకవర్గంలో మద్యం దందా కొనసాగడం అన్ని వర్గాలవారిని ఆశ్చర్యానికి గురించేస్తుంది. నాయకులు ఇప్పటికైనా చీపురుపల్లిలో సాగుతున్న అక్రమ సిండికేట్ వ్యాపార దందా పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# వివక్షత పాటించడం చట్టరీత్యా నేరమే

### అంటరానితనం నిర్మూలన సామాజిక బాధ్యత

### సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ ప్రాధికార సంస్థ కార్యదర్శి కృష్ణ ప్రసాద్



**విజయనగరం, ఆగస్టు 25, మేజర్ న్యూస్ :** దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా మహాసభ సందర్భంగా యూత్ హాస్టల్ లో దళిత ఆదివాసీల హక్కులపై మంగళవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి చిట్టిబాబు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ ప్రాధికార సంస్థ కార్యదర్శి ఏ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఏ రూపం లోనైనా వివక్షత పాటించడం చట్టరీత్యా నేరమే అని, అంటరానితం నిర్మూలన సామాజిక బాధ్యత అని తెలిపారు. ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం, పౌర హక్కుల పరిరక్షణ చట్టం ద్వారా అనేక రకాల వివక్షతలను నిర్మూలిస్తుందనీ, అందుకోసం పటిష్టమైన యంత్రాంగ రాష్ట్ర జిల్లా స్థాయిల్లో పనిచేస్తుందని తెలిపారు. బాధితులకు సాక్షులుకు ఈ చట్టం ద్వారా హక్కుల కల్పించబడ్డాయని, బాధితులు ప్రైవేట్ గా న్యాయ వాదిని పెట్టుకొనే హక్కు, బెయిల్ విచారణలో బాధితులు అభిప్రాయాన్ని వినే హక్కు ఉందని తెలిపారు. ఎస్సీ ఎస్టీలు, మహిళలు, పిల్లలు కోసం న్యాయ సేవా ప్రాధికార సంస్థ ద్వారా ఉచిత సలహాలు, ఉచిత న్యాసహాయం అందిస్తున్నామని, న్యాయసేవా ప్రాధికార సంస్థ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి అని పిలుపు నిచ్చారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డి. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ అట్రాసిటీ బాధితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సహాయం లభిస్తుందని, అనేక సంక్షేమ పథకాల ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్నామని తెలిపారు. సోషల్ వెల్ఫేర్ డీడీఎమ్ అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ ఎస్సీ విద్యార్థులకు సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో వసతి, ఫీజు రియంబర్స్మెంట్, ఎస్సీ ఎస్టీలకు ఉచిత విద్యుత్ వంటి సబ్ ప్లాన్ చట్టం ద్వారా అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రజల పక్షాన ప్రతి అక్షరము నిలబడాల్సిన సమయం వచ్చిందని, ప్రజా సంఘాలు పత్రికా ప్రతినిధులు కలిసి ప్రజా సమస్యలపై పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన శ్రామిక యూనియన్ వ్యవస్థాపకులు జాతీయ నాయకులు థామస్ పల్లి దానం, ప్రొఫెసర్ వరహాల ద్వారా,"విదసం" కన్వీనర్ బూస వెంకటరావు, బుంగ భానుమూర్తి, పాండ్రంకి రమణ జిల్లా హ్యూమన్ రైట్స్ అసోసియేట్ అధ్యక్షులు భవిరెడ్డి శంకరరావు, ఎ.ఐ.సి.యు నాయకులు జి.స్వామినాదం పాల్గొన్నారు.

# ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వద్దు మట్టి వినాయకుడి



**పాలకొండ ఆగస్టు 26, మేజర్ న్యూస్ :** నగర పంచాయతీ పరిధిలో యాలం జంక్షన్‌లో పల్లా కొండలరావు ఆధ్వర్యంలో మంగళవారం మట్టి గణేష్‌ను సబ్ ఇన్స్పెక్టర్ ప్రయోగమూర్తి గణేష్ విగ్రహాలను పంపిణీ చేశారు. మట్టి గణేష్ విగ్రహాల వల్ల పర్యావరణాన్ని కాపాడే దిశగా ముందుకు అడుగులు వేయాలని కాలుష్యాన్ని నివారించే చర్యలు భాగంగా ఇది ఒక మంచి కార్యక్రమం అని విగ్రహాల దాత పళ్ళ కొండలరావు అన్నారు. కొన్ని సంవత్సరాలు గా యాలం కూడలి వద్ద మట్టి గణేష్ ని విగ్రహం పెట్టడం ఆనవాయితీగా తరతరాలుగా వస్తుంది. అందుకే ఈరోజు మట్టివినాయకుడు విగ్రహాలు పంచడం జరిగింది. 500 విగ్రహాలతో పాటు 500 వినాయక వ్రత కల్పం పుస్తకం కూడా అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ గంటా సంతోష్ ఆరో వార్డు కౌన్సిలర్ కడప బాబ్జి, 1వ వార్డ్ కౌన్సిలర్ రాంబాబు అంపోలు శ్రీనివాస్ సంతోష్ గుప్తా నాయకులు కార్యకర్తలు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**విజయనగరం, ఆగస్ట్ 26, మేజర్ న్యూస్ :** భారీ వర్షాల పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తమంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. బుధవారం కూడా జిల్లా వ్యాప్తంగా భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవాలని, ఎక్కడా ఎటువంటి నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. ఒడిషా, శ్రీకాకుళం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో, ముఖ్యంగా నాగావళి పరీవాహక మండలాల అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేకాధికారులు, ఆర్డీవోలు, తాహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఇరిగేషన్ ఇంజనీర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నదులు, రిజర్వాయర్లలో ప్రస్తుత నీటి ప్రవాహ పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల ప్రత్యేకాధికారులంతా మండలాల్లోనే ఉంటూ నిత్యం పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న భవనాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా నదులు, చెరువులు, రిజర్వాయర్లపై ప్రత్యేక దృష్టి పెట్టి నీటిమట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలని సూచించారు. ఇప్పటికే నదులు, రిజర్వాయర్‌లలో ఇన్‌ఫ్లో ఎక్కువగా ఉందని, అందువల్ల ఇప్పటినుంచే అధికారులు అప్రమత్తంగా ఉండి నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రతి గంటకు నివేదికలను అందజేయాలని ఆదేశించారు. ఎక్కత్రాగునీరు, పారిశుధ్యం, ప్రజారోగ్యంపై దృష్టి పెట్టాలని, ఎక్కడా నీరు నిలిచిపోకుండా చూడాలని, ఎంపిడిఓలను, వైద్యాధికారులు, పంచాయతీ అధికారులు, ఇంజనీర్లు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. తొలగించాలన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలన్

**3వేల టన్నుల యూరియా సిద్ధం :** జిల్లాలో ప్రస్తుత పంటలకు సరిపడా సుమారు 3వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాకు ఉందని చెప్పారు. అందువల్ల రైతులు ఎరువుల కోసం ఆందోళన చెందవద్దని సూచించారు. రైతు సేవా కేంద్రాలు, పిఏసిఎస్‌లు, మార్క్ఫెడ్ కేంద్రాలు, ప్రయివేటు షాపుల్లోకూడా ఎరువులు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ఒకవేళ ఎక్కడైనా స్టాకు అయిపోతే, సమీప ప్రాంతం నుంచి అప్పటికప్పుడు తెప్పించి సరఫరా చేయాలని, రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని సూచించారు. తాహసీల్దార్లు, ఎంపిడిఓలు మండలాల్లోని ఎరువుల షాపులు, పిఏసిఎస్ లతోపాటు రైతు సేవా కేంద్రాల్లో కూడా తనిఖీ చేయాలని ఆదేశించారు. వాస్తవానికి ఎకరాకి మొదటి విడతగా 25 కిలోలు, 40 రోజుల తరువాత మరో 25 కిలోల యూరియా మాత్రమే అవసరం ఉంటుందని చెప్పారు. అంతకంటే ఎక్కువ యూరియాను వినియోగించకుండా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.

## సీఎం సహాయనిధి చెక్కును అందించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం,26 ఆగస్టు, మేజర్ న్యూస్ :** ఆపదలో ఉన్న బాధితులను ఆదుకోవడంలో తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సీఎం సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును లబ్ధిదారుకు మంగళవారం మంత్రి శ్రీనివాస్ అందజేశారు. పూసపాటిరేగ మండలం గోవిందపురం గ్రామానికి చెందిన విక్రం జగన్నాథం అనారోగ్య సమస్యతో విశాఖపట్నంలోని ఎంబి ఆసుపత్రిలో సర్వైకల్ ఆపరేషన్ చేయించుకున్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా 75,390 రూపాయల ఆర్థిక సాయం మంజూరు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి జారీచేసిన చెక్కును మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా లబ్ధిదారు విక్రం జగన్నాథంకు అందజేశారు.

## 34 గ్రామాల్లో స్వమిత్ర సర్వే పూర్తి : డీఎల్డీవో కిరణ్ కుమార్



**రామభద్రపురం, ఆగస్టు 26, మేజర్ న్యూస్ :** బొబ్బిలి డివిజన్లోనే ఇప్పటి వరకు 34 గ్రామాల్లో స్వమిత్రా సర్వే పూర్తిచేశామని డీఎల్డీవో ఎం. కిరణ్ కుమార్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. బొబ్బిలి డివిజన్లోనే బాడంగి, బొబ్బిలి, దత్తిరాజేరు, గజపతి నగరం, రామభద్రపురం, మెంటాడ, తెర్లాం మండలా ల్లోని మొదటి విడతగా 80 గ్రామాల్లో ఈ స్వమిత్ర సర్వే చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. మిగతా 46 గ్రామాల్లో కూడా ఈ సర్వే ఈ నెలాఖరులోగా పూర్తి చేస్తామన్నారు. ప్రభత్వంమంజూరు చేసిన ఇంటిపై హక్కులు కల్పించడానికి ఈ స్వమిత్ర సర్వే ఉద్దేశమని అన్నారు. ఇప్పటికే గ్రామాల్లో డ్రోన్, శాటిలైట్ సర్వే కూడా నిర్వహించి ఆన్లైన్ చేసి గ్రామసభల ద్వారా ఇంటి యజమానులకు హక్కు పత్రాలు పంపిణీ చేస్తామని తెలిపారు. దీనివలన ఇంటి యజమానులకు ఇళ్లపై పూర్తి హక్కులతో పాటు బ్యాంకు రుణాలు, విక్రయాలు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం దుప్పలపూడి, ముచ్చర్ల వలస, బూసాయవలస, నర్సాపురం సచివాలయా లను తనిఖీ చేశారు. ఈ సర్వేలో 41వేల 280 మంది లబ్ధిదారులను గుర్తించామని, ఇప్పటి వరకు 20 వేల 907 మంది లబ్ధిదారులు సర్వే పూర్తిచేశామని తెలిపారు. అలాగే ఈ వర్షాకాలంలో గ్రామ పంచాయతీలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు అన్ని చర్యలు తీసుకుంట ఎన్నామని తెలిపారు. వీధి పరిశరాల్లోని, కాలువల్లో నీరు నిల్వ ఉంచవద్దని సూచించారు. రక్షిత మంచినీటి పథకాలు ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయించాలని తెలిపారు. ఇంటింటికి చెత్త సేకరణ బళ్లు వస్తున్నాయా లేదా అని గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జ్ ఎంపీడీవో సన్యాసిరావు, దుప్పలపూడి పంచాయతీ కార్యదర్శి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకున్ని పూజించండి..
## పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కండి



### జనసేన నాయకులు అవనాపు విక్రమ్

విజయనగరం టౌన్, ఆగస్టు 26 , మేజర్ న్యూస్:

కాలుష్య రహిత వాతావరణాన్ని భావి తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అవనాపు విక్రమ్ అన్నారు. మంగళవారం విజయనగరం జిల్లా కేంద్రంలోని బ్యాంకు కాలనీలో బాలాజి వాకర్స్ క్లబ్ నందు ఆయన మట్టి వినాయక ప్రతిమలను క్లబ్ సభ్యులకు, స్థానికులకు పంపిణీ చేశారు. రంగులు, రసాయనాలు పూయని, మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా పర్యావణాన్ని పరిరక్షిద్దాం అని ఆయన పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. వాతావరణ సమతుల్యతను కాపాడంలో తన వంతు బాధ్యతగా గత పదేళ్ల నుండి నగరంలో వివిధ ప్రాంతాల్లో వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మట్టి గణపతి ప్రతిమలను అందించడం అలవాటుగా చేసుకున్నామన్నారు. మట్టి ప్రతిమల పంపిణీ ద్వారా భవిష్యత్ తరాలకు కాలుష్యరహిత వాతావరణాన్ని అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ తో తయారు చేసిన విగ్రహాల వలన పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని, మట్టి వినాయకున్ని పూజించడం వలన పుణ్యం, పురుషార్థం లభిస్తాయన్నారు. అంతే కాకుండా భావి తరాలు కాలుష్య కోరల్లో చిక్కుకోకుండా పరిరక్షించుకోగలమని అన్నారు. కార్యక్రమంలో బాలాజి వాకర్స్ క్లబ్ అధ్యక్షులు డి. నాగలక్ష్మి , కార్యదర్శి శ్రీదేవి, కోశాధికారి టి. అరుణ, సభ్యులు జి.కృష్ణంరాజు , రామ రాజు, ఫణిరాజు లతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

## చాంపియన్‌గా పాలకొండ కుర్రోడు

**పాలకొండ, ఆగస్టు 26,మేజర్ న్యూస్ :** తిరుపతి పట్టణం రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న గేమ్స్ అండ్ స్పోర్ట్స్ లో రాష్ట్ర వాలీబాల్ చాంపియన్‌గా పార్వతిపురం మన్య జిల్లా వాలీబాల్ టీం నిలిచింది. అన్ని జిల్లాల తో తలబడి మంగళవారం స్టేట్ వాలీబాల్ ఛాంపియన్స్ గా నిలిచారు . ఈ వాలీబాల్ టీమ్ లో పాలకొండ కుర్రోడు యమాల అభిషేక్ గెలుపు లో ప్రధాన భూమిక ప్రదర్శించారు. అభిషేక్ కథనం పేపర్ ఎడిటర్ యామాల ఈశ్వరరావు కుమారుడు.




## వసతి గృహానికి నాణ్యత లేని విద్యుదీకరణ





**చీపురుపల్లి ఆగస్టు 26 మేజర్ న్యూస్ :** విద్యార్థుల సంక్షేమం చూడాల్సిన వసతి గృహానికి నాణ్యత లేని విద్యుదీకరణ పనులు నిర్వహించడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టణ కేంద్రంలోని విజయ కాలనీ సమీపంలో గతంలో ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహం శిధిలావస్థకు చేరుకోవడంతో ప్రభుత్వం ఇంజనీరింగ్ అధికారులతో అంచనాలను రూపొందించి సుమారు రూ.19 లక్షలతో ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారుల ఆధ్వర్యంలో పనులు చేపట్టింది. అయితే వసతి గృహ భవన నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసినప్పటికి విద్యుదీకరణ పనులు నత్తనడకన సాగు తున్నాయి. విద్యుదీకరణ పనుల్లో నిర్దేశించిన వస్తువులు కాకుండా కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా నాసిరకం వస్తువులు వినియోగిస్తున్నట్టు సంబంధిత వర్గాల భోగట్ట. నాసిరక విద్యుత్ వస్తువులు వినియోగించడం కారణంగా వసతి గృహంలో విద్యార్థులకు విద్యుత్ కారణంగా ప్రాణాపాయ పరిస్థితులు దాపురిస్తే బాధ్యులు ఎవరంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల వసతి గృహానికి సంబంధించి విద్యుత్ మరమ్మత్తు పనులను టెండర్ ప్రక్రియ ద్వారా నిర్వాహకులకు అప్పగించారు. ఈ క్రమంలో టెండర్ లో పేర్కొన్న విద్యుత్ పరికరాలుకి బదులు నాసిరకం పరికరాలను విద్యుత్ వైరింగ్ కోసం ఉపయోగించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ వైరింగ్ లను కన్సీల్డ్ వైరింగ్ ద్వారా గోడ లోపల ఏర్పాటు చేయాల్సివుంది. కాని సంబంధిత కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా గోడల బయట కి వైరింగ్ చేస్తూ విద్యుత్ పనులను తుతూ మంత్రాంగ ముగిస్తున్నారు. గోడల బయట విద్యుత్ వైరింగ్ చేయడం వలన భవిష్యత్తులో విద్యుత్ ప్రమాదాలు జరిగి విద్యార్థుల ప్రాణాలు గాలిలో కలిస్తే బాధ్యులు ఎవరంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. వసతి గృహంలో విద్యుత్ పనులకు సంబంధించి కాంట్రాక్టర్ నాసిరకమైన విద్యుత్ పరికరాలను వినియోగిస్తుండడం పట్ల సంబంధిత వసతి గృహ నిర్వాహకులు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా టెండర్ దారుడు చేయాల్సిన పనులను మరో వ్యక్తికీ కాంట్రాక్టుకి ఇచ్చినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకు సంబంధించి సంబంధిత ఆర్ అండ్ బి.ఇంజనీరింగ్ అధికారులకు వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు.

## ఇష్టానుసారంగా ఉద్యోగాలు ఎలా నియమిస్తారు
### – అధికారులను నిలదీసిన సభ్యులు



**పాలకొండ, ఆగస్టు 26,మేజర్ న్యూస్ :** కోర్టును గౌరవించండి.. కానీ అధికారులు ఇష్టానుసారంగా అడ్డదారిలో ఉద్యోగాలు ఏలా నియమిస్తారని కౌన్సిలర్లు నగర పంచాయతీ కమీషనర్ ను నిలదీశారు. మంగళవారం నగర పంచాయతీ సర్వసభ్య సమావేశం చైర్మన్ ఆకుల మలేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మూడేళ్ల కిందట ఎసిబికి పట్టుపడిన కేసులో నిందితులగా సస్పెండ్ అయిన కె.బద్రిని మళ్లీ ఉద్యోగం ఇవ్వాలని కోర్టు ఇచ్చిన అర్డరును కమిషనర్ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కౌన్సిలరు వెలమల మన్మధరావు, కె.బాబీ, దుప్పాడ పాపినాయుడులు స్పందిస్తూ బద్రి స్థానంలో ఇటీవల అడ్డదారిలో ఒకరికి నియమించి మళ్లీ బద్రికి ఏ ఖాళీ లో ఉద్యోగం ఇస్తారని నిలదీశారు. కనీసం కౌన్సిలర్లు తెలియకుండా అడ్డదారిలో నియమించారని తప్పుపట్టారు. పనులు అడ్డదారిలో చేసుకుని, ఇప్పుడు కౌన్సిలర్లు అవసరమేమిటని దెప్పిపొడిచారు. అలాగే అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను పదోన్నతి, జీతాలు పెంపునకు సంబంధించి కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ప్రతిపాదించిన వాటిని ఎందుకు కోర్రీలు పెట్టారని ప్రశ్నించారు. దీనిపై నగర పంచాయతీ కమిషనర్, ఉద్యోగాలు మధ్య అంతర్గత విభేదాలు బట్టబయలయ్యాయి. ఈ విషయంలో చాలా సేపు చర్చ సాగింది. దీనిపై సీనియర్ అసిస్టెంట్ హారి మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పదోన్నతి ఫైల్ పద్ధతి ప్రకారం లేదని, అందు వలనే దానిన్ని ప్రమోట్ చేయలేకపోతున్నామని వివరించారు. దీనిపై కౌన్సిలర్లు కలుగు చేసుకుని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని సూచించారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలకు పదోన్నతులు, జీతాలు రూ.3వేలు పెంపు కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ప్రాతిపాదిస్తే ఎందుకు కోర్రీలు పెట్టారని సభ్యులు నిలదీశారు. ఈ విషయంలో కమిషనర్, రెగ్యులర్ ఉద్యోగాలు మధ్య తీవ్ర వాగ్వివాదం సాగింది. ఆర్ఐ, ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగి హరిలు కలిసే ఇదే విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన విషయమై కౌన్సిలర్లు తీవ్రంగా తప్పుపట్టారు. అలాగే ఆర్ఐ పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తూ తక్షణమే డిప్యూటేషన్‌పై వచ్చిన ఆర్ఐను వెంటనే సరెండర్ చేయాలని కౌన్సిలర్లు పట్టుపట్టారు. దీనిపై హరి వివరణ ఇస్తూ పదోన్నతులు, జీతాలు పెంపునకు సంబంధించి సరైనా వివరాలు లేవు...అప్పటికప్పుడు మాపై ఒత్తిడి తీసుకురావడం వలనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలకు పదోన్నతులు, జీతాలు రూ.3వేలు పెంపు కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ప్రాతిపాదిస్తే ఎందుకు కోర్రీలు పెట్టారని సభ్యులు నిలదీశారు. ఈ విషయంలో కమిషనర్, రెగ్యులర్ ఉద్యోగాలు మధ్య తీవ్ర వాగ్వివాదం సాగింది. ఆర్ఐ, ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగి హరిలు కలిసే ఇదే విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన విషయమై కౌన్సిలర్లు తీవ్రంగా తప్పుపట్టారు. అలాగే ఆర్ఐ పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తూ తక్షణమే డిప్యూటేషన్‌పై వచ్చిన ఆర్ఐను వెంటనే సరెండర్ చేయాలని కౌన్సిలర్లు పట్టుపట్టారు. దీనిపై హరి వివరణ ఇస్తూ పదోన్నతులు, జీతాలు పెంపునకు సంబంధించి సరైనా వివరాలు లేవు...అప్పటికప్పుడు మాపై ఒత్తిడి తీసుకురావడం వలనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. అలాగే డంపింగ్ యార్డు సమస్యకు తాత్కాలిక పరిష్కారం కోసం కూడా చర్చ సాగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ హనుమంతురావు, కౌన్సిలర్లు కడగల రమణ,కిల్లారి మోహనరావు, తుమల లక్ష్మణరావు, గంగునాయుడు, కడల రమణ, టి.శంకరరావు, కౌన్సిలర్లు, నగర పంచాయతీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జిల్లా అధికారుల ప్రకటనలకే యూరియా కోసం రైతులకు తప్పని ఆందోళన



## ప్రతి రైతుకు ఎరువు అందించాలి సిపిఎం డిమాండ్

**సీతానగరం ఆగస్టు 26 మేజర్ న్యూస్ :** జిల్లాలో రైతులకు యూరియా అంధక ఆందోళన చేయవలసిన పరిస్థితి వస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రెడ్డి వేణు అన్నారు. మంగళవారంసీతానగరం ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత ఉందని కానీ జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా యూరియా జరుగుతుందని ప్రకటనలు ప్రగడపాలు తప్ప ఏ ఒక్క రైతుకి అందడం లేదని ఆయన విమర్శించారు అంతేకాదు కూటమి ప్రభుత్వము అధికారం కు వచ్చిన రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చి ఎరువుల కొరతతో జిల్లా రైతాంగం ఆందోళన బాట పట్టవలసిన పరిస్థితి వస్తుంది. ఇటీవ కాలంలో బలిజిపేట మంలంలలో, రైతులు ఆందోళన చేశారు మొన్న సాలూరు మండలంలో, నిన్న సీతానగరం మండలంలో రైతులకు తగ్గట్టుయూరియా సరఫరా లేక ఆందోళనకు సిద్ధమయ్యారు. పార్వతీపురం మన్యం జిల్లాలో ఎరువుల కొరత వెంటాడుతోంది. వ్యవసాయ శాఖ అధికారులపై తీవ్ర ఒత్తిడి ఉంది, జిల్లా అధికారులు కొడతలేదని ప్రకటించి ఆందోళన చేస్తున్నరైతుల్ని చల్లారబెడుతున్నారు చూస్తున్నారు రైతులు చైతన్యంతో పోరాడాలని నాయకులకు కోరారు. పంటల సాగుకు, దిగుబడికి అవసరమైన ఎరువులు దొరుకుతాయో లేదోనన్న ఆందోళనలో జిల్లా రైతాంగం ఉంది . ఎరువుల కొరత లేదని ఒకవైపు ప్రభుత్వం, మరోవైపు జిల్లా కలెక్టర్తో సహా వ్యవసాయ అధికారులు చెపుతున్నా కిందిస్థాయిలో కొరత స్పష్టంగా కనిపిస్తోందని కొన్ని మండలాల్లో పోలీసులు క్రింద అధికారులు దగ్గరుండి ఎరువులు స్లిప్పులు ఇచ్చే పంపిణీ చేయడానికే ఇది నిదర్శనం. ముమ్మరంగా వర్షాలు పడుతుండడంతో వరి నాట్లు వేగవంతమయ్యాయి. మరోవైపు మొక్కజొన్న, పత్తి పంటల ఎదుగుదల, దిగుబడులకు ఇదే సమయంలో యూరియా, డిఏపి ఎరువుల అవసరం ఉంది. ఈ మూడు పంటల సాగు జిల్లాలో అధికంగా ఉంది. దీంతో జిల్లాలో రైతులు వాడకంకి అవసరమైన స్థాయిలో ఎరువులు అందుతాయో లేదోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. సరిపడే స్థాయిలో ఎరువుల పంపిణీ చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకు సీతానగరం మండలంలో సుమారు 1200 మెట్రిక్ టన్నులు యూరియా అవసరమైతే ఇప్పటివరకు వచ్చింది సుమారు 600 మెట్రిక్ టన్నులు మాత్రమే ఇదే పరిస్థితి జిల్లాలో అన్ని మండలాల్లో ఎరువుల కొరత ఉంది అందుకే రైతుల్లో ఆందోళనవ్యక్తమవుతున్నాయి. అన్ని మండలాల్లోనూ కొరత తీవ్రంగా ఉంది. యూరియా, డిఏపితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చుననే ఆలోచనలో రైతులు ఉన్నారు. కొంతమంది రైతులు ఒకటి లేదా రెండు, మూడు పంటల సాగులో ఉన్నారు. అలాంటి వారికి ఒకటి, రెండు యూరియా బస్తాలు సరిపోయే పరిస్థితి ఉండదు. దీంతో తమ అవసరాలకు సరిపడే స్థాయిలో ఎరువులు అందడం లేదని రైతుల ఆందోళన చెందుతున్నారు. వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ఆర్బికేలు, సొసైటీల వద్ద నిరసన తెలుపుతున్నారు. అందుకే రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేసే వరకు ఆందోళనలు పోరాటాలు ఉధృతం చేయాలని రైతులకు పిలుపునిచ్చింది రైతులు చేసే ఆందోళనకు సిపిఎం పార్టీ మద్దతు ఉంటాయని తెలియజేశారు. ఎరువుల వస్తున్నచోట్ల కూడా అధికార పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు రాజకీయంగా ఎరువులు పంపిణీని చూడటం సరైంది కాదని రైతులు ఆవేదన చెందుతున్నారు. నానో యూరియా వాడకంలో రైతులు సుముఖంగా లేనందున దాని ప్రచారం ఆపి ప్రస్తుత యూరియానే సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ప్రతి రైతుకు ఎరువుల అందించాలని భవిష్యత్తులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేస్తారని హెచ్చరించారు ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు మండల కమిటీ నాయకులు గవర వెంకటరమణ పాల్గొన్నారు.

# వినాయకుని ప్రతిమలు పంపిణీ చేసిన సిరమ్మ



**విజయనగరం టౌన్, మేజర్ న్యూస్ :** వినాయక చవితి సందర్భంగా విజయనగరం కోట జంక్షన్ లో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్.ఆర్.సి.పి.జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త శ్రీ మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొని వర్షం తో లెక్క చేయకుండా స్థానిక పట్టణ ప్రజలకు మట్టి వినాయక ప్రతిమలు మరియు వినాయకుని ప్రసాదాలు పూజాసామగ్రి(అటుకులు,బెల్లం, శనగలు,వినాయక విధి విధాన పుస్తకాలు) మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ మట్టి వినాయకునితోనే పూజించాలని ఇది పర్యావరణానికి దోహద పడుతుందన్నారు. హిందువులకు వినాయకచవితి తొలి పండుగని, వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపైన ఉండాలని కోరుకుంటున్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎరువులు పంపిణీలో అగ్రికల్చర్ అధికారుల తీరుపై సభ్యులు అసంతృప్తి

**– ఎంపీపీ ఉరిటి రామారావు అధ్యక్షతన సమావేశం – ఎరువులు పంపిణీ విషయం తెలుసా అని ఏవోను నిలదీసిన సభ్యులు – కారివలసలో పాఠశాల భవనం మరమత్తులు చేపట్టాలి ఎంపీటీసీ సభ్యులు సత్తిబాబు – దేసూరిగెడ్డ అభివృద్ధికి చర్యలు చేపట్టాలి... సర్పంచ్ బొంతాడ మహేష్ – రావివలస రెవెన్యూ గ్రామ సమస్యను పరిష్కరించాలి... ఎంపిటిసి కోట సుమన్**

గరుగుబిల్లి, ఆగస్టు 27, మేజర్ న్యూస్: ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతులకు అవసరమైన ఎరువులు పంపిణీ విషయంలో అగ్రికల్చర్ అధికారుల తీరు పట్ల పలువురు సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళ వారం మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది.ఈసందర్భంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్కు సంబంధించి రైతుల కు పూర్తిస్థాయిలో ఎరువులు అందక పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని అయినప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు తమకేమీ పట్ట నట్లు ఉన్నారని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావుతో పాటు నాగూరు ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు)లు వ్యవసాయ శాఖ అధికారి టి జోత్స్నను ప్రశ్నించారు. రైతులకు అవసరమైన ఎరువులు పూర్తిస్థాయిలో సరఫరా చేయకపోతే పంటలు ఎలా పండిస్తారు అని రైతుకు ఒక్కొక్క బస్తా సరఫరా చేస్తే ఎక్కువ భూమి ఉన్న రైతుల పరిస్థితి ఏమిటని ఎంపీపీ రామారావుతో పాటు ఎంపిటిసి సభ్యులు సత్తిబాబు లు పేర్కొన్నారు.ఎరువులు సరఫరా విషయంలో అగ్రికల్చర్ అధికారులకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయ నందువల్ల ఈఏడాది ఎరువులు విషయంలో రైతులకు ఇబ్బందులు ఎదు ర్కోవలసి వచ్చిందని ఇలా అయితే రైతులు వరి పంటలు పండించడం కష్టమని మండల వ్యవ సాయ శాఖ అధికారికి తెలియజేశారు.రైతులకు అవసరమైన ఎరువులు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంపీపీ రామా రావు ఏవో టి జ్యోత్స్నకు సూచించారు.చిలకాం పంచాయతీ పరిధిలోని కారివలస గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల భవనం మరమ్మతులు గురవడంతో పైనుంచి స్లాబు పెచ్చు లు విద్యార్థులపై ఎప్పు డు పడతాయో తెలియని పరిస్థితి నెలకొందని ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ విద్యా శాఖ అధి కారులు దృష్టికి తీసుకు వచ్చారు.ఈ విషయంపై విద్యాశాఖ అధికారి కె కొండలరావు మాట్లాడు తూ కారివల స పాఠశాల భవనం మరమ్మత్తులు విషయంపై ఇప్పటికే ఉన్నతాధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృం దం సభ్యులు రికవరీలు రాయడం జరిగిందని అయితే ఈరికవరీలపై ఫీల్డ్ అసి స్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ల ను




బాద్యులను చేయడం ఎంత వరకు సమంజసమని ఎంపీపీ ఉరిటి రామారావుతో పాటు నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనా రాయణ (సత్తిబాబు)లు ధ్వజమెత్తా రు.ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకే గ్రామ పంచాయతీ ల్లో క్షేత్ర సహాయకులు,సాంకేతిక సహాయకు లు పనులు చేయించడం జరుగు తుందని అయితే కొలతలు తేడాలు ఉన్నాయని ఇటీవల సామా జిక తనిఖీ బృందం సభ్యులు రికవరీలు రాయడం జరిగిందని అయితే కేవలం క్షేత్ర సహాయకులు మరియు సాంకే తిక సహాయకులు, ఇతర సిబ్బందిని బాధ్యులను చేయడం ఎంతవరకు సమంజస మని ఎంపీపీ రామారావు, సత్తిబాబు లు పేర్కొన్నారు.ఇలా చేయడం వల్ల గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనులు అంతంత మాత్రంగానే జరుగుతున్నాయని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.నాగూరు పశుసం వర్ధక శాఖ కార్యాలయ భవనం పూర్తిస్థాయిలో మరమ్మత్తులకు గురైందని దీంతో విధులు నిర్వహిం చేందుకు పశువైద్య సిబ్బంది ఇబ్బం దులకు గురవుతున్నారని తక్షణమే నూతన భవన నిర్మాణంకు నిధులు మంజూరు అయ్యేలా కృషి చేయా లని ఎంపీపీ రామారావు దృష్టికి ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ సమావేశంలో తీసుకువచ్చారు.ఈవిషయంపై ఎంపీ పీ రామారావు మాట్లాడుతూ నాగూరు పశుసంవర్ధక శాఖకు నూతన భవన నిర్మాణంకు నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలియజేశారు. లఖనాపురం,రావివలస రెవిన్యూ గ్రామాల సమస్యను పరిష్కరించాలని ఎప్పటినుంచో తెలియ జేస్తున్నామని ఈమేరకు ఈసమ స్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని రావివలస ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్)తహసిల్దార్ పి బాల దృష్టికి తీసుకువచ్చారు.ఈసమస్యను ఉన్న తాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించనున్నానని తహసిల్దార్ పి బాల ఎంపిటిసి సభ్యులు భరత్ కుమార్ కు తెలియజేశారు.రావు పల్లి గ్రామంలో దేసూరిగెడ్డ అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో గడిచిన కొన్నేళ్లుగా భారీ వర్షాలు కురిసిన సమయంలో వరి పంటలు నీట ముంపునకు గురవడంతో రైతులు తీవ్ర నష్టాలకు గురవుతున్నారని సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) సర్వసభ్య సమావేశంలో అధికారులు దృష్టికి తీసుకువచ్చా రు.వ్యవసాయ శాఖ అధికారులు పంటలు ముంపునకు గురైన సమ యంలో పరిశీలించకుండా పూర్తిగా నీరు నిల్వ తగ్గిన అనంతరం పరి శీలించి పంటలు బాగున్నాయని ఉన్నతాధికారులకు నివేదికలు ఇస్తు న్నారని సభలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈసమావేశంలో ఎంపీటీసీ సభ్యులు బొంగు గౌరమ్మ, చింతల రూపవతి,వేమల జయమ్మ, గుంట్రెడ్డి అన్నపూర్ణమ్మ,పిల్లా భుజంగరావు,ఎందవ సదానందం, సర్పం చులు అంబటి తవిటినాయుడు (రాంబాబు), కరణం రవీంద్ర, ఆవాల సింహాచలంమమ్మ, మండల భాగ్య లక్ష్మి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి, కార్యాలయ ఏ ఓ నాలి అర్జునరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమల ప్రసాద్, ఐ సి డి ఎస్ పి ఓ గొట్టాపు సుగుణకుమారి, నాగూరు పశు వైద్యాధికారి డాక్టర్ అలజంగి స్రవంతి,రావివలస పి హెచ్ సి ఈ ఓ కె ప్రకాష్, వెలుగు ఏపీఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, ఉపాధి హామీ ఇన్చార్జ్ ఏ పి ఓ డి తేజేశ్వర రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు రౌతు లక్ష్మి, బంగారమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో సిద్ధమైన గణేష్ మండపాలు

**అంగరంగ వైభవంగా నిర్వహించనున్న వినాయక చవితి సంబరాలు**





**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 26 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీ పరిసర గ్రామాలలో నేటినుండి జరగనున్న గణేష్ ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాలు సిద్ధం చేశారు. విద్యుత్ దీప అలంకరణతో రంగు రంగుల లైటింగ్‌తో, క్లాత్ డెకరేషన్‌తో మండపాలు కనుల విందుగా యువత తయారు చేశారు. గుమ్మలక్ష్మీపురం గ్రామంలో వీధి వీధినా పదికి పైగా మండపాలను వేశారు. ఒకరికి మరొకరు పోటీగా గణేష్ మండపాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్న కారణంగా లైటింగ్‌పై కూడా యువత ఉత్సవ కమిటీలు ఆసక్తి కనపరిస్తున్నారు.

**ఐశ్వర్య సెల్ పాయింట్ ఆధ్వర్యంలో**

# ఉచితంగా మట్టి గణపతులు పంపిణీ



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 26 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం గ్రామానికి చెందిన ఐశ్వర్య సెల్ పాయింట్ ఆధ్వర్యంలో మంగళ వారం 100 మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశారు. ఐశ్వర్య సెల్ పాయింట్ నిర్వాహకుడు మద్ది భాగ్య శేఖర్ కుమార్తె చిరంజీవి ఆధ్య పేరుతో వాళ్ళ నానమ్మ గీత చేతుల మీదుగా మంగళవారం వినాయకుని విగ్రహాలతో పాటు వినాయక వ్రత కల్పం పుస్తకాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐశ్వర్య సెల్ పాయింట్ నిర్వాహకులు భాగ్య శేఖర్, మద్ది శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# బదిలీ కోసం ఎంఈవో-1ల నిరీక్షణ

**బదిలీలు నిర్వహించాలని విద్యాశాఖ డైరెక్టర్‌కు లేఖ**



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 26 (మేజర్ న్యూస్) :** ఎంఈఓ 1 మరియు ఎంఈఓ 2 లకు అంతర్ జిల్లా బదిలీలకు తాజాగా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం హర్షణీయమని, ఐతే ఇదే సమయంలో ఎంఈఓ 1లకు సాధారణ బదిలీలు కూడా నిర్వహించినట్లైతే రాష్ట్ర వ్యాప్తంగా అందరు ఎంఇఓ లకు ఉపయోగ కరంగా ఉంటుందని ఎంఈఓ 1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం అన్నారు. ఈ మేరకు విద్యాశాఖ డైరెక్టర్ వి. విజయ్ రామరాజు కి అసోసియేషన్ పక్షాన లేఖ రాసినట్లు ఆయన మంగళవారం తెలిపారు. 2017 నుంచి మెజారిటీ ఎంఇఓ 1 లు ఎనిమిదేళ్లుగా ఒకే చోట పని చేస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఇఓలు బదిలీల కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న నేపథ్యంలో అంతర్ జిల్లా బదిలీలతో పాటు ఎంఈఓ 1&2 లకు జీరో సర్వీస్ తో సాధారణ బదిలీలు కూడా నిర్వహించేందుకు తగిన ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా విద్యాశాఖ డైరెక్టర్ కు విజ్ఞప్తి చేసినట్లు సామల సింహాచలం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్ బుక్యా రవి నాయక్‌లు తెలిపారు.

# ఎల్విన్ పేట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయ నూతన భవన నిర్మాణం చేపట్టాలి

**జిల్లా కలెక్టర్‌కు వినతి ఇచ్చిన ట్రైబల్ రైట్స్ ఫోరం : జిల్లా అధ్యక్షులు రామకృష్ణ**



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 25 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం మండలం, ఎల్విన్ పేట గ్రామంలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం మరమ్మతులు చేసి ఆ కార్యాలయాన్ని అందుబాటులో తీసుకురావాలని ట్రైబల్ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఇంటికొప్పుల రామకృష్ణారావు జిల్లా కలెక్టర్ కు సోమవారం పీజిఆర్ఎస్ లో వినతిపత్రం అందజేశారు. ఏజెన్సీలో కొంతమంది ఆక్రమనదారులు దాన్ని ఆక్రమణ చేసుకోవడానికి చూస్తున్నారనీ, ఏజెన్సీ ప్రాంతానికి ఎంతో ముఖ్య భూమిక పోషించే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం లేకపోవడం చాలా బాధాకరనన్నారు. వెంటనే దీని అందుబాటులోకి తీసుకున్న వస్తారని అన్నారు. ఈ కార్యాలయాన్ని ప్రస్తుతం యూత్ ట్రైనింగ్ సెంటర్లో నడుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రోబ్బా లోవరాజు, ఆదివాసి జేఏసీ జిల్లా కార్యదర్శి దుక్క సీతారాం, గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు ఆరిక చంద్రశేఖర్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పల్ల సురేష్ ,ఆప్కాస్ జిల్లా కార్యదర్శి మండల గిరిధర్ పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు శక్తి యాప్ వరం లాంటిది

**శక్తి యాప్ పై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలి**
**శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ సీతయ్య**






**మక్కువ, ఆగస్టు 26,( మేజర్ న్యూస్) :** మహిళల మాన, ప్రాణ భద్రతకు శక్తి యాప్ వరము లాంటిదని , శక్తి యాప్ పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ సీతయ్య తెలిపారు. మంగళవారం నాడు మండలంలో కోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శక్తి టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ సీతయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పోలీస్ శాఖ మహిళలు , బాలికల భద్రత కోసం ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ (శక్తి యాప్) రూపొందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శక్తి యాప్ పై అవగాహన పెంచుకొని మహిళలు , బాలికలు భద్రతను పెంపొందించుకోవాలని సూచించారు. అత్యవసర సమయాల్లో పోలీసు భద్రత పొందడానికి ఎస్ ఓ ఎస్ కాల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేసుకోవడం ద్వారా పోలీసుల నుండి భద్రత పొందవచ్చని ఆయన సూచించారు. ప్రతి విద్యార్థిని తమ స్మార్ట్ ఫోన్లో గూగుల్ ప్లే స్టోర్ ద్వారా ఎస్ఓఎస్ యాప్ను డౌన్లోడ్ చేసుకొని, తమ భద్రతను తమ సెల్ ఫోన్ ద్వారా పొందవచ్చని వారు సూచించారు. ఈ యాప్ ను ఉపయోగించుకొని అత్యవసర పరిస్థితుల్లో డౌన్లోడ్ చేసుకున్న ఎస్ ఓ ఎస్ ఆప్షన్ ఓపెన్ చేసిన కొన్ని నిమిషాల్లోనే సంఘటన స్థలంలో జరిగిన సన్నివేశాలు ఆడియో వీడియో రికార్డు ఆటోమేటిగ్గా సంబంధిత పోలీసులకు రికార్డు అవుతుందని తెలిపారు. అంతేకాక ఈ యాప్ ద్వారా సంఘటన జరిగే ప్రదేశం సంబంధించిన లొకేషన్ ఆటోమేటిక్గా పోలీసులకు చేరడం జరుగుతుందని వివరించారు. వచ్చిన సమాచారం మేరకు పోలీసులు అప్రమత్తమై ఆపదలో ఉన్న మహిళలను, బాలికలను సురక్షితంగా రక్షించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో శక్తి యాప్ పై ప్రతి మహిళ , ప్రతి బాలిక అవగాహన పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా కానిస్టేబుల్ సీతయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం కానిస్టేబుల్ కమలాకర్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# మిషన్ వాత్సల్యపై శిక్షణ కార్యక్రమం




**సీతానగరం ఆగస్టు 26 మేజర్ న్యూస్ :** బాలల పరిరక్షణ బాల్యవివాహాలు నిరోధించడానికి మిషన్ వాత్సల్య పనిచేస్తుందని ఎంపీడీవో ఎం ఎల్ ఎన్ ప్రసాద్ సూచించారు. మంగళవారం నాడు బలిచి పేట ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు సర్పంచులు. మహిళా పోలీసులు. ఐసిడిఎస్ సూపర్వైజర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించడం జరిగింది శిక్షణలో అంశాలు ఆయా పంచాయతీ గ్రామాల్లో గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పరిరక్షణ. బాల్యవివాహాల నిరోధకం. లైంగిక దాడులు. అత్యాచారాలు తదితర అకృత్యాల నుండి రక్షణ కవచల్ల కాపాడేందుకు మహిళ రక్షణ చట్టాలు ఉన్నాయని తెలుపుతూ ఆయా ప్రతినిధులు ఒక్కరు ఒక్క అంశాలపై శిక్షణ ఇచ్చారు బాలుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అలాగే మహిళా రక్షణకు ఫోక్స్ చట్టం పనిచేస్తుందని మహిళలపై లైంగిక దాడులు అత్యాచారాలు లైంగిక హింసకు గురి చేస్తే 109 నెంబర్ కు ఫోన్ చేసి రక్షణ రక్షణ పొందవచ్చని అందులో పట్టుబడ్డ వ్యక్తికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష పడుతుందని బాలల పరిరక్షణకు రూపొందించిన 101 ప్రకారం ఆదుకోవచ్చని ప్రతినిధులు సూచించారు గ్రామీణ ప్రాంతాల్లో నిరంతరం ఎదురయ్యే సైబర్ నేరాలు గృహహింస లైంగిక దాడులు లైంగిక వేధింపులు అత్యాచారాలు పని కలిపిస్తున్నామని చెప్పి అమాయక మహిళ ల అపహరణ అక్రమ రవాణా వంటి దృశ్యాలు బాధాకరమని వన్ స్టాప్ సెంటర్ కౌన్సిల్ పల్లవి రాజు గుర్తు చేశారు. ఈ మేరకు మహిళలు ఎదుర్కొనే సమస్యలపై మహిళా పోలీస్ కన్వీనర్ గా సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి విఆర్వో గ్రామ సమీక సభ్యులు సచివాలయ ఏఎన్ఎం లు. బాలల పరిరక్షణ సంస్థ సభ్యులు మహిళా యువజన సభ్యులు అంగనవాడి వర్కర్ కమిటీగా నిరంతర పర్యవేక్షణ చేయలేని సూచించారు అక్కడ వారి పరిధికి మించిన సమస్యలను మండల కమిటీకి నివేదించాలని తెలిపారు ప్రధానంగా బాల్యవివాహాల పైన దృష్టి సారించాలని బాల్య వివాహాలు కారణంగా జరిగే అనర్థాలను క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి అన్నారు బాల్యవివాహాలు ప్రోత్సహించిన చూసిన ఇరువైపులా పెద్దలను పురోహితులను సైతం బాధ్యులను చేస్తూ చట్టరీత్య చర్యలు ఉంటాయని లక్ష రూపాయలు అపరాధ రుసుములతో పాటు రెండేళ్ల జైలు శిక్షను అనుభవించవలసి వస్తుందని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కేకే వర్మ. మండల విద్యాశాఖ అధికారి సూర్యదేవుడు.అంగన్వాడి పిఓ కే రాజలక్ష్మి. అంగన్వాడి సూపర్వైజర్లు యు పూర్ణిమ. పద్మ. రేవతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అంట్లవార పాఠశాల పనితీరు ఎంఈఓ తనిఖీ



**తెర్లాం, ఆగస్టు 26 మేజర్ న్యూస్ :** మండలం లో నీ అంట్లవార పాఠశాల పనితీరుపైన మండల విద్యా శాఖాధికారి జె.త్రినాథ్ రావు మంగళ వారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ రికార్డుల నిర్వహణ విద్యార్థులు విద్యా నై పున్యత మరుగుదో డ్లు పాఠశాల ఆవరణలో ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉందా.లేదా అన్న వాటిపైన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్న భోజనాన్ని చూసి ఎం.డి.ఎం. నిర్వాహకులకు పలు రకాల సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఉపాధ్యులు ఆయా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పకృతిని కాపాడదాం, మట్టి వినాయకుడిని పూజిద్దాం...

### జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్



**విజయనగరం టౌన్ ఆగస్టు 26 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుడి ప్రతిమల పంపిణీ పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న మీడియా పాయింట్ వద్ద మట్టి వినాయకుని ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, పర్యావరణ పరిరక్షణతో పాటు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మాట్లాడుతూ, "రసాయనాలతో తయారు చేసిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల చెరువులు, నదులు కలుషితమవుతున్నాయి. ఇది జలచరాలకు, మానవాళికి కూడా ప్రమాదకరం. మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా మనం మన సంప్రదాయాలను పాటిస్తూనే, పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు" అని అన్నారు. అనంతరం ఆయన తన చేతుల మీదుగా జర్నలిస్టులకు, మట్టి వినాయకుడి విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా, కలెక్టర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ పాత్రను ప్రత్యేకంగా ప్రస్తావించారు. "సమాజంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ కేవలం జర్నలిస్టుల సంక్షేమం కోసమే కాకుండా, సమాజ శ్రేయస్సు కోసం కూడా అనేక మంచి కార్యక్రమాలను చేపడుతోంది. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుడి పంపిణీ వంటి కార్యక్రమాలు సమాజంలో అవగాహన కల్పించడానికి ఎంతగానో తోడ్పడతాయి. జర్నలిస్టులంతా కలిసికట్టుగా ఇలాంటి మంచి పనులను కొనసాగించాలని" ఆయన ఆకాంక్షించారు. యూనియన్ రాష్ట్ర నాయకులు శివ ప్రసాద్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుడి పంపిణీని ఏర్పాటు చేశామని తెలిపారు . ఈ కార్యక్రమానికి మీడియా ప్రతినిధులు, వివిధ సంస్థల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కలెక్టర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రశంసలు యూనియన్ సభ్యులకు మరింత ప్రోత్సాహాన్ని అందించాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఎలిశెట్టి సురేష్ కుమార్, పంచాది అప్పారావు, చిన్న మధ్యతరహా పత్రికల అధ్యక్షులు కే జే శర్మ, వేదుల సత్యనారాయణ, సుబ్బయ్య పంతులు, శెట్టి గోవిందరావు, భరత్, మంత్రి ప్రగడ రవికుమార్, ఆచారి, పట్నాయక్, రాజేష్ పట్నాయక్, సీరాపు శ్రీనివాసరావు, ఈనాడు శ్రీనివాసరావు, పద్మనాభం, అప్పారావు, క్యాంటీన్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# మాతృ భాష సజీవ సమాజ దర్పణం

### - ఉపకులపతి ప్రొఫెసర్ తంత్రవాహి శ్రీనివాసన్



**విజయనగరం టౌన్, ఆగస్టు 26, మేజర్ న్యూస్ :** భాష మాధ్యమం కాదు అని అది జాతి సంస్కృతి అని, తెలుగు భాష సజీవ సమాజ దర్పణం అని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఉపకుపలతి ప్రొఫెసర్ తంత్రవాహి శ్రీనివాసన్ పేర్కొన్నారు. 29న తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు భాషా పరిరక్షణ సమితి, కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహించిన ఉత్సవంలో పాల్గొని మాట్లాడుతూ మాతృమూర్తి, మాతృభూమి, మాతృభాషే మన అస్తిత్వం, ఘనమైన తెలుగుదనాన్ని రాబోయే తరాలకు ఘన చరిత్రగా మనం అందించాలంటే భాషను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ మాట్లాడుతూ మాతృభాష తల్లితో సమానం. తల్లిపాలకు ప్రత్యామ్నాయం లేనట్లుగానే... అమ్మ భాషకూ ప్రత్యామ్నాయం లేదని ,ఆత్మలను పలికించేదే అసల్కైన భాష- లేనప్పుడు అది కంఠశోష అని డాక్టర్ సి నారాయణరెడ్డి చెప్పిన మాటలు అక్షర సత్యాలని అన్నారు. ఈ సందర్భంగా నంది అవార్డు గ్రహీత దాసరి తిరుపతినాయుడు, డాక్టర్ జక్కు రామకృష్ణ, మానాప్రగడ సాహితి, డాక్టర్ సూర్యకాంతి, చివుకుల శ్రీలక్ష్మి, గురజాడ ఇందిర, సాలూరు సంతోషి తదితరులు తమ కవితలతో పద్యాలతో పాటలతో అందరినీ అలరించారు. కవి సమ్మేళనంలో పాల్గొన్నవారందరినీ ఉపకులపతి ప్రొఫెసర్ తంత్రవాహి శ్రీనివాసన్, సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్‌లు ఘనంగా సత్కరించారు. ముందుగా మేకా అనంతలక్ష్మి జ్యోతి ప్రజ్వలనం చేసి ఉత్సవాన్ని ప్రారంభించారు. విశ్వవిద్యాలయం పరిపాలనాధికారి డాక్టర్ ఎన్ వి ఎస్ సూర్యనారాయణ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ ఉత్సవంలో విశ్వవిద్యాలయం హ్యూమానిటీస్ విభాగం డీన్ ప్రొఫెసర్ శరత్ చంద్రబాబు, స్టూడెంట్స్ వెల్ఫేర్‌డీన్ డాక్టర్ బొంతు కోటయ్య, సమితి గౌరవ సలహాదారు ఎం సుభద్రాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పకృతిని కాపాడదాం, మట్టి వినాయకుడిని పూజిద్దాం...



**విజయనగరం టౌన్ ఆగస్టు 26 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుడి ప్రతిమల పంపిణీ. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న మీడియా పాయింట్ వద్ద మట్టి వినాయకుని ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, పర్యావరణ పరిరక్షణతో పాటు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మాట్లాడుతూ, "రసాయనాలతో తయారు చేసిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల చెరువులు, నదులు కలుషితమవుతున్నాయి.

ఇది జలచరాలకు, మానవాళికి కూడా ప్రమాదకరం. మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా మనం మన సంప్రదాయాలను పాటిస్తూనే, పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు" అని అన్నారు. అనంతరం ఆయన తన చేతుల మీదుగా జర్నలిస్టులకు, మట్టి వినాయకుడి విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా, కలెక్టర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ పాత్రను ప్రత్యేకంగా ప్రస్తావించారు. "సమాజంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ కేవలం జర్నలిస్టుల సంక్షేమం కోసమే కాకుండా, సమాజ శ్రేయస్సు కోసం కూడా అనేక మంచి కార్యక్రమాలను చేపడుతోంది. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుడి పంపిణీ వంటి కార్యక్రమాలు సమాజంలో అవగాహన కల్పించడానికి ఎంతగానో తోడ్పడతాయి. జర్నలిస్టులంతా కలిసికట్టుగా ఇలాంటి మంచి పనులను కొనసాగించాలని" ఆయన ఆకాంక్షించారు. యూనియన్ రాష్ట్ర నాయకులు శివ ప్రసాద్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుడి పంపిణీని ఏర్పాటు చేశామని తెలిపారు . ఈ కార్యక్రమానికి మీడియా ప్రతినిధులు, వివిధ సంస్థల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కలెక్టర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రశంసలు యూనియన్ సభ్యులకు మరింత ప్రోత్సాహాన్ని అందించాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఎలిశెట్టి సురేష్ కుమార్, పంచాది అప్పారావు, చిన్న మధ్యతరహా పత్రికల అధ్యక్షులు కే జే శర్మ, వేదుల సత్యనారాయణ, సుబ్బయ్య పంతులు, శెట్టి గోవిందరావు, భరత్, మంత్రి ప్రగడ రవికుమార్, ఆచారి, పట్నాయక్, రాజేష్ పట్నాయక్, సీరాపు శ్రీనివాసరావు, ఈనాడు శ్రీనివాసరావు, పద్మనాభం, అప్పారావు, క్యాంటీన్ రమణ తదితరులు పాల్గొన్నారు

## మెరుగైన వైద్య సేవలు అందించాలి.. పీహెచ్‌సి అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు




**లక్కవరపుకోట ఆగష్టు :** ఎల్ కోట మండల కేంద్రంలోని .ప్రభుత్వ ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రమునకు వివిధ గ్రామాల నుంచి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మండల ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం అభివృద్ధి సలహా మండలి చైర్మన్. ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు వైద్యులకు సూచించారు. మంగళవారం స్థానిక పిహెచ్సిలో జరిగిన అభివృద్ధి సలహా మండలి కమిటీ సమావేశమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ నూతన భవన నిర్మాణమునకు కావలసిన నిధులు ప్రభుత్వం నుంచి వచ్చే విధంగా కృషి చేయాలని, మరింత మెరుగైన ఆసుపత్రి గా అభివృద్ధి చెంది మెరుగైన వైద్య సౌకర్యం రోగులకు అందించేందుకు అభివృద్ధి నిధులు ప్రతి సంవత్సరం సుమారుగా రెండు లక్షల రూపాయలు అవసరం ఉంటుందని అన్నారు. ప్రభుత్వము వెంటనే స్పందించి నిధులు విడుదల చేయాలి అన్నారు. ఆసుపత్రి పరిసర ప్రాంతము పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండాలన్నారు.ఇంత వరకు ప్రభుత్వం విడుదల చేసిన అభివృద్ధి నిధులు పారిశుద్ధ్యం, స్టేషనరీ, ఎలక్ట్రికల్ ప్లంబింగ్ మరమ్మత్తులు, జిల్లా వైద్య ఆరోగ్య కేంద్రం నుంచి మందులు తెచ్చేందుకు ప్రయాణ ఖర్చులు, తదితర 11 అంశాలు పైఖర్చు చేసేందుకు తీర్మానం చేసి సుమారు రూ..43000/రూపాయలు ఖర్చు ఆమోదమునకు అభివృద్ధి కమిటీ తీర్మానం చేసినట్లు ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ అప్పారావు, వైద్యాధికారి బి అనిల్ కుమార్, వి ప్రవీణ్ కుమార్, ఏకే శ్రీనివాసరావు, ఎం పి హెచ్ ఈ ఓ ఎస్ రాజేంద్రప్రసాద్, సి హెచ్ ఓ వై రమణమ్మ, పీహెచ్ఎన్ రోజా రమణి, అభివృద్ధి కమిటీ సభ్యులు కొట్యాడ దేవి, ఎల్ కోట సర్పంచ్ కే పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి సంరక్షణే దేశ సేవ.. భగవంతుని సేవ

### కేంద్ర మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు



**శ్రీకాకుళం, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** ప్రకృతి సంరక్షణే దేశ సేవ, భగవంతుని సేవ అని కేంద్ర పౌర విమానాయశాఖ మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు అన్నారు. నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద మట్టి వినాయక ప్రతిమలను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, మట్టి గణేశ ప్రతిమల వినియోగమే కాలుష్యరహిత సమాజానికి మార్గమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ సహజ మట్టితోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని తెలిపారు. గత పదేళ్లుగా ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ద్వారా మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా అందిస్తున్నామని, ఈ సంవత్సరం పర్యావరణ శాఖ, క్రెడై సహకారంతో 30 వేలకుపైగా ప్రతిమలు, వ్రత పుస్తకాలు భక్తులకు పంపిణీ చేశామని వివరించారు. “మట్టి వినాయకున్ని పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం” అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని, నాగావళి, వంశధార వంటి జీవనదులను కాపాడుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వినాయకచవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మట్టి ప్రతిమలే శ్రేయస్కరమని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా నిమజ్జన సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, గుంపులుగా కాకుండా తక్కువ మందితో వేడుకలను పూర్తి చేయాలని భక్తులను కోరారు. ప్రతిసారీ మట్టి ప్రతిమలను అందిస్తున్న స్థానిక ఎమ్మెల్యే శంకర్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్ఞాన జ్యోతి ఫ్రెషర్స్ డే వేడుకలు..





**నరసన్నపేట, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని జ్ఞాన జ్యోతి జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ వేడుకలు ఒక ప్రైవేట్ కళ్యాణ మండపంలో మంగళవారం ఘనంగా జరిగాయి.ప్రిన్సిపాల్ వరుద ప్రవీణ, విశ్రాంతి ఇంటర్మీడియట్ ప్రాంతీయ అధికారి శాసనపురి రుక్మాంగద రావు, నేతింటి వెంకట రమణయ్య, మచ్చ నిరంజన్.. ఏవో వెలమల సత్యనారాయణ జ్ఞాన జ్యోతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.పేద మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యనందిస్తూ, జ్ఞాన జ్యోతి విద్యాసంస్థలు అండగా నిలుస్తున్నాయని విశ్రాంతి ఇంటర్మీడియట్ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి అన్నారు. గత 30 సంవత్సరాలుగా ఒకే మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో జ్ఞాన జ్యోతి జూనియర్ కళాశాల నడపబడుతుందని అనేకమంది స్టూడెంట్లు ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారన్నారు. కార్పొరేట్ కళాశాలకు దీటుగా ఐఐటి నీట్ మరియు ఎంసెట్లకు మొదటి ఏడాది నుండే ఇంటర్నల్ గా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరము విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి.

# బాల్య వివాహాలు సమాజానికి శాపం

### న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు



**గార, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** బాల్య వివాహాలు బాలికల జీవితాలను నాశనం చేస్తాయని, ఇది సమాజానికి శాపం లాంటిదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు గార మండలం, బందరువానుపేటలో మత్స్యకారుల కోసం నిర్వహించిన బాల్య వివాహాలు, చిన్న వయసులో గర్భధారణ వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బాల్య వివాహాల వల్ల బాలికలు అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటారని, ఇది వారి భవిష్యత్తును దెబ్బతీస్తుందని హరిబాబు తెలిపారు. చిన్న వయసులో గర్భధారణ జరిగితే తల్లి, పుట్టబోయే బిడ్డ ఇద్దరూ అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించి, ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించాలని సూచించారు. ఏదైనా న్యాయపరమైన సహాయం కావాలంటే 15100 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీపీవో కె. రమణ, ఏపీసీ ఎస్. శశిభూషణ్, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరీసా సేవలు మరువలేనిది...



**జలుమూరు, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** స్థానిక ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు మదర్ తెరిస్సా జయంతి ఉత్సవాలను ఘనముగా నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు మాధవరావు తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు మాట్లాడుతూ మదర్ తెరిస్సా చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఆమె గొప్పతనాన్ని, ఆమె సాధించిన సాంఘిక ప్రగతిని విద్యార్థులకు సంక్షిప్తంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 ఎం.వి.ఆర్.ఎస్ ప్రసాదరావు, ఉపాధ్యాయులు ప్రసాదరావు, రామారావు, సతీష్ కుమార్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా గొడుగులు మంచినీటి బాటిల్లు పంపిణీ



**సారవకోట, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** కిడిమి గ్రామం పాఠశాల లో చదువుకుంటున్న 21 మందివిద్యార్థులకు కిడిమి గ్రామ పంచాయతీ సర్పంచ్ రొక్కం చిరంజీవి ( దాసు) తన స్వంత ఖర్చులతో తీవ్రంగా కురుస్తున్న వర్షందృష్ట్యా మంగళవారం ఉచితంగా గొడుగులు మంచినీటి బాటిల్స్ పంపిణీ చేశారు ఈ పంపిణీ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చదువుల మాధవి ఉపాధ్యాయులు రావాడ యోగి ఉపాధ్యాయ సిబ్బంది పాఠశాల చైర్మన్ రొక్కం సంధ్య సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలో సిల్వర్ మెడల్.



**నరసన్నపేట, ఆగష్టు 26, మేజర్‌న్యూస్:** పశ్చిమగోదావరి ,తాడేపల్లిగూడెం, ప్రత్తిపాడు సరస్వతీ లో 21 నుండి 24 వతారీకు వరకు నిర్వహించిన ఆరువ రాష్ట్రస్థాయి పోటీలలో నరసన్నపేటకు చెందిన పాగోటి జోగారావు రాష్ట్రస్థాయి సిల్వర్ మెడల్ సాధించారు. హ్యాండ్ బ్యాలన్స్ విభాగ సాధనలో రజత పతకం సాధించారు. జోగారావు మాట్లాతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని భావిస్తూ వ్యాయమ సాధన చేస్తున్న తనకి ఇటీవలే నరసన్నపేట జూనియర్ కాలేజీ ఆవర్ణలో శ్రీ వివేకానంద ధ్యాన యోగ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా యోగసన పోటీల్లో మొదటి స్థానం పొంది శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి యోగ గురువులు చేతుల మీదుగా మొదటి బహుమతి తీసుకోవడం జరిగిందన్నారు. సంతోషం వ్యక్త పరుస్తూ అదే స్ఫూర్తితో కొందరు సభ్యులు సలహాలు మేరకు రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లి పతకం సాధించడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని నరసన్నపేట ఖ్యాతిని ఇనుమడింపచేయడం తన ఆశయమని జోగారావు అన్నారు. జోగారావును పలువురు అభినందించారు..

## ఉపాధ్యాయులు బీరువా వితరణ



**నందిగాం, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** పెద్ద తామరపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగాను మరియు ఉపాధ్యాయునిగాను విధులు నిర్వహించి ఇటీవల జరిగిన బదిలీలలో వేరువేరు ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన హెడ్మాస్టర్ కోటగున్నయ్య మరియు కుమారి పాఠశాలకు 6500 విలువచేసే బీరువాను వితరణగా ఇచ్చారు బీరువా తాళాలను క్రొత్తగా చేరిన ప్రధానోపాధ్యాయుని హైమావతికి సోమవారం అందజేశారు. ఇలాంటి కార్యక్రమం వల్ల తోటి ఉపాధ్యాయులలో సామాజిక స్పృహ కలుగుతుందని తద్వారా ఇతరులు కూడా ఇలాంటి సహాయాలు చేస్తే పాఠశాలలు బాగుపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో

## పెన్షన్ పంపిణీ నుంచి అంగన్వాడి సిబ్బందికి మినహాయింపు

### ఎండిఓ సీతారామస్వామి



**రావికమతం, ఆగస్టు 26 , మేజర్‌న్యూస్:** పెన్షన్ పంపిణీ నుంచి అంగన్వాడి సిబ్బందికి మినహాయింపు ఇవ్వామని ఎండిఓ ఎన్ సీతారామస్వామి మంగళవారం తెలిపారు. ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డైరెక్టర్ నుంచి అందిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. మండలంలో 12,050 లబ్ధిదారులకు ప్రతినెల 236 మంది సిబ్బందిచే పెన్షన్ పంపిణీ చేస్తున్నామని చెప్పారు వీరిలో 41 మంది అంగన్వాడి సిబ్బంది అయినందున వీరి స్థానంలో ఇతర శాఖలకు చెందిన ప్రభుత్వ సిబ్బందిని నియమించేందుకు కసరత్తు ప్రారంభించామని ఆయన వివరించారు.. ఈనెల 30 నాటికి మండలంలో 356 క్లస్టర్ లో పెన్షన్ పంపిణీ చేసే సిబ్బందిని నియమిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## వినాయకుడు మట్టి విగ్రహాలు పంపిణీ



**పాయకరావుపేట, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట మంగవరం రోడ్డు జంక్షన్ వద్ద ఉన్న లక్ష్మీ గణపతి స్వామి ఆలయం వద్ద జూ రెడ్డి పరదేశరావు( అమ్మ తల్లి) కుమారులు జూ రెడ్డి చిరంజీవి సహకారంతో జగతా శ్రీనివాస్ మరియు చిక్కాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినాయకుని మట్టి విగ్రహాలు,పూజా విధానం పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కట్టా వీరబాబు,వామాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జీఎంఆర్ అధినేతతో స్పీకర్ అయ్యన్న భేటీ



**నర్సీపట్నం, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఢిల్లీలో జీఎంఆర్ అధినేత తో వారి నివాసంలో జీఎంఆర్ కన్స్ట్రక్షన్ అధినేత ను కలిశారు. ఈ సందర్భంగా భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నర్సీపట్నంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ట్యాంక్‌బండ్ నిర్మాణం గురించి విపులంగా చర్చించి, ఆ నిర్మాణ పనులు మరింత సమర్థవంతంగా జరిగే విధంగా జీఎంఆర్ సూచనలు, సలహాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పాల్గొన్నారు.

## శివం శైవం సినిమా పోస్టర్‌ను విడుదల



**రావికమతం, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** శివం శైవం బిగ్ సినిమా పోస్టర్ ను మంగళవారం తెలంగాణ ఫిలిం ఛాంబర్ డైరెక్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీర శంకర్ హైదరాబాద్ శ్రీనగర్ లో తన కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సినిమా దర్శకుడు రావికమతం మండలం గర్నికం గ్రామానికి చెందిన కేశం శెట్టి సాయి శ్రీనివాస్ . సినిమాలపై మక్కువ గత కొంతకాలంగా హైదరాబాదులో ఉంటూ దర్శక విభాగంలో పనిచేస్తూ మణికర్ణిక, అమృత, సారీ సిస్టర్ వంటి షార్ట్ ఫిలిం లకు డైరెక్ట్ చేశారు. 2024 సంవత్సరంలో జయమ్మ పంచాయితీ హీరో దినేష్ కుమార్ తోపాటు అన్న హీరోయిన్ లుగా నటిస్తున్న ఈ చిత్రం ముహూర్తపు షాట్ ను గర్నికం గ్రామ బాల చెంచమ్మ తల్లి ఆలయం లో తీశారు. షూటింగ్ తో పాటు ఇతర పనులు పూర్తయి విడుదలకు సిద్ధమైందని కేసంశెట్టి సాయి శ్రీనివాస్ తెలిపారు.

## కొత్తకోటలో మండల పరిషత్ స్థల ఆక్రమణలు గుర్తింపు

**రావికమతం, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** మండలంలో కొత్తకోటలో మండల పరిషత్ కు చెందిన స్థల ఆక్రమణలు గుర్తించేందుకు మంగళవారం ఎండిఓ ఎన్. సీతారామస్వామి ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు సర్వేనెంబర్ 140 లో మండల పరిషత్ కు 2 ఎకరాల 17 సెంట్లు భూమి ఉందని ఇందులో ఎక్కువ శాతం ఆక్రమణకు గురైన గ్రామానికి చెందిన ఎంపీటీసీ పూడి దేవా జిల్లా కలెక్టర్కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎండిఓ సీతారామస్వామి సచివాలయ సర్వేయర్, పంచాయతీ కార్యదర్శి, విఆర్వో లు ఆక్రమణలు గుర్తించేందుకు సర్వే చేపట్టారు. ఈ స్థలంలో ఆక్రమణలు సంబంధించి పూర్తి నివేదిక రెండు రోజుల్లో అందజేస్తామని సచివాలయ సర్వేయర్ తెలిపారు.

## కలెక్టరేట్లో మట్టి గణపతుల పంపిణీ



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టరేట్లో వినాయక చవితి పండుగ పురస్కరించుకుని మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి అధికారులు, ఉద్యోగులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను కాలుష్య నియంత్రణ మండలి ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఈ.ఈ పి.వి. ముకుందరావు వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## సాయి కృష్ణ ఆధ్వర్యంలో 6000 మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ



**మునగపాక, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** మండలం కేంద్రమైన, మునగపాక గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగానిర్వహించారు,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్,నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. సుమారు 6000 మట్టి వినాయక విగ్రహాలను పాఠశాలలు, గ్రామాలు మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కర్రి సాయి కృష్ణ మాట్లాడుతూమట్టి గణపతులను ఉపయోగించడం వలన పర్యావరణం రక్షణ పొందుతుంది,ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ప్లాస్టిక్ వినాయక విగ్రహాలు ప్రకృతికి హానికరం కావున వాటిని ఉపయోగించకూడదు. పర్యావరణహితంగా మట్టి గణపతులను పూజించడం మన బాధ్యత,చిన్న పిల్లల్లోనూ పర్యావరణ అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అనే సాయి కృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ,ఉల్లింగల గోవింద, మల్ల వరాహ నర్సింగరావు, మల్ల శేషు, బుజ్జి, జగన్నాథరావు, గంగాజీ, నాగేశ్వరరావు, సూరిశెట్టి అప్పలనాయుడు, ఆడారి లక్ష్మణరావు, కట్టుమూరి చిత్రేశ్వరరావు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## రామ్‌కి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ




**పరవాడ, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణాంధ్ర, పర్యావరణ పరిరక్షణలో భాగంగా రామ్ కీ ఫౌండేషన్ విశాఖ ఫార్మాసిటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో మంగళవారం విశాఖ ఫార్మసిటీ ఆవరణలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ప్రాంగణంలో మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విశాఖ ఫార్మాసిటీ డీజీఎం గిరిధర్ బక్షి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా ప్లాస్టపారిస్ చేసిన గణపతి విగ్రహాలను చెరువులు, నీటి కుంటలు, సముద్రంలో కలపటం వలన నీటి కాలుష్యం అవడమే కాకుండా ఇది మానవ ఆరోగ్యం పై ప్రభావాన్ని చూపుతుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతతో మట్టి విగ్రహాలతో పూజించి నిమజ్జనం చేసినప్పుడు మట్టి విగ్రహాలు పర్యావరణం పై ఎలాంటి చెడు ప్రభావం చూపవన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామ్ కీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డాక్టర్ కే శ్రీకాంత్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు పర్యావరణ పరిరక్షణ నిపుణులు వీటిపై అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికే ప్రజల్లో కొంత మార్పు వచ్చిందని భవిష్యత్తులో అందరూ మట్టి విగ్రహాలను మాత్రమే పూజించే స్థాయికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో రామ్ కీ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి ఉమెన్ కోఆర్డినేటర్ రాజేశ్వరి, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక భూముల రాద్ధాంతానికి తెదేపా నేతే కారణం..

**స్థలం కొనుగోలుదారు కోరాడ శ్రీనివాస్ ఆరోపణ**

**స్మశాన వాటిక భూములను పరిశీలించిన పలాస తహసిల్దార్**



**పలాస, ఆగష్టు 26, మేజర్‌న్యూస్:** స్మశాన వాటిక భూముల రాద్ధాంతానికి స్థానిక ఓ తెదేపా నేత కారణమని, స్థలం కొనుగోలుదారు కోరాడ శ్రీనివాస్ ఆరోపించారు.పలాస మండలం కంబిరిగాం గ్రామం చౌదరి కుటుంబానికి చెందిన సర్వే నెం 33/1లో వివాదాస్పదంగా మారిన శ్మశాన భూములు వ్యవహారంపై పలస తహసిల్దార్ టి.కళ్యాణ చక్రవర్తి,సర్వేయర్ గిరి,ఆర్ ప్రసాద్ శ్మశాన వాటిక స్థలంను మంగళవారం పరిశీలించారు.తొలిగించిన సమాధులు ప్రాంతం,శ్మశాన వాటికలో ఏర్పాటు చేసిన బోర్డులు నేలకొరిగిన తీరును పరిశీలించారు. అనంతరం స్థలం కొనుగోలు చేసిన వ్యాపారి కోరాడ శ్రీనివాస్ కు తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి పిలిపించి విచారణ చేపట్టారు.చౌదరి కుటుంబీకుల వద్ద నుంచి శ్మశాన వాటిక భూములు కొనుగోలు వ్యవహారంపై పలు మార్లు జరిగిన వివాదాలపై ఆరా తీశారు.అంతే కాకుండా ఎంత స్థలానికి నాలా టాక్స్ చెల్లించారు.తదితర వివరాలను తమకు అందించాలని తహసిల్దార్ ఆదేశించారు.ఇదిలా ఉండగా చౌదరి కుటుంబీకుల నుంచి స్థలం కొనుగోలు చేసిన కోరాడ శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ తాము చౌదరి కుటుంబీకుల నుంచి ఈ స్థలం కొనుగోలు చేసి అభివృద్ధి చేసుకుంటున్న తరుణంలో ఈ స్థలంపై కాశీబుగ్గకు చెందిన టిడిపి నేత పెంట ఉదయ్ శంకర్ కొంత మందికి రెచ్చగొట్టి ఈ స్థలంపై లేని పోని వివాదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. గతంలో పెంట ఉదయ్ శంకర్ తమకు ఉన్న వివాదాలను దృష్టిలో పెట్టుకొని లేనిపోని వ్యక్తులను కూడబెట్టి ఈ స్థలంపై వివాదాలు సృష్టిస్తున్నారని,గతంలో కూడా శ్మశాన వాటికలో శిలా ఫలకాలు కూడా తామే ధ్వంసం చేసినట్లు సృష్టించి తమకు పోలీస్ స్టేషను కు లాగిన సంఘటనలు ఉన్నాయన్నారు.చౌదరి కుటుంబీకులు సమ్మతితో ఈ స్థలం కొనుగోలు చేసి అన్ని హక్కులు పొందినప్పటికీ తమపై లేనిపోని ఆరోపణలు చేసి తమ ప్రతిష్టను దెబ్బతీసేందుకు అధికార పార్టీలో ఉన్న పెంట ఉదయశంకర్ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం సరికాదని,ఇదే పరిస్థితి కొనసాగితే తాము ఉదయ్ శంకర్ బాగోతాలు కూడా బయటపెడతామని హెచ్చరించారు.

## వేద గణితంలో విజ్ఞాన భారతి విద్యార్థుల ప్రతిభ...




**నరసన్నపేట, ఆగష్టు 26, మేజర్‌న్యూస్:** భారతీయ విద్యా కేంద్రం వారి విజ్ఞాన భారతి నరసన్నపేట పాఠశాల విద్యార్థులు వేద గణితం పోటీలలో సమితి (6 జిల్లాలు)స్థాయిలో ద్వితీయ స్థానాన్ని పొందారు. విశాఖపట్నంలో నిర్వహించిన ఈ పోటీలో పాల్గొని ఆరు జిల్లాల విద్యార్థులతో పోటీపడి ద్వితీయ స్థానాన్ని సాధించిన పొట్నూరు నవనీత్ సత్యసాయి, డొంకన లికిత్ చంద్ర, ముంగురు హర్షిత్ సుబ్రమణ్యం లను భారతీయ విద్యా కేంద్రం కార్యదర్శి వి. రామ సత్యనారాయణ, కోశాధికారి వై .శ్రీధర్ డైరెక్టర్ బి. లక్ష్మీనారాయణ సమితి సెక్షనికి ప్రముఖ, సహ ప్రముఖ బి. నారాయణరావు , డి .రాజశేఖర్, ప్రబంధ కారినికమిటీ అధ్యక్షులు నానాజీ గాడ్డే, పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సురేష్ కుమార్, ప్రధాన ఆచార్య దిల్లేశ్వరరావు, సైన్సనిక్ ప్రముఖ అనిల్, వేద గణిత ఉపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయులు శ్రీదేవి, హేమకుమారి ,అరుణ ,అనురాధ,సూర్యనారాయణ ,అంజలి, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు అభినందించారు.

## మట్టి వినాయకుని విగ్రహాలు ఉచితంగా పంపిణీ



**సారవకోట, ఆగష్టు 26, మేజర్‌న్యూస్:** సారవకోట మండల కేంద్రంలో శ్రీ కీర్తన బంగారము లోన్స్ సంస్థ యాజమాన్యంవారు ఆధ్వర్యంలో మంగళవారం ఉచితంగా మట్టితో తయారుచేసిన వినాయకుని విగ్రహాలు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించగా అనేకమంది ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు

## అవినీతి లేని రేషన్ పంపిణీ

# కూటమి ప్రభుత్వ ధ్యేయం...



**నరసన్నపేట, ఆగష్టు 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం, సత్యవరం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ మంగళవారం నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పౌరసరఫరాశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఆధ్వర్యంలో అవినీతి లేని రేషన్ పంపిణీకు చారిత్రాత్మకమైన నిర్ణయంతో స్మార్ట్ రేషన్ కార్డు వ్యవస్థను తీసుకొచ్చి, క్యూఆర్ కోడ్ సిస్టంతో పారదర్శక రేషన్ పంపిణీకి కూటమి ప్రభుత్వం అడుగులు వేయడం హర్షించదగ్గ పరిణయమని కూటమి నాయకులన్నారు. శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి ఆదేశాలుతో సత్యవరం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ నిర్వహిస్తున్నామని అన్నారు .రేషన్ విధానంలో మార్పు చేపట్టి ప్రజలకు నిత్యఅవసర సరుకులు సకాలంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందజేయాలి ఉద్దేశ్యంతో చేపట్టిన నూతన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలకు పంపిణి చేయడం ఓటమి ప్రభుత్వం పారదర్శక పాలనకు నిదర్శనమని నాయకులు అన్నారు.ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కళింగ కార్పొరేషన్ చైర్మన్ రొనంకి కృష్ణం నాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు కింజరాపు రామారావు , తెలుగు యువత సభ్యులు రావాడ గణపతి, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ, రెవెన్యూ సిబ్బంది గ్రామ నాయకులు,మావూదూరు జగదీశ్ బాబు , మెండ నరసింహులు , చీపురు జగదీశ్, బెందధాలం రామకృష్ణ,గున్న కామేష్ , కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మట్టి వినాయక విగ్రహాలు...



**నరసన్నపేట, ఆగష్టు 26, మేజర్‌న్యూస్:** ప్లాటినం 22 గుడ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఉచిత వినాయక ప్రతిమల పంపిణీ స్థానిక నరసన్నపేట సీఎంఆర్ జంక్షన్ దగ్గర ప్లాటినం 22 గుడ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఉచిత వినాయక ప్రతిమలు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 500 వినాయక ప్రతిమలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్లాటినం 22 గుడ్ ఫ్రెండ్స్ ప్రెసిడెంట్ సింగూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణ కాలుష్య రహిత మట్టి వినాయకుడిని ప్రతి సంవత్సరము అందజేయడం జరుగుతుందని, ప్లాటినం 22 ఫ్రెండ్స్ తరపున పలు సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని,రానున్న రోజుల్లో ఇంకా ప్రతిష్ఠాత్మకమైన సేవా కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడిని పూజించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ తంగుడు విజయ్ కుమార్, సెక్రటరీ వారణాసి బుజ్జి, ట్రెజరర్ నూలి సురేష్ కుమార్,22 గుడ్ ఫ్రెండ్స్ అందరూ పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**సారవకోట, ఆగష్టు 26, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం లో స్మార్ట్ రేషన్ కార్డులు ఉచితంగా పంపిణీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి చేతులు మీదుగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది కుమ్మరిగుంట గ్రామంలో ఎంపీపీ కోరినాడు చేతులమీదుగా ఇదే కార్యక్రమాన్ని నిర్వహించారు కొత్త రేషన్ కార్డులు 620 మంజూరైనట్లు తహసిల్దార్ కే విజయలక్ష్మి తెలియజేశారు వీటితో కలిపి ఈ మండలానికి 15,892 స్మార్ట్ రేషన్ కార్డులు మొదటి విడతగా మంజూరైనట్లు తహసిల్దార్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో త హసిల్దార్ కే విజయలక్ష్మి స్థానిక వీఆర్వోలు పాల్గొన్నారు.

## నిద్రమాత్రలు మింగి వ్యక్తి మృతి

**కోటబొమ్మాళి, ఆగష్టు 26, మేజర్‌న్యూస్:** మండలంలోగల బంజీరుపేట గ్రామానికి చెందిన సిమ్మ సింహాచలం (59) నిద్రమాత్రలు మింగి మంగళవారం మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే మృతుడు సింహాచలం ఈనెల 22వ తేదీన నిద్ర మాత్రలు మింగటం గుర్తించిన భార్య సిమ్మ వరలక్ష్మి వెంటనే స్థానిక 108లో టెక్కలి జిల్లా ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించగా అక్కడ వైద్యులు సూచనల మేరకు శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడని భార్య వరలక్ష్మి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు స్థానిక ఎస్ఐ వి, సత్యన్నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పలు ప్రాంతాలను మున్సిపాలిటీ పరిధి నుండి పంచాయతీ పరిధికి చేర్చాలి

### : 23వ వార్డ్ కౌన్సిలర్ ధర్నా

**అచ్చుతాపురం, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి మున్సిపాలిటీలో గల 22వ, 23వ వార్డులు అభివృద్ధికి సంబంధించి నిర్లక్ష్యానికి లోనవుతున్నట్లు గుర్తించిన 23వ వార్డ్ కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ మున్సిపాలిటీ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. వారిద్వారా, మున్సిపాలిటీ పరిధిలోని కొక్కిరపల్లి, అగ్రహారం, వెంకటాపురం, నవాబుపేట, చిన్న గొల్లలపాలెం ప్రాంతాలు ఏ విధమైన అభివృద్ధి పనులు, ఆహార పథకాలు, ఉపాధి హామీలను పొందలేక, వలసలు జరుగుతున్నందున, ఈ ప్రాంతాలను మున్సిపాలిటీ పరిధి నుండి తొలగించి యధావిధిగా పంచాయతీ పరిధిలో చేర్చాలని కోరారు. ధర్నాకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు సంఘీభావం వ్యక్తం చేశారు. అలాగే, ఎలమంచిలి టౌన్ అధ్యక్షులు గొర్ల నానాజీ, మున్సిపాలిటీ మాజీ వైస్



చైర్మన్ కోటార్ సాంబ, క్లస్టర్ బొడ్డపు రమణ, క్లస్టర్ కర్ణం రవికుమార్, టౌన్ జనసేన అధ్యక్షులు బొడ్డపు శ్రీను, ఉపాధ్యక్షులు దంట్ల వెంకటస్వామి, యువత అధ్యక్షులు నమ్మి రమణ, ఒకటో వార్డు అధ్యక్షులు ఎల్లప్ప శ్రీను, 18వ వార్డు అధ్యక్షులు సురకాసుల రమణ, 23వ వార్డు అధ్యక్షులు మజ్జి వీరబాబు మరియు టౌన్ ఐటిడీపి ఇంచార్జ్ పెయ్యల రామకృష్ణ పాల్గొన్నారు.

# జోరువానలో జి.కోడూరు దళిత రైతుల నిరసన

### : క్వారీని మూసివేయ్యాలని 35 రోజులుగా నిరాహార దీక్ష

**నర్సీపట్నం, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:**

నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద మాకవరపాలెం మండలం జి. కోడూరులో దళిత రైతులు 35 రోజులుగా నిరాహార దీక్ష చేపడుతూ, సర్వే నెం. 332 లో ఉన్న క్వారీ రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మంగళవారం జోరు వానలో తడుస్తూ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. క్వారీ కారణంగా తమ భూములు నాశనమై, జీవనాధారం కోల్పోతున్నామని రైతులు ఆవేదన



వ్యక్తం చేశారు.నర్సీపట్నం నడిబొడ్డున 35 రోజులుగా నిరసన కొనసాగుతున్నప్పటికీ, ప్రభుత్వం లేదా స్థానిక ఎమ్మెల్యే,శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం దురదృష్టకరమని రైతులు పేర్కొన్నారు. క్వారీ అనుమతులను తక్షణం రద్దు చేయాలని కోరుతూ, లేనిపక్షంలో నర్సీపట్నంలో తీవ్ర ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఈరెళ్ళ చిరంజీవి,ఏఐ బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి బొట్టా నాగరాజు,అప్పారావు, లోవరాజు,చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఫ్లెక్సీలకు అడ్డంగా - కూటమి ఫ్లెక్సీలు

**అచ్చుతాపురం, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** మల్లవరం గ్రామంలో వైసిపి నాయకుల ఫ్లెక్సీలు అమర్చిన వెంటనే, అవి అడ్డుగా కూటమి నాయకుల ఫ్లెక్సీలు కూడా కనిపించాయి. ఈ సందర్భంపై వైసిపి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులు ఐదు సంవత్సరాలకు ఒకసారి రాజకీయ పరిస్థితులు మారుతుంటాయని, ఎటువంటి గొడవలు జరగకుండా చూడాలని ఆశిస్తున్నారు. కొత్త ఫ్లెక్సీల సమూహాల మధ్య చిన్న చర్చలు వినిపించినప్పటికీ, స్థానికులు పరిస్థితి శాంతియుతంగా కొనసాగాలని కోరుతున్నారు. రాజకీయ విశ్లేషకులు, "మల్లవరం వంటి ప్రాంతాల్లో ఈ పరిస్థితి రెండు పక్షాలకూ ప్రజల దృష్టిని ఆకర్షిస్తుంది" అని అభిప్రాయం వ్యక్తం చేశారు.



## ఫార్మా అపిటోరియా ఆధ్వర్యంలో వినాయక విగ్రహాల పంపిణీ

**పరవాడ, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహాయంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశామని అపిటోరియా ఫార్మా యూనిట్ 6 ప్లాంట్ హెడ్ కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు .మంగళవారం ప్లాంట్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్లాంట్ హెడ్ కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా పర్యావరణ రక్షణకు తమ వంతు సహాయంగా వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేయాలని నిర్ణయించుకున్నామని దీని ప్రకారం వినాయక విగ్రహాల పంపిణీ చేపట్టామని అన్నారు. ప్రజలందరూ వినాయక చవితి సరదాగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్ అడ్మిన్ వెంకట రామకృష్ణ, హెచ్ ఆర్ హెడ్ రఘువర్మ, ఉద్యోగులు ,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## విశాఖ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



**అచ్చుతాపురం, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** పర్యావరణహితంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవడానికి విశాఖ పబ్లిక్ స్కూల్, కరస్పాండెంట్ గండి బోయిన అప్పలరాజు ఆధ్వర్యంలో 1000 మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమంలో గండి బోయిన అప్పలరాజు మాట్లాడుతూ, "ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వలన నీటిలో కాలుష్యం పెరుగుతుంది. మనం మట్టి వినాయకాలను ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడాలి. ఇలాంటి చర్యలు సమాజంలో చైతన్యాన్ని తీసుకువస్తాయి మరియు పిల్లల్లోనూ సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయి" అని చెప్పారు. కార్యక్రమంలో కొండకర్ల మాజీ సర్పంచ్ దుంగ రమణ, మాస్టర్ ప్రగడ నాగేశ్వరరావు, పట్నాల భీమేశ్వరరావు, నీలం రమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి బొమ్మలతో పర్యావరణ పరిరక్షణ

### : ఎంఈఓ సిహెచ్ ఉమ



**దేవరాపల్లి, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** మట్టి బొమ్మలతో పూజిస్తే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని మండల విద్యాశాఖాధికారి, దేవరాపల్లి హైస్కూల్ హెచ్‌ఎం సిహెచ్ ఉమా అన్నారు. దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ టీచర్ వై. సముద్రం ( సాగర్) ఆధ్వర్యంలో విద్యార్థులు మట్టి బొమ్మను తయారుచేసి ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాలంటే పిఓపి బొమ్మలకు బదులు మట్టి బొమ్మలనే వాడాలన్నారు. మట్టి బొమ్మలే ముద్దని సూచించారు.

మట్టి తో వినాయక ప్రతిమలు చేస్తున్న విద్యార్థులు : మండలంలోని




తెనుగుపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు మట్టితో వినాయక ప్రతిమలను తయారు చేస్తున్నారు. ఏపీ గ్రీన్ కార్ప్స్ కార్యక్రమంలో మట్టి గణపతి పూజిద్దాం... పర్యావరణాన్ని కాపాడుదాం అనే సంకల్పంతో మట్టితోను, మైదాపిండితోనూ ప్రతిమలను తయారు చేసి పాఠశాల ఉపాధ్యాయులకు తోటి విద్యార్థులు అందించారు. పిల్లల తయారు చేసే ప్రతిమలు చూపర్లను ఆకట్టుకున్నయని స్థానిక హెచ్‌ఎం డి ఎస్ ఎస్ వి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయుడు పెద్దాడ వెంకటరమణ, మాధవరావు, మహేశ్వరరావు, త్రినాధ్, కొండమ్మ, సోములమ్మ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# వదిలిన వర్షం - కదలని నీరు...



**నరసన్నపేట, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని మారుతినగర్ శివారు లక్ష్మీనగర్ 1వ వీధి సుమారు 40 కుటుంబాల వారు ఇంటిలోనుండి బయటకు వచ్చేందుకు అవకాశం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగళవారం కురిసిన భారీ వర్షాలకు వీధిలో వర్షపు నీరు నిలిచి ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు తెలియజేశారు. డ్రైనేజ్ ఆక్రమణల వల్ల వర్షపు, నీరు వెళ్లేందుకు అవకాశం లేకపోవడంతో వీధిలో నీరు నిలిచి కనీస అవసరాలకు కూడా ఇంట్లో నుండి బయటకు వచ్చే పరిస్థితి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మురుగునీరు, వర్షం నీరు ప్రవహించే కాలువలు ఆక్రమణలపై అధికారులు ప్రజాప్రతినిధులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం వల్ల నేడు ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు అన్నారు. సాయంత్రం ఆరు గంటల టైంలో కూడా ఐదు అడుగులు ఎత్తువరకు వీధిలో నీరు నిలిచి ఉందని, చిన్నపిల్లలతో ఉన్న మా కుటుంబాలు కనీస అవసరాలకు వెళ్లేందుకు అవకాశం లేదని ఈ పరిస్థితులను ప్రజా ప్రతినిధులకు అధికారులకు తెలియజేయడం జరిగిందని వారన్నారు. వీధివాసులందరూ కలిసి ఎమ్మెల్యే అని కూడా కలవడం జరిగిందని అయినా సమస్య పరిష్కారం కాలేదు అన్నారు. నరసన్నపేట మేజర్ పంచాయితీ సర్పంచ్, ఈవో, వార్డు మెంబర్ కు సహితం సమస్యను వివరించామని ఇంతవరకు ఎటువంటి పరిష్కారము లభించలేదని వారు తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు తమ సమస్యను గుర్తించి పరిష్కరించేందుకు సహకరించగలరని విజ్ఞప్తి చేశారు..

# పక్కదారి పడుతున్న యూరియా

**- ఎల్ ఎన్ పేట ప్రైవేట్ దుకాణం వద్ద క్యూలో ఉన్న రైతులు**

**- ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు**

**- అధిక రేట్లకు ఎరువులు అమ్మకాలు చేపడుతున్న ప్రైవేటు దుకాణదారులు**




**ఎల్ ఎన్ పేట, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** మండలంలోని వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతు సేవా కేంద్రాల్లో యూరియా కొరత ఉండడంతో ఎల్ ఎన్ పేట జంక్షన్ లో ప్రైవేటు ఎరువుల దుకాణాల వద్ద మంగళవారం ఉదయం 7 గంటల నుండి ప్రైవేట్ దుకాణాలు వద్ద ఎరువులు కొనుక్కోవాల్సి వచ్చిందని రైతులు ఆందోళన చెందారు. రైతు సేవా కేంద్రాల వద్ద అందుబాటులో ఉండవలసిన యూరియా పక్కదోవ పడుతుందని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. కారణంగా రైతు సేవా కేంద్రాల వద్ద ఇటీవల రైతులు తీవ్ర ఆందోళన చేయడం జరిగింది. ఈ విషయమై స్థానిక వ్యవసాయ అధికారికి పలువురు ప్రజాప్రతినిధులు,విలేకరులు వివరణ కోరగా ఎల్ ఎన్ పేట మండలంలో ఉన్న రైతులందరికీ సరిపడా ఎరువులు అందజేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు కానీ ఏ ఒక్క రైతులకు సరిపడా ఎరువులు అందలేదని పలువురు రైతులు వాపోతున్నారు. రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం ప్రకటనలు వేస్తుంది కానీ సరిపడ ఎరువులు సరఫరా చేయడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతే దేశానికి వెన్నెముక రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం రైతు అభివృద్ధి కోసం రకరకాల పథకాలు ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వాలు ప్రకటనలకే పరిమితం అవుతోందని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులు దిక్కు తోచని స్థితిలో అధికారుల వద్దకు వెళ్లి అడుగగా ఇదిగో వస్తుంది అదిగో వస్తుందని అధికారులు సమయం దాటవేస్తున్నారు తప్ప సక్రమంగా సరఫరా చేయడం లేదని యూరియాని పక్కదోవ పట్టిస్తున్నారని, బ్లాక్ లో అమ్ముకుంటున్నారని రైతులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతుల కష్టాలు కనీసం పట్టించుకోవడం లేదు. రైతులు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామనే ఆలోచన కూడా లేదు. అధికారులు, ప్రైవేట్ ఎరువుల దుకాణాల యజమానులు కుమ్మక్కై రైతు సేవా కేంద్రాల నుంచి యూరియాను పక్కదోవ పట్టించి అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి.

# సత్రంలో వైభవంగా శ్రీకృష్ణుని శోభాయాత్ర



**సారవకోట, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** మండలం సత్రం గ్రామంలో శ్రీకృష్ణుని శోభాయాత్ర అట్టహాసంగా జరిగింది. ఆధ్యాత్మికవేత్త భగవద్గీత ప్రచార గుండ జనార్ధన్రావు దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కోలాటం, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో శోభాయాత్ర జరిగింది. సత్రము పంచాయతీలో గల పలు గ్రామాల్లో ఈ శోభాయాత్రను జరిపించారు. శ్రీకృష్ణాష్టమి వేడుకలు ముగింపు రోజున అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై శోభాయాత్రలో పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులతో ఎక్కడినుంచైనా రేషన్



**మెలియాపుట్టి, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** స్మార్ట్ రేషన్ కార్డులతో ఎక్కడి నుంచైనా రేషన్ తీసుకునే వీలుంటుందని టిడిపి నాయకులు మజ్జి పోలి నాయుడు అన్నారు. మంగళవారం మెలియాపుట్టి మండలంలోని చాపర గ్రామంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ....రాష్ట్రంలో ఇతర ప్రాంతాలకు వలసలు, పనులపై ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు ఎక్కడినుంచైనా రేషన్ తీసుకో వచ్చుని, క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా కుటుంబ సభ్యుల వివరాలతో సహా సరకుల వివరాలు క్షణాల్లో తెలుసుకోవచ్చు అన్నారు.ప్రభుత్వం అందిస్తోన్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ పడాల శ్రీను, గేదెల నాగభూషణం, మనోజ్, తిరుపతిరావు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన వినాయక చవితి సందడి

**- జనాలతో కిక్కిరిసిన మార్కెట్**



**హిరమండలం, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** హిందువుల ప్రథమ పండగ వినాయక చవితి సందర్భంగా మంగళవారం హిరమండలం మార్కెట్‌లో సందడి నెలకొంది. బుధవారం నిర్వహించే గణపతి పూజకు అవసరమైన పూజా సామగ్రి కొనుగోలుకు పట్టణంలోని ప్రధాన మార్కెట్ కొనుగోలుదారులతో కిటకిటలాడింది.

# చట్టరిత్యా బాల్య వివాహాలు నేరం



**కోటబొమ్మాళి, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** బాల్య వివాహాలు చట్టరిత్యా నేరమని స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ఇన్‌చార్జీ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. వాణి అన్నారు. అమె మంగళవారం స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఆడ పిల్లకు 18, మగ పిల్లలకు 21 సంవత్సరాలు పూర్తి కాకుండా వివాహం చేసినట్లయితే 2 సంవత్సరాలు జైలు శిక్ష మరియు జరిమానాలు ఉన్నాయని అమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజరు పద్మావతి , న్యాయవాధుల సంఘంఅద్యక్షులు లఖినేని శ్రీనివాసులు, సినీయర్ న్యాయవాదులు పి. అర్జుణరావు, పి. వాసుదేవరావు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం

## స్టాక్ నిల్వలు పరిశీలించిన సర్కిల్ ఇన్స్ పెక్టర్ వినోద్ బాబు



**చింతపల్లి, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు, యూరియా లను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసు కుంటామని స్థానిక సర్కిల్ ఇన్స్ పెక్టర్ ఎం. వినోద్ బాబు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఎరువులు, పురుగు మందులు, యూరియా దుకాణాలు, గోదాములను స్థానిక రెవిన్యూ అధికారి మొట్టడం కృష్ణమూర్తి, ఎస్సై వెంకటరమణ, వీఆర్వో పండయ్య లతో కలిసి మంగళ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో ఆ దుకాణాలలో ఉన్న స్టాకు నిల్వల వివరాలను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఎరువుల వ్యాపారం నిర్వహిస్తున్న యజమానులతో ఆయన మాట్లాడారు. రైతులు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు, యూరి యా తదితర వ్యవసాయ అవసరమైన మందులు పూర్తి స్థాయిలో అందక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, అదే క్రమంలో ప్రతి ఏటా నాణ్యమైన ఎరువులు అందక నష్టపోతున్నారని, అటు వంటి పరిస్థితులు తలెత్తకుండా వ్యాపారులు నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు, యూరియా లను సకాలంలో విక్రయించి రైతులను ఆదుకోవాలని, అదేవిధంగా ఎమ్మార్పీ ధరలకు కాకుండా అధిక ధరలకు విక్రయించి రైతులను నష్టపోయేలా చేస్తే చర్యలు తప్పవన్నారు. నిర్దేశించిన ధరలు కంటే అధిక ధరలకు యూరియాను విక్రయిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, లైసెన్సు రద్దు చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎరువుల దుకాణ యజ మానులు ఆలీ, హరి, జోగేశ్వరరావు, రాజు, ఇతర వ్యాపారులు కుమారి, నాగు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సేవలు అభినందనీయం

**- బదిలీపై వెళ్లిన సహోపాధ్యాయులకు ఘన సన్మానం**

**- పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూర్య నారాయణ**



**చింతపల్లి, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** మండలంలోని చౌడుపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల విద్యా ప్రగతికి పూర్వ ఉపాధ్యాయు లు అందించిన సేవలు అభి నందని యమని స్థానిక గ్రేడ్ 2 ప్రధానో పాధ్యాయులు నమ్మి సూర్య నారా యణ, అన్నారు. పాఠశాల నుంచి బదిలీపై ఇతర పాఠశాలకు వెళ్లిన సీనియర్ ఉపాధ్యాయులకు మంగళవారం స్థానిక పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు ఏ .రాజ్ కుమార్ అధ్యక్షతన సన్మాన కార్య క్రమం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యా యులను సహో పాధ్యాయులందరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రేడ్ 2 ప్రధానోపాధ్యాయులు మాట్లా డుతూ పాఠశాలను ఎంపీ యూపీ స్థాయి నుంచి ఉన్నత పాఠశాల స్థాయి వరకు పెంచడానికి పూర్వ ఉపా ధ్యాయుల ప్రత్యేక చొరవ, కృషి ఉందన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడం తోపాటు విద్యా ర్థులను ప్రతిభా వంతులుగా తీర్చి దిద్దడంలో ముఖ్య భూమిక పోషిం చారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వ సాధారణమే అయిన ప్పటికీ, ఉత్తమ సేవలందించిన ఉపా ధ్యాయులను విద్యార్థులు, విద్యార్థు ల తల్లిదండ్రులు ఎన్నడూ మర్చి పోలేరన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటే మొదటగా సంతోషించేది ఉపాధ్యాయు లేనన్నారు. విద్యార్థులు ఉపాధ్యా యుల బోధనలను శ్రద్ధగా విని నేర్చుకుని ఉత్తమ ఫలితాలు సాధించా లన్నారు. ఈ కార్య క్రమంలో బదిలీపై వెళ్లిన సీనియర్ ఉపాధ్యాయు లు కుడుముల కాంతారావు, కిముడు దామోదర్, గుడివాడ శ్రీనివాస్, రొబ్బ వెంకట రమణమ్మ, ఎల్ ఎఫ్ ఎల్. హెచ్‌ఎం సరమండ బాల గంగాధర తిలక్, పాఠశాల చైర్మన్ కొర్ర మధు, వైస్ చైర్మన్ కూడా హిమజ, ఉపాధ్యాయు లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి : సిఐటియు




**అచ్యుతాపురం, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ముఠా కార్మిక సంఘం జిల్లా మహాసభ మంగళవారం అచ్యుతాపురం ఎస్‌కే ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. సభలో మాట్లాడుతూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శంకరరావు ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక పరిశ్రమల్లో ముఠా కార్మికులకు ఉపాధి కల్పించాలని, వారికి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు అందించాలని కోరారు. అలాగే కార్మిక చట్టాల సవరణ ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులకు భంగం కలిగించే చర్యలు చేపడితే తట్టుకోబోమని హెచ్చరించారు. ఈ మహాసభలో నిర్వాసితులకు పరిశ్రమల్లో ఉపాధి కల్పించాలనే తీర్మానం ఆమోదించారు. మహాసభకు లాలం నరసింహారావు అధ్యక్షత వహించగా, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము, గని శెట్టి సత్యనారాయణ, మండల కన్వీనర్ కే. సోమునాయుడు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కర్రి అప్పారావు, యూనియన్ నాయకులు కే. నానాజీ, కర్ణం వెంకట్రావు, కనకాల అప్పలరాజు, సిహెచ్. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ రైతులకు గొడుగులు పంపిణీ



**అరకులోయ, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** కాఫీ పంట సాగు చేస్తున్న గిరిజన రైతులకు మంగళవారం గొడుగులు పంపిణీ చేశారు.నేచర్ బయో ఫుడ్ లి సంస్థ ఆధ్వర్యంలో గిరి అమృత రైతు సంఘం 300 మంది గిరిజన కాఫీ రైతులకు గొడుగులు అందజేసింది. సాగర గ్రామంలో 9 గ్రామాలకు చెందిన కాఫీ రైతులు సాగర గ్రామపంచాయతీ సర్పంచ్ సీతారాం చేతులమీదుగా గొడుగులు అందుకున్నారు. భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో నేచర్ బయో ఫుడ్ లి సంస్థ,గిరి అమృత రైతు సంఘం సంయుక్తంగా గొడుగులు పంపిణీ చేయడం ఆనందదాయకమని పేర్కొంటూ కాఫీ రైతులు కృతజ్ఞతలు తెలిపారు. నేచర్ బయో ఫుడ్ లి సంస్థ సీనియర్ మేనేజర్ పవిత్ర మోహన్ నాథ్, ఆంధ్ర-ఒడిస్సా ప్రాజెక్ట్ మేనేజర్ కొమ్మన శ్రీనివాసరావు, ఒడిస్సా మేనేజర్ పూర్ణచంద్రరావు ఎంపీటీసీ దేవదాస్,స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల బొటని ఫ్యాకల్టీ డాక్టర్ మురళి,గిరి అమృత రైతు సంఘం సభ్యులు,కాఫీ రైతులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వినాయకుని మట్టి విగ్రహాలు పంపిణీ



**పాయకరావుపేట, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** తుని పాయకరావుపేట లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాయక రావుపేటలో వినాయకుని మట్టి విగ్రహాలు,పూజా విధానం పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పట్నాయక్,గొర్లె రాజబాబు, నారపురెడ్డి పద్మావతి,గురుబిల్లి ఆదినారాయణ( చంటి స్వామి) తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాముల వద్ద అప్రమత్తంగా ఉండాలి

**రాజకీయ పార్టీల నేతల సమక్షంలోఈవీఎం గోదాములను తనిఖీ చేసిన డి ఆర్వో వై. సత్యన్నారాయణ రావు**



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** ఈ వీ ఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ ) గోదాముల వద్ద సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యన్నారాయణ రావు ఆదేశించారు. త్రైమాసిక తనిఖీలో భాగంగా మంగళవారం ఉదయం జిల్లా ఎస్.పి. కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోదాములను అనకాపల్లి వివిధ రాజకీయ పార్టీల నేతలతో కలిసి తనిఖీ చేసిన డిఆర్వో ఈవీఎం గోదాముల వద్ద పరిస్థితులను పరిశీలించి సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. తాళాలు తీయించి గోదాముల లోపల ఉన్న ఈవిఎం లను, అగ్నిమాపక పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా ప్రమాణాలపై అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. భద్రతా ప్రమాణాలు, లాగ్ బుక్ నిర్వహణ ఇతర అంశాలపై రాజకీయ పార్టీల నేతలతో డి ఆర్వో మాట్లాడారు. పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గ ల వారీగా భద్ర పరిచిన ఈవీఎంల స్థితిగతులను డి ఆర్వో కు ఎన్నికల విభాగం అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎస్ వి ఎస్ వాసు నాయుడు, అనకాపల్లి అగ్నిమాపక స్టేషన్ ఫైర్ ఆఫీసర్, పి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి బి.శ్రీనివాస రావు, ఆప్ పార్టీ ప్రతినిధి కె.హరినాధబాబు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి జి గున్న బాబు, బి ఎస్పీ పార్టీ ప్రతినిధులు పి దుర్గ రావు, గంటా సూరిబాబు , ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు .

## మట్టి వినాయకుడు ప్రతిమలు పంపిణీ



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** వినాయక చవితి సందర్భంగా కాలుష్య రహిత మట్టి వినాయక ప్రతిమలను అనకాపల్లి జన సేన పార్టీ ఇన్చార్జ్ భీమరశెట్టి రాంకీ చేతులమీదుగా 81వ వార్డు జన సేన పార్టీ నాయకుడు కాంద్రేగుల జోగేంద్ర 500 వినాయక ప్రతిమలను అనకాపల్లి గవరపాలెం పార్క్ సెంటర్ వద్ద ఉచితంగా పంపిణీ చేశారు. 81వ వార్డ్ జన సేన పార్టీ నాయకుల్లో సేవాకార్యక్రమాలు చేయడంలో ముందుకు వచ్చే గొప్ప సేవా తత్పరుడు కాంద్రేగుల జోగేంద్ర అని జన సేన పార్టీ ఇన్చార్జ్ భీమరశెట్టి రాంకీ కొనియాడారు. పర్యావరణాన్ని రక్షించడానికి కాలుష్య రహితమైన వినాయక ప్రతిమలను వినాయక చవితి నాడు ఉపయోగించాలని అన్నారు. ఈకార్యక్రమంలో, కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు



**కోటబొమ్మాళి, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** మండలం సింహాద్రిపురం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులందరూ మట్టి విగ్రహాలను తయారు చేశారు.మట్టి విగ్రహాల వలన పర్యావరణానికి ఎటువంటి హాని జరగదని కాబట్టి మట్టి విగ్రహాలను పూజించాలని ప్రధానోపాధ్యాయులు నారాయణరావు విద్యార్థులకు తెలియజేశారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రహాల వలన పర్యావరణానికి చాలా హాని జరుగుతుందని విద్యార్థులకు ఉదాహరణలతో తెలియజేశారు.

## కిల్లో గుడలో నేత్రదాన పక్షోత్సవ ర్యాలీ



**డుంబ్రిగుడ, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** మండలంలోని సాగర పంచాయతీ కిల్లో గుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కుమార్ రత్న ఆధ్వర్యంలో జాతీయ నేత్రదాన పక్షోత్సవ ర్యా లీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి కుమార్ రత్న మాట్లాడుతూ ఈనెల 25 నుంచి సెప్టెంబర్ 8వ వరకు జాతీయ నేత్రదాన పక్ష ఉత్సవాలు జరుగుతాయి అన్నారు. ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు నేత్రదానంపై అవగాహన కల్పించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో, ఆప్తల్మిక్, అప్పారావు, హెచ్ వి పుష్ప, వైద్య సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసి డైరెక్టర్ శ్రీనుకు సత్కారం



**మెలియాపుట్టి, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** పాతపట్నం ఏఎంసి డైరెక్టర్ గా మెలియాపుట్టి మండలం చాపర గ్రామానికి చెందిన పడాల శ్రీను పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు నియమించారు. మంగళవారం చాపర గ్రామంలో ఏఎంసి డైరెక్టర్ కు టిడిపి నాయకులు, జనసేన నాయకులు ఘనంగా సత్కరించారు. ఏఎంసి డైరెక్టర్ పడాల శ్రీను మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తనను నియమించినందుకు ఎమ్మెల్యే ఎంజీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మజ్జి పోలి నాయుడు, నాగార్జున, గేదెల నాగభూషణం, తిరుపతిరావు, మనోజ్, తదితరులు ఉన్నారు.

# ప్రకృతి పండుగ.. వినాయక చవితి



### షిరిడీ సాయి సంస్థాన్ ట్రస్టు అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్

**పలాస, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** ప్రకృతి పండుగ.. వరసిద్ధి వినాయక చవితి అని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త,షిరిడీ సాయి సంస్థాన్ ట్రస్టు అధ్యక్షులు, దువ్వాడ శ్రీధర్ (బాబా) అన్నారు.పలాస లో మంగళవారం ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినం విశిష్ఠత ను వివరించారు.నైమిశారణ్యంలో శౌన కాది మహా మునులు సూత మహామునికి ప్రశ్నిస్తూ సర్వ కార్యాలు సిద్ధించే మార్గం ఏమిటి? కార్య సిద్ధికి ఏ దేవతను పూజించాలి? అంటూ అడిగారు. దానికి సూత మహాముని సమాధానం ఇస్తూ'పూర్వం ధర్మరాజు ఇలాగే కృష్ణుడిని ప్రశ్నించగా ఆయన'గణాధక్షుడు సిద్ధ దాయకుడైన గణేషుడిని భాద్రపద శుక్ల చతుర్దశి నాడు భక్తితో పూజించి కార్య సిద్ధి పొందండి'అని తెలిపినట్లు చెప్పాడు. అప్పటి నుంచి వినాయకుడు.. విఘ్న కారకుడైనాడు.విఘ్న నివారకుడు అయ్యాడు.త్రిలోకాలను శాసించగల శివుడి కే గణేశుడు మొదట విఘ్నం కలిగించాడు. కాబట్టి శివుడు గణేశుడికి ఏనుగు తల అతికించాక 'విగ్నేశ్వరుడు'అని నామకరణం చేశాడు.ఇకనుంచి ఎవరు ఏ కార్యం తలపెట్టినా అది నిర్విఘ్నంగా నెరవేరుటకు వినాయకుడిని పూజించాలని పరమేశ్వరుడు లోకానికి తెలియ చేసాడు.విఘ్నేశ్వరుడికి సిద్ధి,బుద్ధులను భార్యలుగా చెప్తారు.వారి వల్ల క్షేముడు,లాబుడు అనే పుత్ర సంతానం కలిగిందని అంటారు.పరమేశ్వరుడు భాద్రపద శుద్ధ చవితినాడు విఘ్నేశ్వరుడి గణాధిపత్యం ఇచ్చాడు.అప్పటినుంచి చతుర్దశి నాడు భక్త జనమంతా వినాయకుని షోడ శోప చారాలతో పూజించి నైవేద్యంగా కుడుములు, ఉండ్రాళ్ళు,ఫలాలు సమర్పిస్తున్నారు. 21 పత్రాలు – పర్యావరణం – ఆయుర్వేదం.శివునికి బిల్వ దళాలతో,లక్ష్మీదేవిని కమలాలతో,విష్ణువును తులసితో, హనుమంతుడిని తమలపాకులతో పూజించడం ప్రశస్తం.వినాయకుడిని మాత్రం 21 రకాల పత్రాలతో పూజించడం ప్రత్యేకం. ఐదు కర్మేంద్రియాలు,ఐదు జ్ఞానేంద్రియాలు,5 పంచభూతాలు,పంచప్రాణాలు,ఒక ప్రాణం మొత్తం కలిసి 21.వీటి గొప్పతనం ఇందులో కనిపిస్తుంది.అలాగే నైవేద్యంగా ఉండ్రాళ్ళు, కుడుములు గణపతికి ఇష్టమైనవి. 21 రకాల పత్రాలు ప్రకృతి సిద్ధమై,ఔషధ గుణాలు కలిగినవి.వీటన్నిటికీ ఆయుర్వేదంలో చాలా ప్రాధాన్యం ఉన్నది.అంతేకాకుండా మనం వీటి సేకరణ చేసేటప్పుడు మన పిల్లల్ని మన వెంట తీసుకు వెళ్తే ప్రకృతి తత్వం,ఆయుర్వేద విశిష్టత వాళ్లు తెలుసుకుంటారు.పర్యావరణ విజ్ఞానం వాళ్లకి కల్గించిన వాళ్లమవుతాం అని, ప్రజలకు ఆ వినాయకుడు ఆశీస్సులు ప్రతీ ఒక్కరికీ ఇవ్వాలని దువ్వాడ శ్రీధర్ ఆకాంక్షించారు.

# జిల్లా పరిషత్ విద్యార్థినిలకు కబడ్డీలో ద్వితీయ బహుమతి



**కోటబొమ్మాళి, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని 24,25 వ తేదీలలో తిరుపతి లో జరిగిన "అమరావతి ఛాంపియన్ ట్రోఫీ"మహిళాల కబడ్డీ లో హొరాహొరీగా జరిగిన ఫైనల్ మ్యాచ్ లో శ్రీకాకుళం జట్టు,కృష్ణ జట్టు చేతిలో రెండు పాయింట్ల తేడాతో ఓటమిపాలై ద్వితీయస్థానం సాధించింది. వీరికి 29 వ తేదీన ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నగదు బహుమతి అందించనున్నారు. విజయం సాధించిన ఈ జట్టులో మన పాఠశాల నుండి 4 గురు విద్యార్థులు పి.గీతిక, జె.చంద్రలేఖ, జె. కవిత,ఎన్.చంద్రకళ ఉండడం ఎంతో అభినందనీయం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.గోవిందరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇంతటి ఘన విజయం సాధించినందుకు వ్యాయామ ఉపాధ్యాయులు వాసుదేవరావు,వెంకటరావు మరియు ఉపాధ్యాయ బృందం, పాఠశాల చైర్మన్ బోయిన.వెంకటరమణ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## జిల్లా ప్రజానీకానికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు




**శ్రీకాకుళం, ఆగస్టు 26, మేజర్‌న్యూస్:** జిల్లా ప్రజలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ, ప్రజలంతా ఐకమత్యం, ఆనందంతో గణపతి నవరాత్రోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. గణనాధుడి ఆశీస్సులతో రాష్ట్రం అనేక విఘ్నాలు అధిగమిస్తూ సుభిక్షంగా ఉందని, అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. ఈ వినాయక చవితి అందరి జీవితాల్లో ఆరోగ్యం, సంపదను నింపాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన ఏపిపిసిబి



**అక్కయ్యపాలెం, ఆగస్టు 26, మేజర్ న్యూస్:** వినాయక చవితి, 2025 సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ( ఏ పి పి సి బి) విశాఖపట్నం వారు మంగళవారం నరసింహ నగర్ రైతు బజార్ దగ్గర పర్యావరణ హితమైన మట్టి వినాయక విగ్రహాలను వివిధ ప్రాంతాలలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఎం.వి.పి. రైతుబజార్, నరసింహనగర్ రైతుబజార్లలో నిర్వహించబడింది. ఈ వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు డా. పి. సందీప్ హాజరై పాల్గొన్నారు. శ్రీ టి. సుదర్శనం, జేసీఈఈ ( ఎఫ్ ఏ సి), శ్రీ ఏ. రామారావు నాయుడు, ఎస్.ఈ.ఈ. మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.అనకాపల్లిలోని కలెక్టర్ కార్యాలయంలో కూడా వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి జాయింట్ కలెక్టర్ శ్రీమతి. ఎన్. జహ్నవి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

## 300 రోజులు పూర్తి చేసుకున్న అన్న క్యాంటీన్




**కోటబొమ్మాళి, ఆగష్టు,26, మేజర్‌న్యూస్:** పేద ప్రజలకు ఐదు రూపాయలకు రుచికరమైన భోజనం అందించాలన్న ఆశయంతో కూటమి ప్రభుత్వం మంత్రి అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ భవన్లో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ మంగళవారంతో 300 రోజులు పూర్తి చేసుకుంది. ప్రతిరోజు 400 మందికి రుచికరమైన భోజనం ఏర్పాటు జరుగుతుంది.